ప్రతినిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గుతేలుస్తూ సమకాలిన అంశాలను విశ్లేషణతో ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
అక్షరం సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
ADVERSITING HERE
ప్రకటనలకు(అడ్వర్టైస్‌మెంట్స్ ) కొరకు సంప్రదించండి.
Publisher & Editior:9391690609,office:7893003409
aksharamtsnews@gmail.com https://www.facebook.com/aksharamnewspaper/ https://epaper.aksharamtelugudaily.com/

www.aksharamtelugudaily.com

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

సోమవారం 27 నవంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 250 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## 29న ఘనంగా దీక్షా దివస్

50 ఏండ్ల కాంగ్రెస్ దాష్టీకాలను నిరసిస్తూ కార్యక్రమాలు చేద్దాం
అమరుల త్యాగాలను స్మరించుకొందాం
ఎన్నికలకు ముందే కాంగ్రెస్ అస్త్రసన్యాసం
బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు
బీజేపీని అన్ని చోట్లా ఓడిస్తాం: కేటీఆర్



# కాంగ్రెస్ వస్తే చేతికి చిప్పే..


### రైతులను హెచ్చరించిన సీఎం కేసీఆర్



**హైదరాబాద్, నవంబర్ 26 (అక్షరం న్యూస్)**
కాంగ్రెస్ మళ్లీ కౌలుదారు చట్టం తీసుకువస్తామని చెబుతోందని.. కౌలుదార్ కాస్తు చేస్తే రైతులకు డబ్బులు ఇవ్వమని చెబుతున్నారని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. అలా రెండు సంవత్సరాలు కౌలురైతు ఉంటే మూడో సంవత్సరం రైతుల భూమి గోల్‌మాల్ అవుతుందని.. రైతులూ జాగ్రత్త అంటూ సీఎం హెచ్చరించారు. జగిత్యాలలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఆంధ్రప్రదేశ్ చివరి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి అని ఉండే. అసెంబ్లీలో అందరూ ఎమ్మెల్యేల సాక్షిగా.. అందులో జీవన్‌రెడ్డి కూడా ఉన్నడు. తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూర్చొని ఉన్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డి లేచి ఎక్కువ మాట్లాడి తెలంగాణకు ఏకాన కూడా ఇవ్వను. ఏం చేసుకుంటరో చేసుకోండి అన్నరు. ఒక్క కాంగ్రెస్ తెలంగాణ ఎమ్మెల్యే మాట్లాడిండా? నోరు తెరిచిండ్రా? అంటూ ప్రశ్నించారు.

తెలంగాణ కోసం తెగేదాక కొట్లాడినోడు ఎవడు ?
'తెలంగాణ రాష్ట్రంలో భాగం కాదారా సన్నాసి ? గట్ల ఎట్ల మాట్లాడుతవ్ అని తిరగబడ్డరా? మరి తెలంగాణ కోసం పేగులు తెగే దాక కొట్లాడినోడు ఎవడు ? తెలంగాణ తెచ్చినోడు ఎవడు ? 24గంటల కరెంటును తెచ్చినోడు ఎవడు ? ప్రతి ఇంట్లో నల్లా పెట్టి నీళ్లిచ్చినోడు ఎవడు ? మరి ఇవాళ జగిత్యాలను జిల్లా చేసినోడు ఎవడు ? ఎన్కటికి ఎవడో అన్నడట మీరు మొత్తం వంటలు చేసి తయారుపెట్టుండ్రి.. నేను తర్వాత వచ్చి వడ్డన చేస్తాన్నడట? అట్లున్నది కాంగ్రెస్ పద్ధతి చూస్తే. ఇప్పుడచ్చి మా అంత సిపాయి లేరు.. మేం ఆక్ సిపాయిలం అంటున్నరు. ఎవరు నిజమైన సిపాయిలో ప్రజలు గుర్తించాలి. దయచేసి ఆలోచించకుండా గుడ్డిగా ఓటు వేయొద్దు. ఎప్పుడూ ఓట్లు కులం, మతంమీద వేయొద్దు. కులాలు, మతలాలకు అతీతంగా అన్నివర్గాల ప్రజల ప్రయోజనాల కేంద్రబిందువుగా ఓట్లు పడాలి. అది ఆరోగ్యవంతమైన రాజకీయం. సమాజంలో ఎవరూ తక్కువ కాదు. అందరూ సమానమే. ఇది కాంగ్రెస్ పార్టీ నీతి. ఆ నాటి నుంచి ఈ నాటి వరకు' అంటూ గుర్తు చేశారు.

రైతుల భూములు గోల్‌మాల్..
'ధరణిని తీసివేసి మళ్లీ వీఆర్వోలు పెడుతరట. మళ్లీ 24కాలమ్స్ పెడుతరట. కౌలుదారుచట్టం పెడుతరట. కౌలుదార్ కాస్తు చేస్తే రైతుకు డబ్బులు ఇవ్వరట. కౌలుదారుకే ఇస్తరట. అట్ల రెండుసంవత్సరాలు ఆయన ఉన్నడనుకో మూడో సంవత్సరం నీ భూమి గోల్‌మాల్. రైతులు ఇగ చిప్పపట్టుకొని తిరగాలే అంతేకదా? మళ్లీ కోర్టులు.. కేసులు.. వకీళ్లు.. తాకట్లు.. పంచాయితీలు.. రైతుసోదరులారా జాగ్రత్త. నేను రైతుబిడ్డను కాబట్టి. నేను స్వయంగా చేస్తాను కాబట్టి.. రైతుల భూములు సేఫ్‌గా ఉండాలని చట్టం తీసుకువచ్చాను. చట్టం పారదర్శకంగా ఉంది. ఎవడి భూమిని ఎవ్వడూం ఏం పీకలేదు. ఇవాళ తెలంగాణలో భూముల విలువ ఎంత పెరిగింది?







## గల్ఫ్ వలసజీవులకు గుడ్‌న్యూస్



# కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ జనరేటర్లు


హైదరాబాద్ రియల్‌ఎస్టేట్ కుప్పకూలిపోతుంది
ఇక్కడ కర్ఫ్యూ, పల్లెల్లో కరువొస్తది
ఆ పార్టీది గతి, సుతిలేని సంసారం
వాళ్ల పాలనలో పైసలన్నీ జేబుల్లోకి
ఇప్పుడు పథకాలుగా ప్రజలకు
కరెంటు కష్టాలు తీర్చింది కేసీఆర్
కన్న కొడుకులు చూడకున్నా భరోసా కల్పిస్తున్న సీఎం కేసీఆర్
రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మణికొండ, దుబ్బాక ప్రజాఆశీర్వాద సభల్లో మంత్రి హరీశ్‌రావు

**మణికొండ, దుబ్బాక, నవంబర్ 26:**
గత కాంగ్రెస్ పాలనలో నిత్యం కరెంటు కోతలు ఉండేవని, ప్రతి దుకాణం ముందు చూసినా జనరేటర్లే కనిపించేవని, ఆ పార్టీకి ఓటేస్తే మళ్లీ ఆ పరిస్థితే వస్తుందని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పాలిత కర్ణాటక నిత్యం కరెంటు కోతలతో సతమతమవుతున్నదని చెప్పారు. కానీ, కేసీఆర్ 24 గంటల కరెంట్, ఉచిత నీళ్లు ఇచ్చారని తెలిపారు.




## సీపీఎంతో కాంగ్రెస్‌కు ముప్పు

కనీసం 10 నియోజకవర్గాల్లో ఓటమి భయం
నల్లగొండ, ఖమ్మం జిల్లాలో తీవ్ర ప్రభావం



# పోలింగ్ సామగ్రి పంపిణీ ఎల్లుండి

12 వేల సమస్యాత్మక కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్
ఎన్నికల విధులకు 2.50 లక్షల మంది సిబ్బంది
ఇప్పటికే ఓటు వేసిన 1.23 లక్షల మంది
దివ్యాంగుల కోసం 18 వేల వీల్‌ఛైర్లు
ఇప్పటివరకు రూ.709 కోట్లు సీజ్
ఏకే గోయల్ ఇంట్లో ఏమీ దొరకలేదు
సీఈవో వికాస్‌రాజ్ వెల్లడి

**హైదరాబాద్, నవంబర్ 26 (అక్షరం న్యూస్ ):**
ఈ నెల 30న నిర్వహించనున్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు విస్తృత ఏర్పాట్లు చేసినట్టు సీఈవో వికాస్‌రాజ్ తెలిపారు. ఈ నెల 29న డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల ద్వారా పోలింగ్ సామగ్రిని పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఆదివారం ఆయన బీఆర్‌కేఆర్ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 12 వేల సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, ఆయా కేంద్రాల్లో వెబ్‌క్యాస్టింగ్‌కు ఏర్పాట్లు చేస్తామని వివరించారు. ఒకేచోట ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉంటే బయట కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎన్నికల విధుల్లో అన్ని విభాగాల నుంచి మొత్తం 2.50 లక్షల మంది సిబ్బంది పాల్గొంటున్నారని, మైక్రో అబ్జర్వర్‌లుగా 22 వేల మందిని నియమించామని వెల్లడించారు. శాంతిభద్రతల పరిరక్షణ, బందోబస్తు విధుల్లో 45 వేల మంది తెలంగాణ పోలీసులు, ఇతర రాష్ట్రాలకు చెందిన 23,500 మంది



## ధ్యానంతోనే మానసిక ప్రశాంతత

కన్హా శాంతివనంలో ప్రధాని నరేంద్ర మోదీ



**నందిగామ, నవంబర్ 26:**
ధ్యానం, యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం కన్హా శాంతివనంలోని శ్రీరామచంద్రమిషన్ హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యాన కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీరామచంద్ర మిషన్ వ్యవస్థాపకులు బాబూజీ మహరాజ్ స్మారక ఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం హార్ట్‌ఫుల్‌నెస్ ధ్యాన గురువు కమలేశ్ పటేల్‌తో కలిసి మొక్కలు నాటారు.

# కాంగ్రెస్ వస్తే చేతికి చిప్పే..

ధరణి వల్లే ఈ ధర పెరిగింది. బాజాప్తా ఇవాళ భూముల ధరలు పెరిగిన దానికి ధరణి లేకపోతే.. ఎన్ని పంచాయితీలు అయితుండే..? ఎన్ని తలకాయలు పగిలిపోతుండే..? ఎన్ని కేసులు అవుతుండే? ఒకసారి ఆలోచన చేయండి. ఇది గంభీరమైన సమస్య. తెలంగాణ రైతాంగానికి జీవన్మరణ సమస్య' అన్నారు.

రైతులకు బాధలు లేవు..
'ఇవాళ కరెంటు బాధ లేదు. భూముల రికార్డుల ధర బాధ లేదు. మళ్లీ రేపు రైతుబంధు రావాలి.. ఆఫీసుల చుట్టూ తిరగాలి.. పహనీ నకళ్లు తేపో.. అగ్రికల్చర్ ఆఫీసర్ సర్టిఫికెట్ తేపో అంటరు. ఆఫీసుల పొంట పోవాలి.. పోతే నీకు ఎన్ని ఎకరాలు ఉన్నది అంటడు. రైతుబంధు ఎంతొస్తది అంటడు. రూ.80వేలు వస్తదంటే రూ.30వేలు ఇవ్వకుంటే సంతకం పెట్ట అంటడు. మళ్లీ మొదటికచ్చినట్టేనా? కైలాసం ఆటలో పెద్దపాము మింగినట్లవుతుంది. పాత కాంగ్రెస్ పాలన ఎట్లుండే? మళ్లీ అదే మొదలవుతుంది. మళ్లీ ఒకగలభూమి ఒకరికి రాసి.. జుట్లు ముడేసి.. ఆఫీసుల చుట్టూ తిరిగి.. చెప్పులగరాలి. ఇవాళ రిజిస్ట్రేషన్ ఎంత మంచిగైతున్నది. పావుగంటలో ఎవరి మండల కేంద్రంలో వాళ్లకు అవుతున్నది.

పావుగంటలో మ్యుటేషన్ అవుతుంది. పట్టా అవుతుంది. పాస్ బుక్కులోకి ఎక్కుతుంది.. అప్పుడే ఆన్‌లైన్‌లోకి వస్తుంది. మునుపు ఆరు నెలలు.. ఏడాది.. రెండేళ్ల పడుతుండే. ముట్టజెప్పేది ముట్టజెప్పినా కూడా రెండేళ్ల వరకు కాకపోతుదుంటే. కొందరు పదేళ్లయినా చేయించుకోలేదు అమాయకులు. ఒకటే భూమి డబుల్ రిజిస్ట్రేషన్ అవుతుండే. ఇవాళ అవుతుందా? కాదు కదా? అవన్నీ మోసాల నుంచి విముక్తే ధరణి. రైతులు క్షేమంగా ఉన్నరు. మళ్లీ రైతుల నోట్లో మన్నం వోస్తం.. దళారులే మా సుట్టాలు.. పైరవీకారులే సుట్టాలు.. లంచగొండి అధికారులే మా సుట్టాలు కాంగ్రెస్ బాజాప్తా అంటున్నది. మేం ఖుల్లం కుల్లాగా చెప్పినంకు కూడా మా ఓటు వేశారు అంటారు' అని హెచ్చరించారు.

నేను కొట్లాడేది నా పదవి కోసం కాదు.. నాకు దానికి మించిన పదవున్నదా ? : సీఎం కేసీఆర్
%జవీ ఖజ=% ఎ తెలంగాణ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ తీసుకువచ్చిన పేరే ఆకాశమంత పెద్దదని.. దాన్ని మించిన పదవి ఉన్నదా? నా అంత ఎక్కువ కాలం పని చేసిన తెలుగు ముఖ్యమంత్రి ఎవడూ లేడు. ఈ కీర్తి నాకు చాలు' అంటూ వ్యాఖ్యానించారు. జగిత్యాల బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'చాలా క్లియర్‌గా జగిత్యాలలో చెబుతున్నా. చాలా మందికి తెలుస్త లేదు. నాకేం కావాలి..? తెలంగాణ తెచ్చిన పేరే ఆకాశమంత పెద్దది. దాన్ని మించిన పదవి ఉన్నదా? అయినా మీరు మన్నించి ఇచ్చారు కాబట్టి రెండుసార్లు ముఖ్యమంత్రిగా చేసినా. నా అంత ఎక్కువ కాలం పని చేసిన తెలుగు ముఖ్యమంత్రి ఎవడూ లేడు. ఈ కీర్తి చాలు నాకు' అన్నారు.

నా తండ్లాట దానికే..
'నేను కొట్లాడేది నా పదవి కోసం కాదు. ఖచ్చితంగా తెలంగాణ వందకు వందశాతం పేదరికం లేని తెలంగాణ కావాలి.. అది నా పంథం. కేరళ రాష్ట్రం మాదిరిగా వందశాతం అక్షరాస్యత ఉన్న రాష్ట్రం కావాలి. రైతాంగం గుండెమీద చేయి వేసుకొని ఆ హాయిగా నిద్రపోయి బ్రహ్మాండమైన పంటలు పండే తెలంగాణ కావాలి. తెలంగాణలో ప్రతి ఇంచుకు నీళ్లు రావాలి. దాని కోసం తండ్లాడుతున్నాం తప్పితే ఈ పదవి కోసం కాదు. నాకు 70 ఏళ్ల వయసు వచ్చింది. ఇంకా ఈ జీవితంలో. అందుకే దయచేసి మిమ్మల్ని కోరేది. పార్టీల వైఖరి, నాయకుల ఆలోచన సరళి ఆలోచించి ఓటేయాలి తప్ప ఆగమై ఓటు వేయొద్దని మనవి చేస్తున్నా. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లో చర్చ పెట్టండి.. రాబోయే ప్రమాదాన్ని పసిగట్టండి.. తప్పకుండా బీఆర్ఎస్ పార్టీకి ఘనవిజయాన్ని చేకూర్చండి. సంజయ్ అడిగిన కోరికలన్నీ నెరవేరుస్తాం. వందశాతం చేయించే బాధ్యత నాది అని హామీ ఇస్తున్నా. సంజయ్‌ని పెద్ద ఎత్తున ఓట్లేసి గెలిపించాలని కోరుతున్నా'నన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ జనరేటర్లు

ఆదివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ, దుబ్బాకలో ప్రజా ఆశీర్వాద సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పాలొన్న హరీశ్ మాట్లాడుతూ.. కేసీఆర్ నేతృత్వంలో హైదరాబాద్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని వెల్లడించారు. గతంలో మంచినీళ్లకు ఇబ్బంది పడేవారని, అపార్ట్‌మెంట్లలో ఉండేవాళ్లు డబ్బులిచ్చి నీళ్ల ట్యాంకర్లను తెచ్చుకొనే దుస్థితి ఉండేదని గుర్తుచేశారు. జలమండలి దగ్గర ధర్నాలు చేసేవాళ్లని అన్నారు. కానీ రాష్ట్రం వచ్చాక నల్లాబిల్లు మాఫీ చేసిన ఘనత కేసీఆర్‌దేనని వివరించారు. నీళ్ల కష్టం తీర్చిన నాయకుడు కేసీఆర్ అని గుర్తు పెట్టుకోవాలని మహిళలను కోరారు.

కర్ణాటక మాడల్ అంటే కరెంటు కోతలా?
కర్ణాటక మాడల్ అంటూ కాంగ్రెసోళ్లు ఊదరగొడుతున్నారని, అంటే తెలంగాణలో కరెంటు కోతలు పెడతారా? మంచినీళ్లు కట్ చేస్తారా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. బెంగళూరులో రోడ్లు బాగోలేక ట్రాఫిక్ విపరీతంగా పెరిగిందని విమర్శించారు. ఆ పార్టీకి ఓటేస్తే రియల్ ఎస్టేట్ కుప్పకూలుతుందని హెచ్చరించారు. బెంగళూరులో గజానికి రూ.80 లంచం ఇస్తేనే పర్మిషన్ వస్తుందని, ఆ పరిస్థితి హైదరాబాద్‌కు తెచ్చుకుందామా? అని ప్రజలను అడిగారు. రాహుల్‌గాంధీకి దమ్ముంటే బెంగళూరులో నిరుద్యోగులతో మీటింగ్ పెట్టగలరా? అని ప్రశ్నించారు. గత కాంగ్రెస్ పాలనలో ఇసుక ఆదాయం రూ.5 కోట్లు మాత్రమే వచ్చిందని, కేసీఆర్ వచ్చాక అది రూ.5 వేల కోట్లకు చేరిందని వివరించారు. హస్తం పార్టీ పాలనలో డబ్బంతా వారి జేబుల్లోకే వెళ్లిందని, కేసీఆర్ పాలనలో సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు చేరిందని తెలిపారు.

కాంగ్రెస్‌ది గతి, సుతిలేని సంసారమని, ఆ పార్టీని నమ్మి మోసపోవద్దని ప్రజలకు హితవు చెప్పారు. 'రిస్క్ వద్దు.. కారుకే ఓటు గుద్దు' అని పిలుపునిచ్చారు. తెలంగాణ వచ్చాక హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తీర్చామని తెలిపారు. సీసీకెమెరాలతో, ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో శాంతిభద్రతలు కాపాడుకుంటున్నామని వివరించారు. కన్న కొడుకులు పట్టించుకోకపోయినా తాను ఉన్నానన్న భరోసా కేసీఆర్ కల్పించారని స్పష్టం చేశారు. మూడోసారి గెలిచాక మూడు కొత్త వరాలు వస్తున్నాయని, సౌభాగ్యలక్ష్మి, రూ.400 గ్యాస్ సిలిండర్, సన్న బియ్యం వంటి పథకాలు రాబోతున్నాయని చెప్పారు. రైతుబంధు పడుతుందంటే కాంగ్రెస్ గుండెలు జారుతున్నాయని, సంపద పెంచి పేదలకు పంచటమే కేసీఆర్ విధానమని పేర్కొన్నారు. 11 సార్లు చాన్స్ ఇస్తే కనీసం మంచినీళ్లు ఇవ్వలేని పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. కటక వేస్తే వచ్చే కరెంట్ కావాల్నా? కటిక చీకటి కర్ణాటక తరహా కరెంట్ కావాల్నా? అన్నది ప్రజలు ఆలోచించాలని కోరారు.

హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటూ రాదు
హైదరాబాద్ పరిధిలో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా రాదని మంత్రి హరీశ్ అన్నారు. మూడు సార్లు గెలిచిన ప్రకాశ్‌గౌడ్ సాదాసీదాగా ఉంటారని, గర్వం అనేదే ఉండదని చెప్పారు. ఆయనను మళ్లీ గెలిపిస్తే మణికొండకు 100 పడకల దవాఖాన మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. బీజేపీతో కొట్లాడే సామర్థ్యం బీఆర్ఎస్‌కే ఉన్నదని స్పష్టం చేశారు. ఆటోల ఫిట్‌నెస్ చార్జీలు రద్దు చేస్తామని కేసీఆర్ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ మాట్లాడుతూ పదేండ్లలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని వెల్లడించారు. ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని, ఆలోచించి కారు గుర్తుకే ఓటువేయాలని అభ్యర్థించారు. మణికొండ సభలో మణికొండ మున్సిపల్ బీఆర్ఎస్ సమన్వయకర్త తలారి మల్లేశ్ ముదిరాజ్, ఫ్లోర్‌లీడర్ రామకృష్ణారెడ్డి, నార్సింగి మున్సిపల్ చైర్‌పర్సన్ రేఖయాదగిరి, శంషాబాద్ జడ్పీటీసీ తన్విరాజు, వైస్‌చైర్మన్ వెంకటేశ్‌యాదవ్, బండ్లగూడ మున్సిపల్ మేయర్ మహేందర్‌గౌడ్, డిప్యూటీ మేయర్ రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలో గ్రామాల్లో కరువు లేదు. హైదరాబాద్‌లో కర్ఫ్యూ లేదు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కరువు, కర్ఫ్యూ రెండూ వస్తాయి.

ప్రతిపక్షాల అధిష్ఠానం ఢిల్లీలోనే ఉంటుంది. ఇప్పుడు అక్కడి కాలుష్యం తెలంగాణకు చేరింది. మూడు రోజులు భరిస్తే ఆ శబ్ద కాలుష్యం మళ్లీ ఢిల్లీకే పోతుంది. లోకల్‌గా ప్రజల కోసం ఉండేది కేసీఆరే. కారు గుర్తుకు ఓటేసి హ్యాట్రిక్ సీఎంను చేసుకుందాం.

# పోలింగ్ సామగ్రి పంపిణీ ఎల్లుండి

హోంగార్డులు పాల్గొంటారని తెలిపారు. వీరితోపాటు 3 వేల మంది తెలంగాణ ఎక్సైజ్, అటవీశాఖ సిబ్బంది, 50 కంపెనీల టీఎస్ఎస్‌పీ సిబ్బంది, 375 కంపెనీల కేంద్ర బలగాలను వినియోగిస్తామని వివరించారు.

ఏకే గోయల్ ఇంట్లో ఏమీ దొరకలేదు
మాజీ ఐఏఎస్ అధికారి ఏకే గోయల్ నివాసంలో నిర్వహించిన తనిఖీల్లో ఏమీ లభ్యం కాలేదని ప్రాథమిక నివేదికలో వెల్లడైందని వికాస్‌రాజ్ వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు రూ.709 కోట్ల విలువైన వస్తువులు, నగదు, మద్యం, ఇతర సామగ్రిని సీజ్ చేశామని తెలిపారు.

దివ్యాంగులకు ఉచిత రవాణా
రాష్ట్రంలో ఇప్పటివరకు 54.39 లక్షల ఓటరుకార్డులను ముద్రించామని, మిగిలిన వాటి పంపిణీకి ప్రత్యేక ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. దివ్యాంగులకు పోలింగ్ కేంద్రాల వద్ద 18 వేల వీల్‌చైర్‌లను ఏర్పాటు చేశామని, రిటర్నింగ్ అధికారి ఉచిత రవాణా సౌకర్యం కల్పిస్తారని చెప్పారు.

ఓటేసిన 96 వేల మంది ఉద్యోగులు
ఇప్పటివరకు పోస్టల్ బ్యాలెట్లు, హోం ఓటింగ్ ద్వారా 1,23,186 ఓటు హక్కు వినియోగించుకున్నారని వికాస్‌రాజ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ విధుల్లో ఉన్న 1,68,612 మంది పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకోగా ఇప్పటికే 96,526 మంది ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటుహక్కు వినియోగించుకున్నారని వెల్లడించారు. ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఇంకా ఓటింగ్‌కు అవకాశం ఉన్నదని చెప్పారు. విధుల్లో ఉన్న ఉద్యోగులు 2018 ఎన్నికల్లో 1,00,135 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారని తెలిపారు. సాధారణ ఎన్నికల్లో మొదటిసారిగా ప్రవేశపెట్టిన హోం ఓటింగ్ పూర్తి అయిందని, 26,660 మంది ఓటుహక్కును వినియోగించుకున్నారని వెల్లడించారు.

పోస్టల్ బ్యాలెట్లకు ప్రత్యేక టేబుళ్లు
ఈసారి పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఎక్కువగా ఉన్నందున వీటి లెక్కింపునకు ఎన్నికల సంఘం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని, ప్రతి 500 పోస్టల్ ఓట్లకు ఒక టేబుల్ ఏర్పాటుచేస్తామని వెల్లడించారు. ఇవి ఈవీఎం ఓట్ల లెక్కింపు టేబుల్స్‌కు అదనమని స్పష్టంచేశారు. రాష్ట్రంలో 41 కేంద్రాల్లో 119 కౌంటిం గ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని వెల్లడించా రు. రంగారెడ్డి జిల్లాలో 4, హైదరాబాద్‌లో 14 ప్రాంతాల్లో లెక్కింపు కేంద్రాలను ఏర్పాటు చేశామని, 31 జిల్లాల్లో కౌంటింగ్ సెంటర్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. బీఆర్ఎస్ ఫిర్యాదులపై స్పందించామని పేర్కొన్నారు. సమావేశంలో అడిషనల్ సీఈవో లోకేశ్‌కుమార్, జాయింట్ సీఈవో సర్ఫరాజ్ అహ్మద్, డిప్యూటీ సీఈవో సత్యవాణి పాల్గొన్నారు.

హోం ఓటింగ్ వినియోగించుకున్నవారు
80 ఏండ్లకు పైబడినవారు 15,879 మంది
దివ్యాంగులు 9,374 మంది
అత్యవసర శాఖల సిబ్బంది 1,407 మంది
ఇప్పటివరకు సీజ్ చేసిన మొత్తం విలువ రూ.709 కోట్లు

నగదు రూ.282 కోట్లు
మద్యం విలువ రూ.118 కోట్లు
ఇతర వస్తువులు,ఉచిత బహుమతులు రూ.83 కోట్లు
రాష్ట్రవ్యాప్తంగా నమోదైన కేసులు

నగదు రవాణా 97
మద్యం 10,325
ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు 1,020
పెయిడ్ న్యూస్ 37
తొలగించిన సోషల్‌మీడియా లింక్‌లు 120
బరిలో ఉన్నఅభ్యర్థులు మొత్తం అభ్యర్థులు 2,290

పురుషులు 2,068
మహిళలు 221
ట్రాన్స్‌జెండర్ 01

## చెరుకు రైతు గుర్తుకు ఓటెయ్యండి.

**గిరిజన, గిరిజనేతర సమస్యలు పరిష్కరించాలి.**
**పంచేవారికి కాదు... పనిచేసే వారికే ఓటేయండి.**
**ఓటు మన భవిష్యత్ తరాల తలరాతలు మార్చాలి.**
**గెలిపించండి.. ఆదరించండి... అభివృద్ధి చూడండి.**
**భారత చైతన్య యువజన పార్టీ భద్రాచలం శాసనసభ నియోజకవర్గ అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్.**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 26/ అక్షరం న్యూస్ : భారత చైతన్య యువజన పార్టీ భద్రాచలం శాసనసభ నియోజకవర్గ అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్ ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం లో బీసీవై పార్టీ పోటీ చేస్తుందని, నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా తమ కార్యాచరణ ఉంటుందని ఆయన తెలిపారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో అనేక సమస్యలు నెలకొన్నాయని ఆయన అన్నారు. ప్రాంత గిరిజన చట్టాలకు ఎటువంటి విఘాతం కలగకుండా ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనేతర ప్రజలకు కొన్ని మౌలిక హక్కులు కల్పించాలని, ఓటు హక్కు ఉన్నప్పుడు, ఇంటి పనులు ఇస్తున్నప్పుడు, గిరిజనేతరులకు కొన్ని పథకాలు వర్తిస్తున్నప్పుడు కొన్ని హక్కులు గిరిజనేతరులు అడగడం సమంజసమేనని, గిరిజన, గిరిజనేతర ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు కృషి చేయాలని, ఇక్కడ పోటీ చేస్తున్న రాజకీయ పార్టీ అభ్యర్థులు కూడా గిరిజనేతరుల పట్ల, గిరిజనుల పట్ల తమ వైఖరిని స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. స్వతంత్రంగా, స్వేచ్ఛగా జీవించే హక్కును కాల రాయడమంటే మానవ హక్కుల ఉల్లంఘన కిందికే వస్తుందన్నారు. రాజకీయ పార్టీలు గిరిజనేతరులను ఓటర్లుగానే చూస్తున్నారు తప్ప సమాజంలో ఎటువంటి హక్కులు లేకుండా వివక్షకు గురవుతూ సొంత దేశంలో, స్వరాష్ట్రంలో, సొంత ఇంటిలో పరాయి వారిలా నివసిస్తున్నామని అనేకమంది గిరిజనేతరులు ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజన, ఆదివాసీ ప్రజల బ్రతుకులు అత్యంత దయనీయంగా మారాయని, గిరిజనుల పట్ల ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేసే ఉంటే ఇప్పటికీ జట్టిల మీద ఆసుపత్రులకు తీసుకువెళ్లే పరిస్థితి ఉండేది కాదన్నారు. బీసీవై పార్టీ ఏ పార్టీకి తొత్తుగా పని చేయదని, రైతుల, యువజన సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. నిస్వార్థంగా ప్రజల సంక్షేమం కోసం మాత్రమే పనిచేస్తామని మానవ హక్కుల పరిరక్షనే తమ పార్టీ ధ్యేయమన్నారు. చైతన్యవంతమైన భద్రాచలం నియోజకవర్గ ఓటర్ లారా ఒక్కసారి ఆలోచించండి మనము వేసే ఓటు మన భావితరాల భవిష్యత్తులను మార్చే విధంగా ఉండాలేతప్ప మన జీవితాలను, మన వ్యవస్థను చిన్న భిన్నం చేసే విధంగా ఉండే వారికి మనం ఓటు వేసి ప్రయోజనం లేదని ఆయన అన్నారు. సమన్యాయం సుపరిపాలన అందించే దిశగా ప్రజల హక్కులను కాపాడే దిశగా పనిచేస్తున్న బీసీవై పార్టీ అభ్యర్థి పూనెం ప్రదీప్ కుమార్ బ్యాలెట్ లోని ఏడవ నెంబర్ గుర్తులో ఉన్న చెరుకు రైతు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించి మన భవిష్యత్ తరాలకు మంచి మార్గదర్శకులుగా ఉండాలని ఆయన కోరారు.

## భద్రాచలం నియోజకవర్గాన్ని చుట్టేసిన సిపిఎం

**గడపగడపను తాకిన "సుత్తి కొడవలి చుక్క**
**నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తున్న సిపిఐఎం జాతీయ స్థాయి నాయకులు**
**తక్కువ సమయంలోనే పార్టీ విధానాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాం మచ్చ వెంకటేశ్వర్లు నియోజవర్గ కన్వీనర్**

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 26/ అక్షరం న్యూస్:అలుపుపెరగని కార్యకర్తల బలం... ఏజెన్సీ గడ్డపై ఎర్రజెండాను ఎగిరేయాలన్న సంకల్పం.అతి తక్కువ సమయంలోనే కార్యకర్తల బలంతో నియోజకవర్గ మొత్తాన్ని ఎర్రజెండా చుట్టేసింది డబ్బు అధికార బలంతో కార్యకర్తలను కూలీలుగా మార్చి మూడు నెలలు ముందు నుండే ఆడంబరాలతో ప్రచారాన్ని నిర్వహించిన బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల కు దీటుగా కార్యకర్తల బలంతో ఏజెన్సీ గ్రామాల్లో గడపగడపకు సుత్తి కొడవలి చుక్క గుర్తుని తీసుకువెళ్లటంలో సిపిఐఎం పార్టీ పూర్తిగా విజయవంతమైందని చెప్పాలి. నామినేషన్ల ప్రక్రియ మొదలైన రోజు వరకు పోటీలో ఉంటామో లేదో తెలియని నైరాశనంలో కార్యకర్తలు ఉన్నప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల పొత్తులు విఫలమైన నేపథ్యంలో భద్రాచలం గడ్డపై ఎర్రజెండానే ఉండాలన్న ప్రజల ఆకాంక్ష మేరకు సిపిఐఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా కారం పుల్లయ్యను నిలబెట్టి ఎవరు ఊహించని రీతిలో వేలాదిమంది పార్టీ కార్యకర్తల సమూహంతో అట్టహాసంగా నామినేషన్ వేశారు. నాటి నుండి పల్లె పట్టణం ఊరు వాడ తేడా లేకుండా పార్టీకి ప్రధాన బలంగా ఉన్నటువంటి కార్యకర్తలు సైనికుల మారి ప్రజల్లోకి విస్తృతంగా పార్టీ విధానాలను తీసుకెళ్లడంలో సఫలమయ్యారు. వాజేడు వెంకటాపురం చర్ల మండలాలలో భూ పోరాటాలతో వచ్చిన ప్రజా సంబంధాలను నిలుపుకుంటూ ఈ ఐదేళ్ల కాలంలో కోల్పోయిన అభివృద్ధిని ప్రచారస్తంగా మార్చుకుంటూ కార్యకర్తలు ముందుకు వెళ్తున్నారు. మొదటినుండి అత్యంత ప్రజా పునాది కలిగిన దుమ్ముగూడెం మండలం అభ్యర్థి సొంత మండలం కావడంతో మండల కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో ప్రచారాన్ని నిర్వహించారు. ప్రత్యేకించి భద్రాచలం పట్టణంలో గత ఐదు సంవత్సరాలుగా నిలిచిపోయిన అభివృద్ధితో పాటు బిఆర్ఎస్ పార్టీ చేస్తున్నా అరాచకాలను ఎండగడుతూ 20 వార్డులలో కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి సిపిఐఎం ని గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. పార్టీతోపాటు ట్రేడ్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల అడ్డాలు తో పాటు కార్మికులు పనిచేసే ప్రదేశాల వద్దకు వెళ్లి విస్తృత జనరల్ బాడీ సమావేశం నిర్వహించి కార్మిక చట్టాల రక్షణ కొరకు సిపిఎం గెలిపించాలని కార్మికులలో చైతన్య నింపుతున్నారు. ఏదేమనప్పటికీ ఆలస్యంగా ఎన్నికల పనిని ప్రారంభించిన పార్టీ కార్యకర్తల దృఢ సంకల్పంతో భద్రాచలం నుండి వాజేడు వరకు ప్రతి గ్రామ గ్రామాన పార్టీ కార్యకర్తలు తో పాటు పార్టీ ప్రధాన నాయకత్వం మొత్తం ఎన్నికల పనిలో నిమగ్నమై ప్రజల్లోకి పార్టీని విస్తృతంగా తీసుకువెళ్లడంలో విజయం సాధించారని స్పష్టమవుతుంది.



## ధ్యానంతోనే మానసిక ప్రశాంతత

ప్రధాని మోదీ మాట్లాడుతూ.. లక్ష మంది అభ్యాసీలు ఒకే దగ్గర కూర్చొని ధ్యానం చేసేలా ప్రపంచంలోనే అతి పెద్ద ధ్యాన కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం, కన్హాశాంతి వనంలోని ఆహ్లాదకరమైన వాతావరణంలోకి రావడం తనకు చాలా సంతోషంగా ఉందని చెప్పారు.

యోగా, ధ్యానం ప్రాచీన జ్ఞానులు అనుసరించిన సంప్రదాయాలను ప్రజలకు పరిచయం చేసేందుకు శ్రీరామచంద్ర మిషన్, కన్హా శాంతివనం చేస్తున్న కృషిని గుర్తించి భారత ప్రభుత్వం దాజీకి పద్మభూషణ్ అవార్డు అందించిందని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరూ ధ్యానం, యోగా క్రమం తప్పకుండా చేయాలని పిలుపునిచ్చారు.

భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నదని, కరోనా విపత్కర పరిస్థితులలో టీకాలు అందించి ఇతర దేశాలకు చేయూతనందించడంతో ప్రపంచ దేశాలు భారత్ వైపు చూశాయని తెలిపారు. భారతదేశం మరింత బలోపేతం కావడానికి నారీ శక్తి, యువ శక్తి, శ్రమ శక్తి, ఉద్యమ శక్తి ఎంతో అవసరమని ఉద్ఘాటించారు. యువత మాదకద్రవ్యాలకు అలవాటుపడకుండా చూడాలని, మాదకద్రవ్యాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 40 వేల మందికి పైగా అభ్యాసీలు పాల్గొన్నారు.

## సీపీఎంతో కాంగ్రెస్‌కు ముప్పు

**హైదరాబాద్, నవంబర్ 26 (అక్షరం న్యూస్):**
కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సీపీఎం కలవరపెడుతున్నది. ఆ రెండు పార్టీల మధ్య పొత్తు చర్చలు విఫలమైన నేపథ్యంలో సీపీఎం రాష్ట్రంలోని 19 స్థానాల్లో ఒంటరిగా పోటీ చేస్తున్నది. ముఖ్యంగా ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో సీపీఎం పోటీ చేస్తున్న స్థానాల్లో కాంగ్రెస్ పెద్ద దెబ్బ పడుతుందని భావిస్తున్నారు. ఖమ్మం జిల్లా పాలేరు, నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గాల్లో సీపీఎం సాధించే ఓట్లు కీలకం కానున్నాయి. పాలేరులో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం స్వయంగా పోటీ చేస్తుండటంతో కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ఓటమి భయం వెన్నాడుతున్నది.

నల్లగొండ నియోజకవర్గంలో సీపీఎం అభ్యర్థి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పోటీలో ఉండటంతో కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విజయావకాశాలను దెబ్బతీస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. నకిరేకల్‌లో సీపీఎం కారణంగా కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశంకు ఓటమి తప్పదన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. మొత్తంగా కనీసం పది స్థానాల్లో కాంగ్రెస్‌ను సీపీఎం గట్టి దెబ్బ తీస్తుందన్న అంచనాలు వినిపిస్తున్నాయి. కొత్తగూడెంలో సీపీఐ, కాంగ్రెస్ మధ్య పొత్తు ఉన్నప్పటికీ జలగం వెంకట్రావు పార్వర్డ్ బ్లాక్ నుంచి పోటీ చేస్తుండటంతో సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. కొత్తగూడెంలో బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు, సీపీఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు, ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి జలగం వెంకట్రావు మధ్య త్రిముఖ పోరు నడుస్తున్నది.

## గల్ఫ్ వలసజీవులకు గుడ్‌న్యూస్

**హైదరాబాద్, నవంబర్ 26 (అక్షరం న్యూస్)**
బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జనవరిలో గల్ఫ్ పాలసీని తీసుకువస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ప్రకటించారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేటలో రోడ్‌షో నిర్వహించారు. రాష్ట్రం నుంచి ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారికోసం ప్రత్యేకంగా ఒక గల్ఫ్ పాలసీని తీసుకువస్తామని తెలిపారు. అధికారంలోకి వచ్చాక జనవరిలో గల్ఫ్ పాలసీని అమలులోకి తీసుకువస్తామని వెల్లడించారు.

ప్రధానంగా గల్ఫ్‌లో ఉపాధి కోసం వెళ్లిన వారికి సైతం గల్ఫ్ బీమా కార్యక్రమాన్ని అమలు చేస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న రైతు బీమా మాదిరే రానున్న ప్రభుత్వంలో గల్ఫ్ ప్రవాసీలకు సైతం బీమా అందిస్తామని తెలిపారు. గల్ఫ్ బీమా పథకం కింద రూ.5లక్షల బీమా కవరేజ్ ప్రతి ఒక్కరికి అందుతుందని తెలిపారు. దీంతోపాటు గల్ఫ్ పాలసీలో భాగంగా ఇతర సంక్షేమ కార్యక్రమాలను కూడా కలిపి సమగ్రమైన పాలసీని అమలులోకి తీసుకువస్తామని వివరించారు.

## 29న ఘనంగా దీక్షా దివస్

**హైదరాబాద్, నవంబర్ 26 (అక్షరం న్యూస్ ):**
ప్రొఫెసర్ జయశంకర్ సార్ చెప్పినట్టుగా తెలంగాణకు ఏనాటికైనా స్వీయ రాజకీయ అస్థిత్వమే శ్రీరామ రక్ష అని, ఎన్నటికైనా తెలంగాణకంటూ ఉన్న రాజకీయ గొంతుక బీఆర్ఎస్ మాత్రమేనని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. నాడు జయశంకర్‌సార్ చెప్పిన మాట మేరకు తెలంగాణ ప్రయోజనాల కోసం సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ కట్టుబడి ఉన్నదని స్పష్టం చేశారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు.
50 ఏండ్ల కాంగ్రెస్ అరాచకాలు, మోసాలను గుర్తు చేసుకుంటూ 29న 'దీక్షా దివస్'ను దేశ, విదేశాల్లో, తెలంగాణవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని శ్రేణులు, ఉద్యోగ సంఘాలు, సకలజనులకు పిలుపునిచ్చారు. నవంబర్ 29.. దేశ రాజకీయాల్లో అద్భుతమైన ఘట్టానికి బీజంపడిన రోజు అని చెప్పారు. 75 ఏండ్ల భారత రాజకీయాల్లో ఎన్నో పార్టీలు వచ్చి వెళ్లినా.. ఒక లక్ష్యం కోసం, ఒక స్పష్టమైన అజెండాతో పార్టీని పెట్టడం గొప్ప విషయమని పేర్కొన్నారు. 'ఉద్యమం నుంచి నేను తప్పుకొంటే.. తెలంగాణను నేను తేలేకపోతే.. రాళ్లతో కొట్టి చంపండి' అని చెప్పినా.. 'నేను ఆంధ్రప్రదేశ్ నుంచి బయలుదేరి వెళ్తున్నాను. తిరిగి తెలంగాణలోనే కాలు పెడతాను' అని ఒక శపథం చేసినా.. 'కేసీఆర్ చచ్చుడో.. తెలంగాణ వచ్చుడో..' 'అయితే నా శవయాత్ర లేకపోతే తెలంగాణ జైత్రయాత్ర' అని నినదించినా అది కేసీఆర్‌కే చెల్లిందని పేర్కొన్నారు.

చావునోట్లో తలపెట్టి తెలంగాణ సాధించారు
చావునోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ పేర్కొన్నారు. 15 ఏండ్ల క్రితం నవంబర్ 29న కరీంనగర్‌లో బయలుదేరి అలుగునూరు చౌరస్తా నుంచి ఖమ్మం జైలుకు పోయేదాకా.. అక్కడినుంచి నిమ్స్ దవాఖానకు వచ్చేదాకా జరిగిన ఘట్టాలెన్నో అందరికీ గుర్తున్నాయని తెలిపారు. కేసీఆర్ ఆరోగ్యం క్షీణించినా, ప్రాణాలకే ప్రమాదమని తెలిసినా, ఎందరో బతిమిలాడినా, ఆత్మగౌరవ విశ్వరూపం చూపించి, ఆ పట్టుదలలోంచి పార్లమెంట్‌లో ప్రకంపనలు పుట్టించిన ధీరత్వం కేసీఆర్‌దని గుర్తు చేశారు. 14 ఏండ్లుగా 29 నవంబర్‌న కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్షకు గుర్తుగా, తెలంగాణ సమాజాన్ని కార్యోన్ముఖులను చేసిన కేసీఆర్ పోరాట స్ఫూర్తికి ప్రతీకగా, తన జాతి విముక్తికి చిహ్నంగా 'దీక్షా దివస్'ను జరుపుకుంటున్నామని కేటీఆర్ వివరించారు. ఈ నవంబర్ 29తో 15వ ఏటకు చేరుకొన్నదని, ఈ ఏడాది కూడా దీక్షా దివస్‌ను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటయ్యాయి
తెలంగాణలో బీజేపీ, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని కేటీఆర్ మండిపడ్డారు. మోదీని ప్రశ్నించే దమ్ము రేవంత్‌కు లేదని, ఎందుకంటే ఆయనది ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్ బ్యాగ్రౌండ్ అని విమర్శించారు. బీజేపీతో లోపాయికారి ఒప్పందం ఉన్నదని తెలిపారు. 'రేవంత్‌కు నిజంగానే బీజేపీపై పోరాడాలని ఉంటే గోషామహల్, కరీంనగర్, కోరుట్లలో డమ్మీ అభ్యర్థులను ఎందుకు పెట్టిండు? ఎవరికోసం? రాజాసింగ్, బండిసంజయ్, ధర్మపురి అర్వింద్‌ను గెలిపించుకోవాలనే తాపత్రయం ఎందుకు? నేను చెబుతున్నా.. ఈసారి రాజాసింగ్, బండి సంజయ్, అర్వింద్‌ను ఓడిస్తాం. ఈ దేశంలో బీజేపీని నిలువరించే సత్తా బీఆర్ఎస్‌వంటి ప్రాంతీయ పార్టీలకే ఉన్నది. కాంగ్రెస్‌కు ఆ సత్తా లేదు. ఎన్నికలకు ముందే కాంగ్రెస్ అస్త్రసన్యానం చేసింది' అని అన్నారు. కేంద్రంలోని బీజేపీ పీఎం కిసాన్ వేస్తే రేవంత్‌కు కనిపించదా? చీమకుట్టినట్టు కూడా ఉండదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ సర్కారు రైతుబంధు ఇస్తుంటే రేవంత్‌కు వచ్చిన నొప్పేంటి? అని మండిపడ్డారు.

# హుస్నాబాద్‌లో నువ్వా..నేనా..?

## కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే ప్రధాన పోటీ
## జోరుగా ఇరు పార్టీల ప్రచారం...
## ముందస్తు వ్యూహాలతో ముందుకెళ్తున్న పొన్నం..
## క్యాడర్ నమ్ముకున్న ఒడితల..





**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 26 (అక్షరం న్యూస్):**
ఉద్యమాలకు ఊపిరిగా, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో రజాకారులను ఎదిరించి రణభేరి మోగించిన ధీరత్వం ఈ ప్రాంతానిది. ఒకప్పుడు మావోయిస్ట్ కార్యకలపాలకు అడ్డగా ఉన్న హుస్నాబాద్‌కు రాష్ట్ర, దేశ రాజకీయాల్లో ప్రత్యేక స్థానం. 2009 నియోజకవర్గాల పునర్విభజనలో హుస్నాబాద్‌గా మారి, 7 మండలాలతో నియోజకవర్గ కేంద్రంగా ఏర్పడింది. కమ్యూనిస్టులకు కంచుకోటగా ఉండే ఈ ప్రాంతం, ఆ తర్వాత కాంగ్రెస్, బీఆర్ఎస్ పాగా వేసింది. అనేక ఉద్యమాలకు పురుడు పోసింది. హుస్నాబాద్ లో ప్రధాన పార్టీల అభ్యర్థులు నువ్వా.. నేనా అన్నట్లు పోటీ పడుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ముందస్తు వ్యూహాలతో పొన్నం ప్రభాకర్ ముందుకెళ్తుంటే... వొడితల సతీష్ కుమార్ క్యాడర్ ను నమ్ముకున్నారు. డిసెంబర్ 3న ఎవరి భవితవ్యం ఎంటో తేలనుంది. హుస్నాబాద్ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు నువ్వా...నేనా...? అనే రీతిలో తలపడుతున్నారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్ మూడోసారి పోటీ చేస్తుండగా కాంగ్రెస్ పార్టీ నుంచి పొన్నం ప్రభాకర్ తొలిసారిగా అసెంబ్లీ బరిలో ఉన్నారు. ముఖ్యంగా భారాస పార్టీ నుండి వొడితల సతీష్ కుమార్ అభ్యర్థిత్వం దాదాపు ఆరు మాసాల క్రితమే ఖరారైంది. అయితే ఆయనను ఢీకొనడంలో ప్రతిపక్ష పార్టీ నుంచి అభ్యర్థి ఖరారులో తీవ్ర జాప్యం ఏర్పడింది. గతంలో హుస్నాబాద్ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి కి కాకుండా పొన్నం ప్రభాకర్ కి ఈ స్థానం కేటాయించారు.

**ఒడితల.. పొన్నం.. మధ్యే పోటీ...**
ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికలపై అందరి దృష్టి కేంద్రీకృతమైంది. గ్రామస్థాయి నుండి మొదలు కొంటే రాష్ట్ర స్థాయి వరకు కూడా చర్చకు దారితీస్తోంది. ఎలాగైనా హుస్నాబాద్ స్థానాన్ని సొంతం చేసుకోవాలనుకున్న కాంగ్రెస్ పార్టీ చివరికి పొన్నం కే ఖరారు చేసింది. పార్టీ నుండి టికెట్ పొంది గత 20 రోజులుగా ఆయన విస్తృతస్థాయిలో ప్రచారాన్ని కొనసాగిస్తూ సతీష్ కుమార్ ను "ఢీ" కొంటున్నారు. గ్రామాలలో వివిధ పార్టీల ద్వారా చేరికల పర్వం జోరు పెంచారు. సతీష్ కుమార్ నమ్ముకున్న కొందరు నేతలు సైతం భారాసా ను వీడి కాంగ్రెస్ లో చేరుతున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే చేరికల పర్వం హుస్నాబాద్ యావత్తు తుఫాన్ లా మారింది.

పట్టు కోసం కృషి...

హుస్నాబాద్ నియోజకవర్గంలో పట్టుసాధించేందుకు అటు కాంగ్రెస్.. ఇటు బీఆర్ఎస్ పార్టీలు పోటీ పడుతున్నాయి. ఈ నేపథ్యంలో అభ్యర్థులు తెలివిగా వ్యవహరిస్తే ప్రయోజనాలు ఉంటాయని పలువురు రాజకీయ నిపుణులు అంటున్నారు. కాగా నువ్వా.. నేనా.. అన్నట్లుగా సాగుతున్న ఈ ఎన్నికలు వ్యక్తిగతంగా ఉద్యమిస్తున్నారు.

## శ్రీ కోదండరామాలయ నిర్మాణానికి 5లక్షలు ఆందజేత





**మహబూబాబాద్ జిల్లా గంగారం నవంబర్ 26(అక్షరం న్యూస్)**
గంగారం మండలం లోని మామిడి గూడెం గ్రామంలో శ్రీ కోదండరామాలయ నిర్మాణం కొరకు ఆలయ చైర్మన్ జనగాం రామారావు కుటుంబ సభ్యులు జనగాం సాంబలక్ష్మి ప్రకాష్ ప్రశాంత్ అను రూ5లక్షల రూపాయలను విరాళంగా అందజేశారు ఈ మేరకు ములుగు శివారు లో ని గట్టమ్మ దేవాలయం వద్ద శనివారం ఆమొత్తానికి చెందిన చెక్కు ను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు శ్రీ కోదండరామాలయ నిర్మాణం ఎలాంటి విఘ్నాలు లేకుండా తర్వగా పూర్తి కావాలని కోరారు గట్టమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయ నిర్మాణానికి మామిడి గూడెం గ్రామ ప్రజలు యువకులు పూర్తిగా తమ సహాయ సహకారాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈకార్యక్రమంలో ఈసం కాంతారావు సర్పంచ్ జనగాం వెంకన్న (అంకుల్ ) ఉపసర్పంచ్ కమిటీ సభ్యులు జనగాం సురేష్ గాందేర్ల సారయ్య మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోగు సుధాకర్ జనగాం విజయ్ తదితరులు పాల్గొన్నారు

## హుస్నాబాద్ లో పొన్నం గెలుపు పక్కా

**కాంగ్రెస్ జిల్లా నాయకులు పచ్చునూరి కరుణాకర్**



**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 26 (అక్షరం న్యూస్):**
హుస్నాబాద్ నియోజకవర్గంలో పొన్నం ప్రభాకర్ గెలుపు ఖాయమని, ఆయనకు ఓటువేసి గెలిపించాలని ప్రజలు నిర్ణయించుకున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పచ్చునూరి కరుణాకర్ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు లో ఆదివారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 70 నుంచి 88 అసెంబ్లీ స్థానాలు గెలిచి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తొమ్మిదేళ్లు తెలంగాణ రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబ పాలనలో మగ్గిపోయిందని ఆరోపించారు. కెసిఆర్ ఎస్సీ, ఎస్టీ, బీసీలను మోసం చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత ముఖ్యమంత్రి, మూడు ఎకరాల భూమి వంటి హామీలు, దళిత బంధు, బీసీ బంధు దశలవారీగా ఇస్తానని రాజకీయ పబ్బం గడిపారని విమర్శించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు ప్రజల సంక్షేమంపై చిత్తశుద్ధి లేదని అన్నారు. బిఆర్ఎస్ నాయకుల మాయమాటలు ఇప్పుడు ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి ప్రజలందరూ ఈ అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని అన్నారు. హుస్నాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న, తెలంగాణ ఉద్యమ కారుడు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## ముక్కెర రాజు న్యాయవాదికి న్యాయశ్రీ అవార్డు ప్రధానం.



కరీంనగర్/సైదాపూర్,నవంబర్26(అక్షరం న్యూస్):మండలంలోని జాగిరి పల్లి గ్రామవాసి హుజురాబాద్ కు చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది ముక్కెర రాజుకు మదర్ ఫౌండేషన్,హైదరాబాద్ న్యాయశ్రీ అవార్డును ప్రదానం చేసినట్లు,జాతీయ న్యాయ సేవాదినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో జరిగిన కార్యక్రమంలో ముక్కెర రాజు తరపున ఆయన కుమార్తె హైకోర్టు న్యాయవాది సాహితిశ్రీ కావ్య హైకోర్టు న్యాయమూర్తి ఎస్నంద,భీంరావ్ యశ్వంత్ అంబేద్కర్ చేతుల మీదుగా ఈ పురస్కారాన్ని అందుకున్నట్లు ప్రముఖ న్యాయవాది ముక్కెర రాజు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు సన్నిహితులు,బార్ అసోసియేషన్ సభ్యులు ముక్కెర రాజును అభినందించారు.

## జోరుగా కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 26 (అక్షరం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వాడవాడలా హోరెత్తిస్తున్నారు. ఆదివారం మండలంలోని విశ్వనాథ కాలనీ గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు వల్లెపు మహేందర్ ఆధ్వర్యంలో చేతి గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు రాష్ట్రంలో మార్పు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ లపై ప్రజలు నమ్మకంతో ఉన్నారని, ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్ కి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు స్వామి, శ్రీకాంత్, కస్తూరి మహేష్, వల్లపు మహేష్, వంశీ, శివ, బెల్లం శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## ప్రియాంక గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం.



**కరీంనగర్/సైదాపూర్,నవంబర్26(అక్షరం న్యూస్):**
ఆదివారం మండలంలోని రాములపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ చిత్రపటానికిరాములపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు చింతకుంట్ల మల్లారెడ్డి ఆధ్వర్యంలో పాలాభిషకం చేశారు. హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ విజయభేరి సభలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తానని ప్రియాంక గాంధీ ప్రకటన చేసినందుకు, కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకురాలు ప్రియాంక గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను గ్రామంలోని ప్రతి గడపగడపకు ఇంటింటికి ప్రచారం చేస్తూ ఈనెల 30న జరిగే ఎన్నికలలో చేతి గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ను గెలిపించగలరని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు దొనకొండ సురేందర్ రెడ్డి,ఇరుమాండ్ల మహేందర్ రెడ్డి,చింతకుంట్ల తిరుపతిరెడ్డి,దండ రామ్ రెడ్డి, దొనకొండ నరేందర్ రెడ్డి,గరిగ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కెసిఆర్ తెలంగాణకు శ్రీరామ రక్ష

**-బీఆర్ఎస్ ప్రభుత్వమే మన పట్టణానికి అభివృద్ధికి నాంది**
**-అయిజ కౌన్సిలర్ సీఎం సురేష్**



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్26/అక్షరం న్యూస్:- మండల పరిధిలో సీఎం కెసిఆర్ తెలంగాణకు శ్రీరామ రక్ష. బీఆర్ఎస్ ప్రభుత్వమే మన పట్టణానికి అభివృద్ధికి నాంది. అయిజ కౌన్సిలర్ సీఎం సురేష్. అలంపూర్ నియోజకవర్గం అయిజ పట్టణంలో 14వ వార్డు నందు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఆదేశానుసారం కౌన్సిలర్ సీఎం సురేష్ ఇంటింటికి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. అనంతరం అలంపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు గెలుపునకు కారు గుర్తుకు ఓటేసి వేయించి అభివృద్ధికి సంక్షేమ పథకాలకు పట్టం కట్టాలని గడపగడపకు సీఎం సురేష్ ఆధ్వర్యంలో ప్రచార నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలి

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సాంబశివుడు**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్26/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోహస్తం గుర్తుకు ఓటు వేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సాంబశివుడు కోరారు. అనంతరం ఏఐసీసీ కార్యదర్శి ఎస్ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఆదివారం అయిజ మున్సిపాలిటీ 19వార్డు లో రాష్ట్ర అధికార ప్రతినిధి కౌన్సిలర్ షేక్షావలి ఆచారి సూచన మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సాంబశివుడు ఆధ్వర్యంలో ప్రతి ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను వార్డు ప్రజలకు చెబుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయమని వార్డు ప్రజలకు వివరిస్తూ జోరుగా ప్రచారం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మహమ్మద్ అహ్మద్,కృష్ణ చాందు,రమేష్, ప్రవీణ్,మరియు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్26/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవం. అయిజ మున్సిపాలిటీలో భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర, అంబేద్కర్ విగ్రానికి పూలమాలలతో ఘనంగా భారత రాజ్యాంగ దినోత్సవాన్ని దండోరా జిల్లా సీనియర్ నాయకులు ఆంజనేయులు మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అంబేద్కర్ కలలు కన్న ప్రజాస్వామ్యం అభివృద్ధి ఇంకా జరగలేదని, గ్రామాల్లో ఇంకా వివక్ష ఉందని రిజర్వేషన్ లో గెలుపొందిన కూడా పెత్తందారి వ్యవస్థ కొనసాగడం విచారించదగ్గ విషయమని వాపోయారు. ప్రజలు చైతన్యమై వాటిని నివారించాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమములో యంఈఎఫ్ నాయకులు పులికల్ ప్రభాకర్,డాక్టర్ రాజు, సుబ్బన్న పీఈటి,బుడగ జంగాల నాయకులు,అంజిబాబు,బీఆర్ఎస్ నాయకులు,కాంగ్రెస్ నాయకులు మండల ప్రజాసంఘాలు నాయకులు, మల్లిఖార్జున గౌడ్,వీరన్న, సలీమ్ పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చేది,గెలిచేది బీఆర్ఎస్

**-మరోసారి అధికారంలోకి బీఆర్ఎస్**
**-ప్రజల అభిప్రాయం మేరకు గెలిచేది బీఆర్ఎస్**
**-బీఆర్ఎస్ యువ నాయకులు రాజేష్ ముదిరాజ్**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్26/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోవచ్చేది,గెలిచేది బీఆర్ఎస్మరోసారి అధికారంలోకి బీఆర్ఎస్ ప్రజల అభిప్రాయం మేరకు గెలిచేది బీఆర్ఎస్ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు అయిజ మున్సిపల్ లో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ యువ నాయకులు రాజేష్ ముదిరాజ్. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశ పెట్టిన పథకాలే బీఆర్ఎస్ పార్టీ ని గెలిపిస్తయని బీఆర్ఎస్ యువ నాయకులు రాజేష్ ముదిరాజ్అన్నారు. ఈ సందర్భ0గా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అలంపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా విజయుడిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అన్న బలపరిచిన అభ్యర్థి ని మనమంతా ఒక్కటై గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన శివ,సోను,చందు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ప్రచారం జోరు గల్లి గల్లికి హెూరా హెూరు

**-కౌన్సిలర్ సువర్ణమ్మ మల్లికార్జున రెడ్డి**

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్26/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోఅయిజ మున్సిపాలిటీలో 12వ వార్డులో ఇంటింటా ప్రచారం. జోరుగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి ఆదేశాలతో అలంపూర్ నియోజకవర్గ బీఅర్ఎస్ సీనియర్ నాయకులు మల్లికార్జున్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా అయిజ మున్సిపాలిటీలోని 12వ వార్డు ఇంటింటి ప్రచారం జోరుగా నిర్వహించారు. అనంతరం 12వ వార్డు కౌన్సిలర్ సువర్ణమ్మ మల్లికార్జున్ రెడ్డి ఇంటింటికి వెళ్లి కారు గుర్తుకే ఓటు వేసి చల్ల వెంకట్రాం రెడ్డి బలపర్చిన అలంపూర్ నియోజవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను గడపగడపకు వెళ్లి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద బుజ్జి, పాగుంట అశోక్,సత్య, కళ్యాణ్,భాష,పాష, మహమ్మద్ అలీ,తిరుపతి, కంతం మధు రెడ్డి,రవి, వెంకటేష్,గణపతి,తిమ్మప్ప, కృష్ణ, వీరేష్,గోపాల్, వీర శేఖర్, కుమార్ రవి,భగవంతు, రాము,రాజేష్, ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీని ఓడించి వామపక్ష,లౌకిక శక్తులను గెలిపించండి

## -సిఐటీయు జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్26/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోబీజేపీని ఓడించి వామపక్ష,లౌకిక శక్తులను గెలిపించండి సిఐటీయు జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి. మతోన్మాద బీజేపీని ఓడించి వామపక్ష లౌకిక శక్తులను గెలిపించాలని సిఐటీయు జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో జరిగిన హమాలీ యూనియన్ జనరల్ బాడీ సమావేశానికి ముఖ్య అతిథిగా వెంకటస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని, లౌకికతత్వాన్ని ధ్వంసం చేసి ప్రజల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్న బీజేపీని,దాని మిత్రపక్షలను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించి పేద ప్రజల పై భారాలు మోపుతున్న బీజేపీని ఓడించాలని కోరారు.బీజేపీ పాలనలో సమాజంలో ఆర్థిక సామాజిక అసమానతలు విపరీతంగా పెరిగాయని దీని వల్ల ప్రజల జీవన ప్రమాణాలు తగ్గాయని ఆవేదన వ్యక్తంచేశారు. అధికారంలోకి వస్తే బిసి ముఖ్యమంత్రిని చేస్తాం అంటున్న బీజేపీ, ఎందుకు కులగణన చేయడం లేదో ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు దేశం,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించకుండ ఆర్థిక, రాజకీయ సంక్షోభాలు సృష్టించి ప్రజల భావోద్వేగాలతో చెలగాటం ఆడుతున్న బీజేపీ అత్యంత ప్రమాదకరమైనదని తెలిపారు,దర్యాప్తు సంస్థలను అడ్డం పెట్టుకొని తమకు మద్దతు ఇవ్వని తమ వెంట నడవని రాజకీయ ప్రత్యర్థులను వేధిస్తున్న బీజేపీ కి ఎందుకు ఓటయ్యాలని ప్రశ్నించారు,ప్రభుత్వ రంగ పరిశ్రమలను కార్పొరేట్ శక్తుల కు అప్పజెప్పి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా ఉన్నందుకు బీజేపీకి ఓటు అడిగే అర్హత లేదని విమర్శించారు. ఎన్నికల సందర్భంగా బీజేపీ నాయకులు తమకు అధికారం అప్పగిస్తే అయోధ్య దర్శనం ఉచితంగా చేయిస్తామని,ముస్లిం రిజర్వేషన్లు తొలగిస్తామని చెప్పడం మత విద్వేషాలు రెచ్చగొట్టడం లో ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యల పరిష్కారం లో లేదని విమర్శించారు. ఇలాంటి పెడపోకడలు తెలంగాణ సమాజం ఎన్నటికీ అంగీకరించదని



దశాబ్దాలుగా అన్ని కులాలు మతాలు ఐక్యంగా ఉండి అధిపత్యానికి దౌర్జన్యానికి పీడనకు దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు చెసిన ఈ గడ్డ ఇటువంటి విద్వేషాలను అంగీకరించదని అన్నారు. రాష్ట్రంలో సీపీఎం పోటీ చేస్తున్న 19 నియోజకవర్గలలో కార్మిక వర్గం సిపిఎం అభ్యర్థులకు మద్దతు ఇస్తుందని సీపీఎం ను గెలిపించి చట్ట సభలకు పంపాలని కోరారు విచ్చలవిడిగా వస్తున్న మద్యం ధన ప్రవాహాన్ని తట్టుకొని ప్రజా సమస్యలే అజెండాగా పోరాడుతున్న సీపీఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం అభ్యర్థులు గెలిస్తే కార్మిక వర్గ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని తెలిపారు. కమ్యూనిస్టులు లేని చట్టసభలు ఊహించలేమని వ్యక్తిగత విమర్శలకు తావు లేకుండా ప్రజా సమస్యలపై పాలకులను ప్రశ్నించే సీపీఎం నాయకులను చట్టసభలకు పంపాలని కోరారు, బీజేపీని దాని మిత్రపక్షలను ఓడించే శక్తులకు తమ మద్దతు ఉంటుందని అన్నారు.ఈ సమావేశంలో హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు ఈశ్వర్ నాయకులు రాముడు, తిరుమలేష్,మద్దిలేటి, పరశురాముడు,వీరేష్,చిన్న నరసింహ,నాగరాజు,తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకే మా మద్దతు

## -మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు
## -బిఆర్ఎస్ అభ్యర్థి విజయుడు భారీ మెజారిటీతో గెల్పిస్తాం.

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్26/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలోబిఆర్ఎస్ పార్టీకే మా మద్దతు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు పేర్కొన్నారు. అనంతరం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు అల్లంపూర్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ అభ్యర్థి విజయుడు భారీ మెజారిటీతో గెలిపించాలని అయిజ మున్సిపాలిటీ కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వాబనగిరి రవి ఆధ్వర్యంలో ఎస్సి కాలని లో ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఇవ్వడం కూడా జరిగింది. ప్రజలారా మాదిగ ఉపకులాల జాతి అభివృద్ధి కాముకులారా సామాజిక సంపదకు దూరమైన దళితులు ఆర్థిక రాజకీయ వివక్ష ఎదుర్కొంటున్నారు. స్వతంత్రం వచ్చి 75ఏళ్లు నిండిన బిజెపి ప్రభుత్వం అమృత్యోత్సవాలు జరిపి దళితుల జీవితాలలో ఇంకా చీకటే వివరించి ఉంది అలాంటి సందర్భంలో దళితులను స్వలంబ న దిశగా నడిపించడానికి ముందుకు వచ్చిన తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టారు ఒకేసారి ఒక దళిత కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఇచ్చి ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేశారు కనుకమాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు ఈ పథకాన్ని ప్రవేశపెట్టినప్పుడే సమర్ధించి ఆహ్వానించింది. కెసిఆర్ ప్రకటించిన దళిత బంధు కూడా నిజమైన పేదలకు అందుతుంది తెలంగాణ ప్రభుత్వం ఎన్నో మంచి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నది 1.ఆసరా పెన్షన్ పెంపు 5016/- 2. పేద మహిళలకు నెలకు 3000/- 3. కుటుంబానికి కేసీఆర్ ధీమా 5 లక్షలు. 4. వంట గ్యాస్ సిలిండర్ 400/- 5. జర్నలిస్టుకు వైద్య భీమా 6. కెసిఆర్ ఆరోగ్య రక్ష ద్వారా 15 లక్షలు. 7. రేషన్ పై సన్న బియ్యం 8 గృహలక్ష్మి పథకం 9. వృద్ధులైన వారికి వృద్యాప పింఛన్ ఇస్తున్నది భర్త లేని వారికి ఆసరా పెన్షన్ కల్పించింది శరీరక వైకల్యం ఉన్నవారికి అందరికీ వికలాంగుల పెన్షన్ ఇస్తున్నది దేశ



స్వతంత్రం కోసం పోరాటం చేసిన వారికి కూడా స్వతంత్ర సమరయోధుల పెన్షన్ మంజూరు వరించింది. ఈ విధంగా దళితులలో పేదవాళ్లయిన వారికి విడుదలవారీగా దళిత బంధు అమలు చేస్తున్నది. ఇంత అభివృద్ధి చేసిన తెలంగాణ ప్రదాత మా బడుగు బలహీన జీవుల ఆశ జ్యోతి అయినటువంటి కలవకుంట్ల చంద్రశేఖర్ రావు మా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి.బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ప్రకటిస్తున్నాం మరోసారి ముందుండి ఈ ప్రభుత్వాన్ని మూడోసారి ముచ్చటగా మళ్లీ గెలిపించుకుంటాం. ఇప్పటికైనా మాదిగ ప్రజలు ఏకమై పోరాటానికి సిద్ధం కావాలి ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించే వరకు బిజెపి పార్టీని కాంగ్రెస్ పార్టీని తరిమి కొడతాం తెలంగాణలో అధికారంలోకి రావాలని ఓబీలుతున్న బిజెపిని మాదిగ ప్రజలు గ్రామ గ్రామాన నిలదీయాలి మాదిగ వాడల్లోకి గుడారాల్లోకి బిజెపిని ప్రవేశించకుండా అడ్డుకోవాలి కుల ఆధిపత్యాన్ని మతోన్మాదాన్ని పెంచి పోషిస్తున్న బిజెపి ఏ రకంగా చూసిన మాదిగలకు దళితులకు వ్యతిరేకమైనదే విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలి తెలంగాణలో బిజెపి పార్టీ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థులను మాదిగ ప్రజలు అడుగడుగునా నిలదీయాలి అప్పుడే కేంద్ర ప్రభుత్వానికి చురక తగులుతుంది. ఈ కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు అయిజ మండల అధ్యక్షులు వాబనగిరి రవి, టిఆర్ఎస్ నాయకులు యస్ ప్రశాంత్,పాతూరి తిమ్మప్ప,రాజు,నాగరాజు, సురేష్, ప్రవీణ్,సచిన్,అశోక్, రమేష్,మరియు ఎస్సీ కాలనీ మహిళలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


## మాదిగలందరు ఏక తాటిపైకి రావాలి

- రాజకీయంగా మాదిగల ఉనికిని చాటాలి
- మాదిగలందరు సింగపురం ఇందిరకు అండగా ఉండాలి
- దళిత జర్నలిస్ట్ బొల్లెపాక రాజేష్..



**జఫర్ గడ్, నవంబర్26,అక్షరంన్యూస్ :**
మాదిగల అస్తిత్వాన్ని కాపాడు కోవడానికి, మాదిగల రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి నియోజకవర్గంలోని మాదిగలందరు ఏకతాటి పైకి రావాల్సిన అవసరం ఉందని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ దళిత నేతలు, దళిత జర్నలిస్ట్ బొల్లెపాక రాజేష్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మాదిగలను రాజకీయంగా అణగదొక్కేందుకు కుట్రలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయాన్నీ నియోజకవర్గ మాదిగలంద రు గ్రహించాలని కోరారు. రాష్ట్ర మంత్రి వర్గంలో కూడా మాదిగలకు స్థానం కల్పించకుండా, మాదిగలను విస్మరించిన పార్టీలకు బుద్ధి చెప్పాలని కోరారు.మన మాదిగ సామాజికవర్గానికి సంబంధించిన సింగపురం ఇందిరను గుర్తించి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడాల్సిన అవసరం ఉంది.మనకు అవకాశాలు కల్పించిన వారికీ అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని,నియోజకవర్గం లో సింగపురం ఇందిరను గెలిపించుకోకపోతే మన మాదిగల అస్తిత్వం, రాజకీయ మనుగడ ప్రమాదంలో పడే అవకాశం ఉందని అందరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ ఎలక్షన్స్ రాజకీయ పార్టీల మధ్య జరుగుతున్న పోరాటం కాదని,మన ఆత్మగౌరవానికి సంబంధించిన పోరాటమని అన్నారు.శనివారం ఘనపూర్ లో మాదాసు వెంకటేష్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాదిగలను కించపరిచినట్లు మాట్లాడిన విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.సింగాపురం ఇందిరా గెలుపు మన మాదిగల మన ఆత్మగౌరవం అని అన్నారు.సింగపురం ఇందిరను గెలిపించుకు నేందుకు మాదిగలందరు ఏకతాటిపైకి రావాలిని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సేల్ జిల్లా అధ్యక్షులు ఇల్లందుల బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దానియల్ మహారాజ్, మరపెల్లి బాబు,తీగారం ఉపసర్పంచ్ అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ప్రమాదంలో రావుల గోపిగౌడ్ కు తీవ్రగాయాలు..



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 26 (అక్షరంన్యూస్)** రసమయి కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు, గౌడ సంఘం నాయకులు రావుల గోపిగౌడ్ కు బైక్ ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. శనివారం రాత్రి ఆయన బైక్ పై వస్తుండగా అదుపుతప్పి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో ఆయన ఎడమ చేతి మణికట్టు బొక్క బయటకు వచ్చి విరిగిపోయింది. ప్రాణాలతో బయటపడ్డాడు. ఆయన దాతల సహకారంతో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేతికి కట్టుతో పాటు వైద్యపరీక్షలు చేయించుకున్నట్లు తెలిపారు. రాజకీయ నాయకులు, దాతలు సహృదయంతో ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## విజేయుడినీ భారీ మెజారిటీతో గెలిపిద్దాం

**-అయిజ మున్సిపల్ వైస్ చైర్మన్ మాల నర్సింహులు**
**-ఇంటంటి ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించడం జరిగింది.**



**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్26/అక్షరం న్యూస్:-**
మండల పరిధిలవిజేయుడినీ భారీ మెజారిటీతో గెలిపిద్దాం.అయిజ మున్సిపల్ వైస్ చైర్మన్ మాల నర్సింహులు ఇంటంటి ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించడం జరిగింది. అయిజ మున్సిపాలిటీ 9వ వార్డు నందు అయిజ మున్సిపల్ వైస్ చైర్మన్ మాల నర్సింహులు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులతో ప్రచారం నిర్వహించారు. అనంతరం ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి బలపరిచిన ఆలంపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అలాగే కేసీఆర్ తెలంగాణ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని,ఆ సంక్షేమ పథకాలే తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష అని,రైతుబంధు,రైతు భీమా,కళ్యాణలక్ష్మి,ఆసరా పెన్షన్లు,ఒంటరి మహిళలకు,గీత,చేనేత కార్మికులకు పెన్షన్లు,పల్లే ప్రగతి,పట్టణ ప్రగతి,హరితహరం,లాంటి అద్భుతమైన పథకాలను అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ తెలంగాణ అని,ఏకైక సీఎం కేసీఆర్ అని తెలుపుతూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయుడునీ భారీ మెజారిటీతో గెలిపించి సీఎం కేసీఆర్ బహుమతిగా ఇవ్వాలని అయిజ మున్సిపల్ వైస్ చైర్మన్ మాల నర్సింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ యం నగేష్, బోయ లక్ష్మన్న, చంద్ర,ఖాజా,నేస వెంకటేష్, ఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మాల విరేష్,రామాంజనేయులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పరకాలలో విజయం బిజెపి వైపు

**కెసిఆర్ దుర్మార్గ పాలనలో రైతుల వద్ద కొనుగోలులో తరుగు**
**ఉజ్వల భారత్ కింద నాలుగు గ్యాస్ సిలిండర్ ఉచితం**
**చల్లా ఓటుకు పదివేలు ఇచ్చిన ఓటమి ఖాయం**
**మాజీ ఎమ్మెల్యే ములుగురి**

హనుమకొండ/పరకాల/ నవంబర్ అక్షరం న్యూస్.

పరకాల నియోజకవర్గంలో విజయం బిజెపి వైపే ఉందని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. ఆదివారం పరకాల పట్టణ బిజెపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అతిథులుగా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, బిజెపి రాష్ట్ర నాయకులు దేవు సాంబయ్య పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి ప్రజలందరూ మద్దతు తెలుపుతున్నారని రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు అయినట్లేనని అన్నారు. ప్రజల ఆకాంక్ష నిర్వహించేందుకు అమిత్ షా, మోడీ ఉన్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో వడ్ల కొనుగోలుకు ఎనిమిది కిలోల తరుగు తీసి రైతులను ముంచిన ఘన చరిత్ర బిఆర్ఎస్ పార్టీకి ఉందని అలాంటి వ్యక్తిని రాష్ట్రంలో బొంద పెట్టేందుకు ప్రజల సిద్ధమయ్యారని అన్నారు. బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో రావడంతోనే క్వింటాలకు 600 గ్రాములు తరుగు తీస్తారని, దానితో ఎకరానికి రైతుకు 30 వేల రూపాయల లాభం చేకూరుతుందని అలాగే రైతులకు రైతుబంధు కూడా టిఆర్ఎస్ ఇచ్చిన దానికన్నా అధికంగా 30 వేల రూపాయలు ఇస్తామని అన్నారు. ఉజ్వల భారత్ కింద మహిళలకు నాలుగు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికి పది లక్షల వరకు ఉచిత వైద్యం, తెల్ల రేషన్ కార్డులు అందివ్వడం జరుగుతుందని గుర్తు చేశారు. పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటి వరకు 20 లక్షల ఇండ్లు నిర్మిస్తే తెలంగాణలో మాత్రం ఇల్లు కట్టించకుండా కెసిఆర్ ప్రభుత్వం ప్రజలను తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. ఉద్యమకారుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని వారందరూ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టి బిజెపి ప్రభుత్వని బలపరుస్తున్నారని అన్నారు. ఈ మధ్య గ్రూప్ 2 ప్రిపేర్ అవుతున్న బిడ్డ ప్రవళిక ఆత్మహత్య చేసుకుంటే ప్రేమ విఫలమై ఆత్మహత్య చేసుకుందని చెప్పేందుకు కేసీఆర్ ప్రభుత్వానికి సిగ్గు ఉందా అని హెచ్చరించారు. ప్రజల సొమ్ము లక్ష 30 కోట్ల రూపాయలు కాలేశ్వరం నీటిపాలు చేసిన కేసీఆర్ ను ఓడించేందుకు తెలంగాణ ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని బలహీన వర్గాల ముద్దుబిడ్డ తెలంగాణలో ముఖ్యమంత్రిగా అవుతారని అన్నారు. అగ్రవర్ణాలతో పోటీలో ఉన్న మన బలహీనవర్గాల ముద్దుబిడ్డ కాళీ ప్రసాద్ కు ఓటు వేసి ఎమ్మెల్యే గెలిపించాలని కోరారు. అన్ని వర్గాల ప్రజల సమన్వయం జరగాలంటే బిజెపి ప్రభుత్వం తోనే సాధ్యమైతుందని గుర్తు చేశారు. దళిత వర్గీకరణకు ఏ ఒక్కరు కూడా మద్దతు ఇవ్వలేదని భారత ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్ లో జరిగిన మాదిగ విశ్వరూప మహాసభలో మద్దతు తెలిపి మాదిగల హక్కులకై నడుం బిగించిన గొప్ప నాయకుడని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజులు, ఎమ్మార్పీఎస్, బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలందరూ బిజెపి వైపు ఉన్నారని బిజెపి విజయం సాధ్యమవుతుందని అన్నారు. తదనంతరం దేవు సాంబయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలను తెలంగాణ ప్రజలందరూ ఆశిస్తున్నారని అన్నారు. ముదిరాజు వర్గ ప్రజలు బిజెపిని బలపరచాలని, ఈటెల రాజేందర్ నాయకత్వాన్ని సమర్థిస్తూ దామర మండలం కోగిలివాయి గ్రామానికి చెందిన 670 మంది ముదిరాజులు బిజెపి పార్టీలో చేరడం సంతోషకరమని అన్నారు. పరకాల నియోజకవర్గంలో 42 వేల ముదిరాజ్ ఓట్లు ఉన్నాయని అందులో 80% బిజెపి పడతాయని పరకాల్లో బిజెపి ఎమ్మెల్యే గెలుపొందడం ఖాయమైందని అన్నారు. రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మేకల రాజా వీరు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్, జిల్లా కార్యదర్శి ఎర్రం రామన్న, పరకాల పట్టణ ఎన్నికల ప్రచార కమిటీ కన్వీనర్ దుబాసివెంకటస్వామి, సీనియర్ నాయకులు పిట్ట వీరస్వామి , పట్టణ పట్టణ ప్రధాన కార్యదర్శిలు గాజుల నిరంజన్ ,కుక్కల విజయ్, ఉపాధ్యక్షులు పాలకుర్తి తిరుపతి,జిల్లా ఉపాధ్యక్షులు బాసాని సోమరాజు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ ,పరకాల మాజీ సర్పంచ్ సిరంగి సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

- కండువా కప్పి ఆహ్వానించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/నవంబర్ 26 సుజాతనగర్ మండలం అక్షరం న్యూస్ : కాంగ్రెస్ బలపరిచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు గెలుపు కోసం టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు తీవ్రంగా కృషి చేస్తున్నారు. గరీబ్ పేట పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ వశ్య నాయక్, విజయ వార్డు మెంబెర్ పద్దం లక్ష్మి సత్యం 50 కుటుంబాలతో కలిసి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి నాగా సీతారాములు కండువా కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో గరీబ్ పేట ఎంపీటీసీ కసనబోయిన భద్రంజిల్లా కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు ఎండి కరీం పాషా ఓబిసి మండల అధ్యక్షులు కసన బోయిన లక్ష్మణ్, గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్డి బోయిన వెంకన్న, వార్డు మెంబర్ పెద్ద వెంకన్న, విద్యా కమిటీ చైర్మన్ కట్టే బోయిన లింగమల్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు నర్సింగ్ బిక్షం, నర్సింగ్ ఉప్పలయ్య గండమాల ఏసు సుజాతనగర్ మండల సోషల్ మీడియా నాయకులు బీరెల్లి వీరభద్రం పల్లె నాగేష్ యువజన కాంగ్రెస్ నాయకులు చిన్న లింగన్న కసన బోయిన రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

**హనుమకొండ/అత్మకూర్,నవంబర్ 26,అక్షరం న్యూస్.**
రాజ్యాంగ దినోత్సవం పురస్కరించుకొని మండలం కేంద్రంలో ఆదివారం తెలంగాణ విద్యావంతుల వేదిక పెరుమాండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలతో ఘనంగా నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగం పుస్తకానికి పూలు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారతదేశం, ఈ దేశాన్ని ఒకే తాటిపైకి నడిపించే రాజ్యాంగం భారత రాజ్యాంగం అని అంతటి అత్యున్నతమైన రాజ్యాంగం ఉన్న దేశంలో మనం పుట్టడం మన పూర్వజన్మ పుణ్యఫలం అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మంతుర్తి రమేష్ ఆత్మకూరు గ్రామ పార్టీ బిఆర్ఎస్ ఉపాధ్యక్షులు, పార్శ రవీందర్ ఆత్మకూరు జెడ్పి ఎస్ఎస్ విద్యా కమిటీ చైర్మన్, పోతుగంటి ఇందిరా విద్యావంతురాలు, కుమారి మంద సుమలత విద్యావంతురాలు, పెరుమాండ్ల కొర్నెల్, పెరుమాండ్ల శ్రీనివాస్, భారత మాజీ సైనికుడు, కాంగ్రెస్ నాయకులు అల్వాల రవీందర్ నేత, ,వల్లాల నవీన్ కుమార్,విద్యార్థులు, పిల్లలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# సోనియా తెలంగాణ ఇవ్వలేదు కొట్లాడి తెచ్చుకున్నాం

కేసీఆర్ సిఎంగా హ్యాట్రిక్ సాధించడం ఖాయం
మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పొన్నాల లక్ష్మయ్య





**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) నవంబరు 26:**
ప్రభుత్వానికి సంబంధించిన అనేక పథకాలను ప్రజలకు నేరుగా అందించిన బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజలు చారిత్రాత్మక నిర్ణయం తీసుకోని ముచ్చటగా మూడోసారి అభిమానించి ఆదరించడంతో కేసీఆర్ సిఎంగా హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్న ధీమాను మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పొన్నాల లక్ష్మయ్య వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆయనతో పాటు పలువురు నాయక లు ఆదివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ సోనియా తెలంగాణ ఇవ్వలేదని తెలంగాణ ప్రజలు కొట్లాడి తెచ్చుకున్నారని అన్నారు, రాష్ట్ర జనాభాలో 54 శాతం ఉన్న బీసీలమ నోభావాలను దెబ్బతీసే విధంగా కాంగ్రెస్ వ్యవహరిస్తు అన్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలు, ఎన్నికలు, అధికారం ప్రజల సంక్షేమం కోసం, సామాజిక కోణంలో సమతుల్యత పాటించడానికి వినియోగించుకోవాలి తప్ప వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదన్న నిజాన్ని కాంగ్రెస్ నాయకులు గుర్తించడంలో విఫలమయ్యారని అన్నారు. కాంగ్రెస్లో ప్రసుతం అగ్రవర్ణాలకు చెందిన నాయకుల పెత్తందారి వ్యవస్థ కొనసాగుతుందని, రేవంత్ రెడ్డికి ప్రజా సమస్యలు,యువత భవిష్యత్తుపై సరైన అవగాహన లేదని, తెలంగాణ ప్రాంతంలో గత 70 సంవత్సరాల నుండి కాంగ్రెస్ 50 అసెంబ్లీ స్థానాలలో విజయం సాధించిన దాఖలాలు లేవని, అలాంటప్పుడు ఈ ఎన్నికలలో 50 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలుపొందడం ఎలా సాధ్యమవుతుందని అన్నారు. దేశంలోని 29 రాష్ట్రాలలో ఏ రాష్ట్రంలో ఇవ్వలేని 71 లక్షల మంది రైతులకు రైతు బంధు. 42 ల క్షల మందికి ఆసరా పెన్షన్లను తెలంగాణలోనే అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతందన్నారు. స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలో కడియం భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు సమావేశంలో మండల బీఆర్ఎస్ అధ్యకుడు వారాల రమేష్, మాజీ ఎంపిపిలు వై.కుమార్ గౌడ్, దాసరి అనిత, చీమలపాటి రవిందర్, తిప్పారపు రమ్య బాబురావు తదితరులు పాల్గొన్నారు

# ఎవరు ఎన్ని కుతంత్రాలు చేసిన వరంగల్ పశ్చిమ అభ్యర్థి నాయిని గెలుపు ఖాయం

## : చతిస్గడ్ ముఖ్యమంత్రి.. బుషేష్





హనంకొండ జిల్లా / పశ్చిమ నియోజకవర్గం / అక్షరం న్యూస్ :వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ.నాయిని రాజేందర్ రెడ్డి ప్రజాదీవెన యాత్ర ఈ రోజు 62 వ డివిజన్ సోమిడి నుండి ప్రారంభమై కాజీపేట చౌరస్తా వద్ద ముగుస్తుంది. అనంతరం కాజీపేట చౌరస్తాలో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతితిఉగా చత్తిష్గడ్ ముఖ్యమత్రి భుపేష్ భాగాల్, తీన్మార్ మల్లన్న హాజరైనారు.ఈ సందర్భంగా చత్తిష్గడ్ ముఖ్యమత్రి భుపేష్ భాగాల్ మాట్లాడుతూ నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసినాయి. తెలంగాణాలో ఈ నెల 30 న ఎన్నికలు జరగనున్నాయి.ఈ ఎన్నికల్లో కే.సి.ఆర్ కుటుంబం అభివృద్ధి కోసం వోటు వేస్తారా? మీ అభివృద్ధి కోసం ఓటు వేస్తారా ? ఆలోచించండి

తెలంగాణా కోసం వరంగల్ లో ఎన్నో ఉద్యమాలు చేసినం ఎన్నో ఆందోళనలు చేస్తే కాని తెలంగాణా రాష్ట్రము ఏర్పడలేదు తెలంగాణా మీ కోసమా కేసిఆర్ కోసమా? రెండు పర్యాయాలు బిఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి ప్రజల సొమ్మును దోచుకున్తున్నది.బడుగు బలహీన వర్గాలను, ఆదివాసిలను మోసం చేసింది కే.సి.రే.నిరుపేదలకు డబల్ బెడ్ రూమ్ రాలేదు ఉద్యోగాలు రాలేదు, 3 ఎకరాల భూమి రాలేదుపెద్ద నోట్లు రద్దు చేసి నల్ల ధనాన్ని రూపు మాపుతానని చెప్పిండు చేసాడా ?

నల్ల ధనాన్ని రూపు మాపి మీ ఖాతాల్లో 15 లక్షలు జమ చేస్తా అన్నాడు జమ చేసిం ?సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇసా అని అన్నాడు ఇచ్చాడ ?.ప్రజల నెత్తిన జి ఎస్ టి తో మధ్య తరగతి ప్రజల నడ్డి విస్రుచాడు మోడీ.ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోఆలు ఇస్తానని అన్నాడు ఇచ్చాడ.మోడీకి గ్యారంటి లేదు అయన గ్యారంటిలకు ఎలాంటి గ్యారంటీ లేదు

బిఆర్ఎస్ ప్రభుత్వం అమలుకు నోచుకోని ఎన్నో హామీలు ఇచ్చి వాటిని తుంగలో తొక్కింది.

తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ :- గెలుపు కోసం ఛత్తీస్ గడ్ ముఖ్యమంత్రి రావడం చాల సంతోషంబీకే.సి.ఆర్ ఇప్పుడు చేసిన సంక్షేమ పథకాలు భుపేష్ భాగెల్ గారుజ ఛత్తీస్ గడ్ లో ఎప్పుడో చేసిండు.గవర్నమెంట్ ఉద్యోలందరికి పోస్టల్ బ్యాలట్ అవకాశం కల్పించకుండా మోసం చేసాడు.ప్రబుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేస్తారని చెప్పి ఈ రోజు కేసిఆర్ ప్రభుత్వ ఉద్యోగులకు బ్యాలట్ లేకుండా కుట్ర చేసిండు.

వరంగల్ పశ్చిమలో ఏ ఒక్కరికి డబల్ బెడ్ రూమ్ రాలేదు, దళిత బందు రాలేదు, బిసి బందు రాలేదు మన వరంగల్ పశ్చిమకు ఏదైనా వచ్చింది అంటే ఆడి స్మశాన వాటికలు, వైన్స్ షాప్ లు బెల్ట్ షాప్ లు2016 జనవరి 10 న కేసిఆర్ వరంగల్ కు వచ్చి ఏమి చెప్పిండు ప్రపచాన్నే తలదన్నే విధంగా వరంగల్ ను ఏర్పాటు చేస్తామని అన్నారు చేసాడ ? వరంగల్ అభివృద్ధి జరగలేదు.కేసిఒర్ పథకాలు ఎలా ఉన్నాయంటే రైత్ భీమ అంటే ఏంటిది రైతు చనిపోతే ఐదు లక్షలు ఇస్తా అని అంటున్నాడు అంటే 5 లక్షల కోసం చనిపోవాల..రైతు చనిపోతే నువ్వు 5 లక్షలు ఇస్తానని అంటున్నావు నేను నీకు 10 లక్షలు ఇస్తాను నువ్వు చనిపోతవా. కే.సి.ఆర్ సోపతి పడితే వైన్స్ షాప్ లకు పోతాం, నాయిని రాజేందర్ రెడ్డి సోబతి పడితే అభివృద్ధి వైపు పొతంఈ రోజు తెలంగాణాలో కరంటు ఉన్నది అంటే ఆది ఛత్తీస్ గడ్ సిఎం పుణ్యమే కేసిఆర్ గుర్తు ఉంచుకో.ఈ సారి కే.సి.ఆర్ కు మల్లి ఓటేస్తే మీ జీవితాలు ఆగమవుతాయి కాబట్టి నాయిని రాజేందర్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని అన్నాడు. నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..బిఆర్ఎస్ ప్రభుత్వంలో బిసి లోన్స్, మైనారిటీ లోన్స్, ఎస్.లోన్స్ రాలేదు.500 మంది డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి ఐదు సంవత్సరాలు దాటుతున్న ఇంతవరకు ఒక్క ఇల్లు ఇవ్వని అసమార్ధ ఎం.ఎల్.ఏ వినయ్ భాస్కర్.తెలంగాణా ఏర్పడ్డాక 18 వేల మిగులు బడ్జెట్ తో ఉన్న తెలంగాణా రాష్ట్రంలో లక్షల కోట్ల అప్పులుగా మార్చాడు.అమలుకు నోచుకోని హామీలు ఇచ్చి ప్రజలను మభ్య పెట్టాడుగ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ ఎన్నికల్లో శంకుస్థాపనలు ఎన్నో చేసాడు. ఎన్నికలు అయిపోయాక వాటిని తుంగలో తొక్కాడు.ప్రాజెక్ట్ ల పేరిట లక్షల కోట్ల రూపయలు దోచుకున్నాడు. చత్తీస్ఘడ్ రాష్ట్రం దేశానికి ఆదర్శం ఈ రాష్ట్రాన్ని చూసి నేర్చుకోవాలివరంగల్ పశ్చిమ ఎం.ఎల్.ఏ. గా గెలిచినా వెంటనే 6 గ్యారంటీ స్కీం లను వెంటనే అమలు చేస్తాం.కాజీపేట పై ప్రత్యేక శ్రద్ధ చూపి కాజీపేట అభివృద్ధికి తోడ్పడుతాను.కాబట్టి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నాడు.ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తం రావు దాల్వి, వరంగల్ వెస్ట్ ఇంచార్జి సంజయ్ జాగీర్దార్, టిపిసిసి ఉపాధ్యక్షురాలు బి శోభా రాణి, అస్సాం ఎం.ఎల్.ఏ. రికుబుద్దిన్, డిసిసిబి మాజీ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, కార్పోరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్ యాదవ్, పోతుల శ్రీమాన్, సయ్యద్ విజయ శ్రీ రజాలి, సీనియర్ నాయకులు మహమ్మద్ అంకుష్, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్ అద్యక్షులు. యూత్ కాంగ్రెస్ మరియు ఎన్ ఎస్ నా య కులు తదితరులు పాల్గొన్నారు.

# దామేర మండలంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రచార జోరు





**హనుమకొండ జిల్లా / దామెర మండలం / పరకాల నియోజకవర్గం /అక్షరం న్యూస్**
దుర్గంపేట, సీతారాంపురం, ఊరుగొండ గ్రామాలలో జోరుగా కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రచారంరేవూరి ప్రకాశ్ రెడ్డి గారికి మద్దతుగా భారీగా తరలివచ్చిన జనంఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులుపుట్టబోయే బిడ్డకు కూడా లక్ష యాభై ఎనిమిది వేల అప్పు మిగిలిన ఘనత కేసిఆర్ దిప్రాజెక్టుల పేరిట వేల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నాడుమహిళలకు పావలా వడ్డీ రుణాలు ఇవ్వకుండా ఎగ్గొట్టారుకాంగ్రెస్ రాజ్యం వస్తుంది- అభివృద్ధి మార్గం తెరుచుకుంటుందిప్రచార యాత్రలో రేవూరి ప్రకాశ్ రెడ్డి జనం ప్రభంజనంలా కదిలారు. రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రచార యాత్రకు ప్రవాహంలా కదలివచ్చారు. దామెర మండలం దుర్గంపేట, సీతారాంపురం, ఊరుగొండ మీదుగా ప్రచారం సాగిన ప్రచారానికి విశేష స్పందన వచ్చింది. రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ..నీళ్లు, నిధులు, నియామకాలు అంటూ అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ పార్టీ తొమ్మిదిన్నరేళ్ల కాలంలో వెలగబెట్టిందేమీ లేదన్నాడు. బంగారు తెలంగాణ అని మాయమాటలు చెప్పి బూడిద తెలంగాణగా మార్చారని మండిపడ్డారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, దళిత బంధు, గిరిజన బంధు, నిరుద్యోగ భృతి వంటి హామీలు గాలికి కొట్టుకుపోయాయని ఆరోపించారు. గత హామీలకే దిక్కులేదు ఇది చాలదన్నట్లుగా ఇండ్ల నిర్మాణానికి రూ.3 లక్షలు అన్నారని, అంతకుముందు ఓసారి రూ.5 లక్షలు అంటూ మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణలో కోట్లాది రూపాయల ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసి అప్పుల కుప్పగా మార్చారన్నాడు. మహిళలకు ఇవ్వాల్సిన పావలా వడ్డీ రుణాలను కూడా ఎగ్గొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఇలాంటి మోసపూరిత బీఆర్ఎస్ సర్కారు అవసరమా అంటూ ప్రజలను అడిగాడు. కాళేశ్వరం, మేడిగడ్డ, సుందిళ్ల ప్రాజెక్టుల పేరుతో వేల కోట్ల ప్రజాధనాన్ని వృధా చేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. రాబోయేది కాంగ్రెస్ రాజ్యమే అని నిజమైన అభివృద్ధి సంక్షేమం హస్తం పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న బీఆర్ఎస్ పార్టీ

రాజన్న సిరిసిల్ల/గంభరావుపేట/నవంబర్-26(అక్షరం న్యూస్):
ముచ్చర్ల గ్రామం శాఖ అధ్యక్షులు కోల రాజు ఆధ్వర్యంలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గడప గడపకి బీఆర్ఎస్ పార్టీ అనే నినాదంతో ప్రచారాన్ని కొనసాగించారు.. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ ఇస్తున్నారని అన్నారు.పుట్టిన ప్రతి బిడ్డకి కేసిఆర్ కిట్ పథకం ద్వారా పిల్లలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని.ఇంటికి పెద్ద కొడుకు లాగా పెళ్ళైన ప్రతి ఆడపిల్లకి కల్యాణ లక్ష్మి లేదా షాదీ ముబారక్ ద్వారా రు.100116 రూపాయలు ఇస్తున్నామన్నారు.రైతుబంధు, రైతు బీమా, కేజీ టు పీజీ ఇలా ఎన్నో పథకాల ద్వారా ప్రజలకు,విద్యార్థులకు చేదోడువాదోడుగా ఉంటున్నామన్నారు.సిరిసిల్ల అభివృద్ధి ప్రదాత మంత్రి కేటీఆర్ కారు గుర్తుపై ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.అంతే కాకుండా నూతనంగా మేన్ పోస్టలు చూపిస్తూ వాటి గురించి వివరిస్తూ వార్డ్ లో ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రచారం చేయడం జరిగిందన్నారుఈ ప్రచారంలో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు రవీందర్ రెడ్డి, రమేష్,సోము భాస్కరు,బిక్షపతి,కిష్టయ్య,ఎల్లం, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## లిక్కర్ స్కామ్ లో కవిత జైలుకు వెళ్లడం ఖాయం

బీఆర్ఎస్తో బీజేపీకి అవగాహన ఉంటే కేసీఆర్ పై ఈటల ఎందుకు పోటీ చేస్తారు. - తోకల శ్రీనివాస్ రెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 26/ అక్షరం న్యూస్ :**
లిక్కర్ స్కామ్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జైలుకు వెళ్లడం ఖాయమని రాజేంద్రనగర్ బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో కవితకు అనుకూలంగా స్టే ఉన్నందున ఈడీ విచారణ పెండింగ్ లో పడిందన్నారు. న్యాయపరమైన ప్రక్రియ పూర్తైన వెంటనే విచారణ సంస్థలు చర్యలు తీసుకోవడం ఖాయమన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం తోకల శ్రీనివాస్ రెడ్డి నార్సింగి, గండిపేట, కోకాపేట ఏరియాల్లో సుడిగాలి ప్రచారం నిర్వహించారు. మై హోమ్ అవతార్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి మాజీ ఎంపీ, సీనియర్ నేత కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీలతో సుపరిపాలన సమగ్ర అభివృద్ధి కాదన్నారు. టాక్స్ పేయర్ల సొమ్మును ఉచితాల పేరుతో టాక్స్ పేయర్ల సొమ్మును ఇష్టారాజ్యంగా ఖర్చు చేస్తున్నారన్నారు. కులాలు, వర్గాల వారీగా సమాజాన్ని చీలుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య, వైద్య రంగాల్లో సమూల మార్పుల దిశగా మోదీ సర్కారు చర్యలు తీసుకుంటోందన్నారు. కమ్యూనిటీ స్కూళ్ల ఏర్పాటుతో తల్లిదండ్రులపై భారం తగ్గు తుందన్నారు. యువతరానికి బీజేపీలో పెద్ద పీట వేస్తున్నారని అన్నారు. యువకుడు, డైనమిక్ పర్సన్ అయిన తోకల శ్రీనివాస్ రెడ్డికి అండగా నిలిచి అసెంబ్లీకి పంపించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధిపై విజన్ ఉన్న తోకలను గెలిపిస్తే సమస్యలు త్వరగా పరిష్కారమవుతాయన్నారు. అనంతరం తోకల శ్రీనివాస్రెడ్డి మాట్లాడుతూ ప్రకాష్ గౌడ్ చేతగానితనం వల్లే రాజేంద్రనగర్ నియోజకవర్గంలో అనుకున్న స్థాయిలో అభివృద్ధి చెందలేకపోయిందన్నారు. అనంతరం అపార్టమెంట్ వాసులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలను తోకల శ్రీనివాస్రెడ్డికి వివరించారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ ఆదిత్య రెడ్డి, నార్సింగి మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు బిక్షపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ గెలుపుతోనే రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధి

- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి

పెబెల్ సిటీ అసోసియేషన్స్ ఆత్మీయ సమ్మేళనం



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 26/ అక్షరం న్యూస్ :**
భారతీయ జనతా పార్టీని ప్రజలు స్వచ్ఛందంగా ఆదరిస్తున్నారని రాజేంద్ర నగర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాజేంద్ర నగర్ డివిజన్ పరిధిలోని కాళీమందిర్ ఏరియాలో ఉన్న పెబెల్ సిటీ గ్రూప్ ఆఫ్ అపార్ట్మెంట్ లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో తోకల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ వాసులు శ్రీనివాస్ రెడ్డి కి సన్మానం చేశారు. అనంతరం తాము ఎదుర్కొంటున్న సమస్యలను శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. 24 గంటలు అందుబాటులో ఉండేలా అంబులెన్స్, పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్, మురుగునీటి శుద్ధి ప్లాంట్, సోలార్ కరెంట్ సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కమలం వికాసంతోనే రాజేంద్ర నగర్ నియోజకవర్గం పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్రెడ్డి మాట్లాడుతూ.. తన విజన్ ను పెబెల్ సిటీ గ్రూప్ ఆఫ్ అపార్ట్మెంట్ వాసులకు వివరించారు. 25 ఏళ్ల వయసులోనే తాను కార్పొరేటర్ గా ఎన్నికయ్యానని, 2 సార్లు వరుసగా గెలిచి తాను ప్రాతినిధ్యం వహిస్తున్న రాజేంద్ర నగర్ డివిజన్ ను రూ.103 కోట్ల తో అభివృద్ధి చేశానన్నారు. కేంద్రం లోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఇస్తుంటే కేసీఆర్ సర్కారు మాత్రం రాజేంద్ర నగర్ నియోజకవర్గానికి రూ.కోటీ 30 లక్షలు మాత్రమే ఇచ్చిందన్నారు. తనకు ఒక్క అవకాశచ్చి అసెంబ్లీకి పంపిస్తే ప్రజల సమస్యలను పరిష్కరించడానికి, నియోజకవర్గ అభివృద్ధి కి చిత్తశుద్ధితో క్రుషి చేస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం అపార్ట్మెంట్ వాసులను వ్యక్తిగతంగా కలిసి బీజేపీకి ఓటు వేయాలని కోరారు. తోకల శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తిపై పెబెల్ సిటీ గ్రూప్ ఆఫ్ అపార్ట్మెంట్ వాసులంతా సానుకూలంగా స్పందించారు. ఈసారి తాము బీజేపీకే ఓటు వేస్తామని తెలిపారు.

## కారు జోరు... జన హెూరు

- కేసీఆర్ తోనే రాష్ట్రంలో ప్రగతి పరుగులు
- మూడోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి
- అన్ని వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ధ్యేయం
- 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ
- బీఆర్ఎస్ పార్టీ మానకొండూరు నియోజకవర్గం అభ్యర్థి రసమయి బాలకిషన్



**కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్ 26 (అక్షరం న్యూస్)**
తిమ్మాపూర్ మండలంలోని మహాత్మానగర్, తిమ్మాపూర్ గ్రామాలలో రాష్ట్ర సాంస్కృతిక సారథి ఛైర్మన్ మరియు మానకొండూర్ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ విస్తృతంగా ఎన్నికల ప్రచారం కార్యక్రమాలలో పాల్గొన్నారు.గ్రామాలలో పెద్ద ఎత్తున ఆయనకి ప్రజలు బ్రహ్మారథం పట్టి పూలమాలతో, మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు.జై..రసమయన్న నినాదాలతో ప్రజలు హెూరెత్తిస్తూ హ్యాట్రిక్ ఎమ్మెల్యే మీరే అన్నా అంటూ ప్రచారంతో హెూరెత్తించారు.ఈ సందర్భంగా రసమయి బాలకిషన్ మాట్లాడుతూ కేసీఆర్ తోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని అన్నారు.కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరువ చేశానని తెలిపారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో తెలంగాణ ప్రజల దశ దిశ మారుతుందన్నారు. పథకాలు కావాలంటే బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో రావాలన్నారు.నవంబర్ 30వ తేదీన జరిగే అసెంబ్లీ



ఎన్నికలలో మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా, మీ బిడ్డగా ఆశీర్వదించి ఆదరించి గెలిపించాలని కోరారు.ప్రజలు ఆశీర్వదించి మంచి మెజారిటీతో గెలిపిస్తే గ్రామాల అభివృద్ధి ఎజెండగా సేవలందిస్తానని అన్నారు.అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న బీఆర్ఎస్ పాలనపై ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఎన్నికలలో గుణపాఠం చెప్పాలన్నారు.ఉద్యమించి సాధించుకున్న రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కేసీఆరే సీఎం కావాలని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హుజురాబాద్ యువత అభివృద్ధి బాధ్యత నాదే...

- ఉచిత విద్యుత్తు ఇచ్చింది కాంగ్రెస్సే...
- మోసపూరిత పార్టీల నాయకుల మాటలు నమ్మొద్దు
- పదేళ్లుగా చేయని అభివృద్ధి ఇప్పుడు చేస్తారా...
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్



**కరీంనగర్/హుజురాబాద్ /నవంబర్ 26(అక్షరం న్యూస్)**

హుజురాబాద్ నియోజకవర్గం లోని యువత అభివృద్ధి బాధ్యత నాదేనని, పోటీ పరీక్షలకు యువత సిద్ధమయ్యేందుకు స్టడీ సెంటర్లు, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని కొత్తపల్లి, శంకర్ రైస్ మిల్ ఏరియా, సూపర్ బజార్, డీసీఎంఎస్ కాంప్లెక్స్ లో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ గెలిస్తే మూడు గంటల విద్యుత్తు ఇస్తారంటూ వివిధ పార్టీల నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, 24 గంటల ఉచిత విద్యుత్తు ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రైతులెవ్వరు మోసపూరిత మాటలు నమ్మవద్దని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 24 గంటల ఉచిత విద్యుత్తు అందిస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన 100 రోజులకు హామీల అమలు చేస్తామని అన్నారు. టిఆర్ఎస్, బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయాలని అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని పక్క రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, అక్కడ 500 రూపాయలకే వ్యా సిలిండర్, కర్ణాటక రాష్ట్రంలో 62 లక్షల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని హామీలన్నీ అమలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను కాపీ చేసి పింఛన్లు పెంచేస్తామని టిఆర్ఎస్ ప్రభుత్వం చెప్తుందని, ఉన్న పింఛన్లు సమయానికి ఇవ్వడం లేదు కానీ కొత్త పింఛన్లు ఇస్తామని హామీ ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. పదేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రదాత, నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియమ్మ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని, ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు ఇచ్చిన మాట తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. వేయికోట్ల నిధులతో హుజురాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని మాటలు చెబుతున్నా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఎవరు ఆపారని అన్నారు. మండలానికో ఇంటర్నేషనల్ స్థాయి పాఠశాల ఏర్పాటు చేసి కార్పొరేట్ స్థాయి విద్యానందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. రెండు దశాబ్దాలుగా ప్రజలు ఈటెల రాజేందర్ ను గెలిపిస్తూ వస్తున్నారని, ఈ నియోజకవర్గ ప్రజలను కాదని గజ్వేల్లో పోటీ చేస్తున్నారని తెలిపారు. గజ్వేల్ కు వెళ్లి గజ్వేల్ ముద్దుబిడ్డనని, హుజురాబాద్ కు వచ్చి హుజురాబాద్ బిడ్డనని చెప్తున్నాడని అన్నారు. ఏడుసార్లు అవకాశం ఇచ్చినప్పటికీ ఈ నియోజకవర్గాన్ని ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఉప ఎన్నికల్లో గెలిచి మూడేళ్లు గడుస్తున్న హుజురాబాద్ కు చేయలేదని, కనీసం తన సొంత మండలమైన కమలాపూర్ మండలంలోని ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణాన్ని సైతం పూర్తి చేయలేని పరిస్థితిలో ఈటెల రాజేందర్ ఉన్నారని అన్నారు. బిజెపి, టిఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటేనని బిజెపికి ఓటు వేస్తే టిఆర్ఎస్ కు వేసినట్టేనని, టిఆర్ఎస్ కు వేస్తే బిజెపికి వేసినట్లేనని తెలిపారు. హుజురాబాద్ నియోజకవర్గం లో గెలిచేది కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. వ్యాపారులకు అండగా ఉంటూ వారి అభివృద్ధి తోపాటు హుజూరాబాద్ ను అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సొల్లు బాబు, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు యేముల పుష్పలత, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు ఎండి అప్సర్, నాయకులు ఖాలిక్ హుస్సేన్, తౌశిఫ్, అశ్వక్, బండ నవీన్, టేకుల శ్రవణ్, కొలుగురి సూర్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్పు రావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలి- కస్తూరి నరేందర్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 26/ అక్షరం న్యూస్ :**

మార్పు రావాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కస్తూరి నరేందర్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పరిధిలోని మణికొండ మున్సిపలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ప్రచార హోరు ఘనంగా కొనసాగింది. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కస్తూరి నరేందర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. మణికొండ మున్సిపల్ పరిధిలోని తిరుమల హిల్స్, సెక్రటేరియట్ కాలనీ, ఖిల్రాకానీల, వైఎస్ఆర్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఈ ప్రచార జోరు వైభవంగా కొనసాగింది. ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను ప్రజలకు వివరిస్తు చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా కస్తూరి నరేందర్ మాట్లాడుతూ పేదలకు ఏ కష్టం వచ్చిన తాను అందుబాటులో ఉంటారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి నెల మొదటి రోజున ప్రతి మహిళా ఖాతాలో 2500 రూపాయలు జమచేస్తామని తెలిపారు. గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు ఇస్తామని, ఇందిరమ్మ రాజ్యంలో 4 వేల పెన్షన్ ఇవ్వనున్నామన్నారు. ఇక ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్‌లకు ఇచ్చే లక్ష రూపాయలతో పాటు తులం బంగారం కూడా ఇస్తామని స్పష్టం చేశారు. ఇన్ని గ్యారెంటీలు ఇస్తున్న మాకు హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు. మార్పు కావాలంటే కాంగ్రెస్ రావాలంటూ సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రచారాన్ని ఉధృతం చేసిన సిపిఐ కూనంనేని సాంబశివరావు

### గెలుపుకై 16 వార్డులో గడపగడపకి ప్రచారం.





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అక్షరం న్యూస్/ నవంబర్ 26:**

కొత్తగూడెం న్యూ గొల్లగూడెంలోని గడపగడపకి ప్రచారంలో భాగంగా 16 వార్డులో కూనంనేని సాంబశివరావు గారు గెలుపుకై ప్రచారాన్ని ఉధృతం చేశారు బ్యాలెట్ లో సీరియల్ నెంబర్ 3 అని ఓటర్లకి తెలియపరుస్తూ కాంగ్రెస్ సిపిఐ టీజేఎస్ టిడిపి బలపరిచిన అభ్యర్థి కూనంనేని సాంబశివరావు గారికి ఓటు వేయాలని ఓటర్లనే ఆకర్షించే విధంగా భారీ ఎత్తున ర్యాలీ తీసి రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రతి ఒక్కరికి కూడా సంక్షేమ ఫలాలు అందుతాయని గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకి అందుతాయని ప్రతి ఇంటికి 6 గ్యారంటీల స్కీముని ప్రతి కుటుంబానికి అందుతాయని ఓటర్లకి తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించి గడప గడపకి తిరుగుతూ ప్రజలకి వివరిస్తున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో 124 బూత్ ఇంచార్జ్ పవన్ , కుమార్, సిపిఐ పార్టీ కార్యకర్తలు చంటి. వాసవి, శైలజ, మానస. ఉస్మాన్, ప్రసాద్ ,కీర్తన, బిలాల్ మరియు 16 వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిరిసిల్ల పట్టణం 39వ వార్డులో దూసుకెళుతున్న "కారు"



**రాజన్న సిరిసిల్ల/ సిరిసిల్ల అర్బన్/ నవంబర్ 26 (అక్షరం న్యూస్):**

సిరిసిల్ల పట్టణం 39 వ వార్డులో స్థానిక కౌన్సిలర్ ఆకుల కృష్ణ (చిన్న) ఆధ్వర్యంలో ఇంటింటికి గడపగడపకు తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఓటరును కలుస్తూ బిఆర్ఎస్ పార్టీ కెసిఆర్ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, ఆసరా పింఛన్, రైతుబంధు, వితంతు పింఛన్, సిఎంఆర్ రిలీఫ్ ఫండ్, దళిత బంధు, బీసీ బందు మొదలగు అనేక అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కాబోయే కేటీఆర్ ముఖ్యమంత్రి అని మన సిరిసిల్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో ఎంతో అభివృద్ధి చేస్తాడని కావున కేటీఆర్ కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కౌన్సిలర్ ఆకుల కృష్ణ తో పాటు 39 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏనుగుల ఎల్లయ్య, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్ రావుకు పుష్పగుచ్ఛం అందజేసిన ప్రధాన కార్యదర్శి రాఘవేందర్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 26/ అక్షరం న్యూస్ :**

మణికొండ మున్సిపాలిటీ పరిధిలో జరిగిన ప్రజా ఆశీర్వాదం సభ ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి హరీష్ రావు కు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాఘవేందర్

## తెలంగాణ గడ్డ బీఆర్ఎస్ కావాల్నా...ఢిల్లీలో పుట్టిన జాతీయ పార్టీలు కావాల్నా... చల్లా

ల్యాండ్ పూలింగ్ అని అసత్య ప్రచారం చేస్తున్న కాంగ్రెస్,బిజెపి పార్టీల మాటలు నమ్మొద్దు.



**వరంగల్ జిల్లా /గీసుకొండ మండలం /పరకాల నియోజకవర్గం / అక్షర న్యూస్ :**

తెలంగాణ గడ్డ మీద పుట్టిన బీఆర్ఎస్ కావాల్నా? ఢిల్లీలో పుట్టిన జాతీయ పార్టీలు కావాల్నా కేసీఆర్‌ను శాసించేది, బీఆర్ఎస్ పార్టీని నడిపేది తెలంగాణ ప్రజలేనని పరకాల బి.ఆర్.ఎస్.అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఆదివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ పరిధిలోని ధర్మారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించాడు.ప్రచారానికి విచ్చేసిన చల్లా ధర్మారెడ్డి కి గ్రామ ప్రజలు,ఆడపడుచులు,పార్టీ శ్రేణులు డప్పు చప్పుల్లతో,మంగళ హారతులతో,కుంకుమ తిలకాలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే తెలంగాణ అభివృద్ధి మళ్లీ పదేండ్లు వెనక్కిపోతుందని అన్నాడు. కరెంటు ఉండదు, రైతుబంధు రాదు, పల్లెల్లో కరువు తాండవిస్తుంది అని చెప్పాడు. ప్రజలంతా జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయాలని సూచించాడు.

కాంగ్రెస్, బీజేపీ ఝూటా మాటలు నమ్మవద్దని, ఆ పార్టీలకు ఢిల్లీ హైకమాండ్ అయితే కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలే హైకమాండ్ అని స్పష్టం చేశాడు. 'కాంగ్రెస్‌లో ఓడినోడు నేనే సీఎం అంటడు. గెలిచినోడు నేనే సీఎం అంటడు. ఇలాంటి కాంగ్రెస్ చేతికి రాష్ట్రాన్ని అప్పగించి ఆగం చేసుకోవద్దని సూచించాడు. కాంగ్రెసోళ్లు కర్ణాటకలో ఐదు గ్యారెంటీలు అని చెప్పి అక్కడి ప్రజలను మోసం చేశాడు. వాళ్లను నమ్మితే మోసపోతం, పాపమంటే గోస పడ్తం. కరెంట్ కావాలా కాంగ్రెస్ కావాల్నా ఆలోచించాలి.

కుట్రలు, కుతంత్రాలు, మోసాలకు కేరాఫ్ అడ్రస్ లాంటి కాంగ్రెస్.. సోషల్ మీడియాలో బోగస్ ప్రచారం చేస్తూ అధికారంలోకి వచ్చేందుకు అడ్డదార్లు తొక్కుతున్నదని ఆరోపించారు.నాటి, నేటి పరిస్థితులను బేరీజు వేసుకోవాలని, కండ్ల ముందున్న అభివృద్ధిని చూసి సీఎం కేసీఆర్‌ను హ్యాట్రిక్ సీఎం చేయాలని విజ్ఞప్తి చేశాడు. ఈ కార్యక్రమంలోప్రజాప్రతినిధులు,బి.ఆర్.ఎస్.నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగ రక్షణ నిజమైన దేశభక్తి

### రాజ్యాంగ దినోత్సవ సదస్సు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అక్షరం న్యూస్/ నవంబర్ 26:**

భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడమే నిజమైన దేశభక్తి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం స్థానిక బస్టాండ్ సమీపంలో గల ప్రకృతి ఆశ్రమంలో బాంసెఫ్, జన విజ్ఞాన వేదిక, బహుజన విజ్ఞాన వేదికల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 'రాజ్యాంగ దినోత్సవ' సదస్సులో ఆయా సంస్థల ప్రతినిధులు పాల్గొన మాట్లాడారు. యావత్ భారత ప్రజల పవిత్ర గ్రంథమైన భారతదేశ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడమే ప్రతి భారతీయుని ప్రాథమిక బాధ్యత అని వారు పేర్కొన్నారు. ఈ మార్గంలో ఎదురయ్యే దుష్టశక్తులను ఎదుర్కోవడమే దేశ సేవ అని, ఇంతకంటే వేరే మార్గమే లేదని వారు తెలిపారు. 1947లో బ్రిటిష్ వారు నుండి మన భూభాగానికి మాత్రమే స్వాతంత్రం వచ్చిందని అన్నారు. అనంతరం రాజ్యాంగ కమిటీ నేతృత్వంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రెండు సంవత్సరాల, 11 నెలల, 18 రోజులపాటు రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. జనవరి 26 న రాజ్యాంగం అమలై, మనకు స్వాతంత్రం వచ్చిందన్నారు. ఈ మధ్యకాలంలో నవంబర్ 26 రాజ్యాంగాన్ని రచించి, అప్పటి రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్, ప్రధాని నెహ్రూ పటేల్ , ఇతర మంత్రివర్గ సభకు బాబాసాహెబ్ రాజ్యాంగాన్ని సమర్పించి, ఆమోదించిన రోజు అని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం 2015 నవంబర్ 19న ఆమోదం తెలిపిన దాని ప్రకారం, రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్నారని తెలిపారు. అందుకే ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని చదవాలని, చదివిన దాన్ని అర్థం చేసుకోవాలని, దానిలో ఉన్న చట్టాలను అవగాహన చేసుకోవాలని.. తద్వారా దేశభక్తిని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు డా.భక్తుల కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో జిల్లా కోర్టు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్సు కౌన్సిల్ వి.పురుషోత్తమ రావు, సింగరేణి జీఎం ఎస్. వెంకటేశ్వర్లు, ఏజీఎం గోనె శ్రీకాంత్, జన విజ్ఞాన వేదిక, బాంసెప్ జిల్లా కేడర్ జేబీ శౌరి, మారపాక రమేష్, సుగుణ రావు, మొక్కల రాజశేఖర్, డా.ఏ. వెంకట్, బిక్కులాల్, మల్లయ్య, పిచ్చయ్య, సురేష్, అరుణ్, ఎస్.కె నబీ సాహెబ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.తొలుత డా.బాబాసాహెబ్ అంబెడ్కర్ ఘనంగా నివాళులర్పించారు, రాజ్యాంగ పీఠికను చదువుతూ ప్రమాణం చేశారు.


## న్యాయ సేవలకు గుర్తింపుగ రవీంద్రభారతిలో న్యాయవాది "రాజమల్లు " కు సన్మానం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ అక్షరం న్యూస్/ నవబర్ 26:**

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగ ఆదివారం మెగా సిటీ, నవ కళా వేదిక, మదర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రంలోని న్యాయవాదులకు రవీంద్రభారతి కళావేదికలో హైకోర్టు న్యాయమూర్తి సూరిపల్లి నంద చే "న్యాయ శ్రీ అవార్డ్స్ 2023 అందజేశారు. అందులో భాగంగ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులలో న్యాయవాదిగ సేవానందిస్తున్న మెండు రాజమల్లు కు జస్టిస్ ఎస్.నందా చేతులమీదుగా న్యాయ "న్యాయ సేవ -2023" అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డా. బి.ఆర్. అంబేద్కర్ మనవడు భీమ్రావు యశ్వంత్ అంబేద్కర్, డి.ఎల్. పాండే రాపోలు భాస్కర్, జల్లా మధుసూదన్, కార్యక్రమ నిర్వాహకులు అంకెనపల్లి మల్లికార్జునరావు, రాఘవ, సాయినాథ్, ఆర్ సాయికుమార్ లుపాల్గొన్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 32 మంది న్యాయవాదులకు న్యాయవాదులను సత్కరించి జ్ఞాపకాలను అందజేయడం జరిగింది. గతంలో మెండు రాజమల్లు కు 77వ రిపబ్లిక్ డే సందర్భంగ తెలంగాణ ప్రభుత్వం చే "ఉత్తమ లీగల్ రిపోర్టర్" అవార్డు పొందడం పాఠకులకు విధితమే.

## బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదు



**రాజన్న సిరిసిల్ల జిల్లా /ఎల్లారెడ్డిపేట /అక్షరం న్యూస్ /నవంబర్: 26**

బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదని బీఆర్ఎస్ నాయకులు పద్ధతి మార్చుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖండించారు.ఆదివారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య మీడియాతో మాట్లాడుతూ తమ నాయకునికి బెదిరింపుల పట్ల కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండించారు.గత వారం రోజుల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు ప్రలోభాలు పెడుతూ బెదిరింపులకు గురి చేస్తూ కండువాలు కప్పడం జరుగుతుందని ఆరోపించారు.ఇది ముమ్మాటికి ప్రజాస్వామ్యానికి విరుద్ధమని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి నీ ఫోన్లో బెదిరించడం అవివేకమైన చర్యగా అభివర్ణించారు.జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య తన పద్ధతి మార్చుకోవాలని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి, షేక్ గౌస్ పాల్గొన్నారు.

## 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం

### బి సతీష్ కుమార్ కు మద్దతుగా చిన్నమ్మ ప్రచారం



**కోహెడ/సిద్దిపేట,నవంబర్ 26(అక్షరం న్యూస్)**

60 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పదేళ్ల భారాసా ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గమనించాలని హుస్నాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల సతీష్ కుమార్ చిన్నమ్మ ప్రముఖ వైద్యురాలు రమాదేవి అన్నారు. ఆదివారం ఎంపీపీ కీర్తి సురేష్, జడ్పిటిసి సభ్యురాలు శ్యామల మధుసూదన్ రావు తో కలిసి కోహెడ మండలం శనిగరం,తంగళ్ళపల్లి గ్రామాలలో సతీష్ కుమార్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలు ఎన్నికలప్పుడే ప్రతిపక్షాలకు గుర్తొస్తాయన్నారు. ప్రతిపక్షాలు ఎన్నికల్లో గెలవడానికి నానా తంటాలు పడుతున్నారని తెలిపారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో గత రెండు పర్యాయాలు జరిగిన అభివృద్ధిని స్థానిక ప్రజలకు వివరించారు. ప్రతి గ్రామంలో మూల మూలన సిసిదారులను నిర్మించిన ఘనత భరోసా ప్రభుత్వానికే చెందుతుందన్నార. మునుపెన్నడు లేని విధంగా గ్రామాల్లో పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, శిథిలావస్థలకు చేరిన భవనాల స్థలాల్లో నూతన గ్రామపంచాయతీలను నిర్మించిన ఘనత భారాస ప్రభుత్వానికి చెల్లుతుందన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మూడోసారి సతీష్ అన్నని గెలిపించి మరింత అభివృద్ధి దిశగా హుస్నాబాద్ ను తీసుకెళ్దాం అని స్థానిక ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తిప్పారపు జ్యోతి శ్రీకాంత్, సర్పంచులు కర్ర జయశ్రీ రవీందర్,పాము నాగేశ్వరి శ్రీకాంత్, ఎంపీటీసీ లు కొంపల్లి స్వప్న శశిధర్,బి ఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోడెం వీరయ్య విజయలక్ష్యంతో భద్రాచలం కాంగ్రెస్ ప్రచార హోరు

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 26/ అక్షరం న్యూస్ :**

పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈవీఎం ఎన్నికల నమూనాతో ఈ సందర్భంగా ఓటర్లకు అవగాహన కల్పించారు. భద్రాచలం పట్టణంలోని జగదీష్ కాలనీ, లంబాడీ కాలనీ లలో ఛతిస్ ఘడ్ రాష్ట్ర మంత్రివర్యులు కోవాసి లక్మా, కాంగ్రెస్ నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ అన్ని వార్డుల్లో విస్తృత ప్రచారం చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టో గురించి ఓటర్లకు వివరించారు. కరపత్రాలను పంచిపెట్టారు. ప్రచారం 2 రోజులే మిగిలిన కారణం గా ఆదివారం ఉదయం నుండే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంటిటికీ వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థి పోదేం వీరయ్య కు చేతి గుర్తుపై ఓటేయ్యాలని విజ్ఞప్తి చేసారు. పెద్ద పెద్ద కాంగ్రెస్ జెండాలతో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు సైతం ప్రచారంలో పాల్గొన్నారు. మేనిఫెస్టో లోని ఆరు గ్యారంటీ లను,అవి ఏ రకంగా ఉపయోగ పడతాయో వివరిస్తూ ప్రచారంసాగింది. నాయకులు బాలస్వామి లక్ష్మీనారాయణ తెలుగుదేశం నాయకులు షేక్ అజీమ్, కొడాలి శ్రీనివాస్, కుంచాల రాజారాం, మరికొంత మంది పట్టణం లోని గొల్ల బజారు, మార్కెట్ సెంటర్ లలో ప్రతి ఇంటికి తిరిగి ఓటర్లను చేతి గుర్తుకు వెయ్యవసిందిగా కోరారు.టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ గాలివీస్తోందని, కాంగ్రెస్ గెలుపు తధ్యమని బిఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీపై భద్రాచలం ప్రజలు విశ్వాసంతో ఉన్నారని భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు దాదాపు ఖరారు అయిపోయిందని ఆయన చెప్పారు. మేనిఫెస్టో అమలు ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ఊరట కలుగుతుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో భద్రాచలం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సరెళ్ల నరేష్,కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షులు చింతిరేల రవికుమార్, భోగాల శ్రీనివాస్ రెడ్డి, బలుసు సతీష్, అడబాల వెంకటేశ్వరరావు, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడారి ప్రదీప్, సరెళ్ల వెంకటేష్, సుధీర్, వరుణ్, మహిళా కార్యకర్తలు వసంతాల రాజేశ్వరి, సరిత, జగ్గా కుమారి, తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాస్,ఎస్.కె అజీమ్, కుంచాల రాజారాం, వసంతాల కళ్యాణి, రాసమళ్ళ రాము, జి.లక్ష్మణ్, సోంపాక నీరజ,పూదోట ప్రకాష్ రావు, తుమ్మల రాణి,అన్నం వెంకటేశ్వర రెడ్డి, రామకృష్ణ, సూదుల వీరస్వామి,రమాదేవి తదితరులు పాల్గొన్నారు



## చొప్పదండి లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

- అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం
- పాల్గొన్న అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పెద్దెల్లి శ్రీనివాస్



చొప్పదండి/ కరీంనగర్,నవంబర్ 26 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలోని స్థానిక డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 74వ భారత రాజ్యాంగ దినోత్సవాన్నిఘనంగా నిర్వహించారు.ఇట్టి సందర్భాన్ని ఉద్దేశించి అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ

1949 నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమోదం ముద్రపడిన రాజ్యాంగ దినోత్సవం నిర్వహించలేదని , భారత ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి 125 జయంతి సందర్భంగా 2015 నవంబర్ 19న విడుదల చేసిన గెజిట్ తో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అధికారికంగా రాజ్యాంగ దినోత్సవాన్ని ప్రతి ఏటా నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవంగా నిర్వహిస్తున్నారని అన్నారు.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చింది 1947 ఆగస్టు 15న, మన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించేందుకు పలువురు విద్యావేత్తలు,న్యాయ నిపుణులు, వివిధ రంగాల ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను ఏర్పాటు చేశారుని అన్నారు.

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడం అంటే అంత సులువు కాదు అందుకే రెండేళ్ల 11 నెలల 18 రోజులు పట్టింది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని డ్రాఫ్ట్ కమిటీ ఆధ్వర్యంలో 448 ఆర్టికల్స్, 12 షెడ్యూల్స్, 25 భాగాలు గా రాజ్యాంగమును రూపొందించబడిందని,భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది 1950 జనవరి 26న అని అందరికీ తెలుసు అందుకే ఆ రోజున గణతంత్ర దినోత్సవం జరుపుకుంటారు అయితే ఆ రాజ్యాంగానికి ఆమోద ముద్ర 1949 నవంబర్ 26న పడింది. రాజ్యాంగ దినోత్సవాన్ని సంవిధాన్ దివాస్ అని కూడా పిలుస్తారని,యావత్ భారత దేశ ప్రజల పవిత్ర గ్రంథం అయిన భారత దేశ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడమే ప్రతి భారతీయుడు యొక్క ప్రాథమిక బాధ్యత ఈ మార్గంలో ఎదురయ్యే దుష్టశక్తులను ఎదుర్కోవడమే దేశసేవ ఇంతకంటే వేరే మార్గమే లేదు అని రాజ్యాంగ విశిష్ట గురించి తెలియజేయడం జరిగిందని శ్రీనివాస్ అన్నారు.

కార్యక్రమంలో గంగయ్య,సుధాకర్,జహీర్, నారాయణ,రాజు,నరేందర్, శంకరయ్య, చంద్రశేఖర్,హరీష్, అనిల్,రమేష్, కిరణ్, సందీప్,అనిల్, వంశీ నాగరాజు, చందు,సాగర్, కళ్యాణ్, నరేష్ రావణ్, ప్రేమ్, సాయి,రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మాయమాటలు నమ్మొద్దు

- కారు జోరు సతీష్ గెలుపు ఖరారు
- సతీష్ కుమార్ అల్లుడు డా.అనురాగ్



అక్కన్నపేట/సిద్దిపేట నవంబర్ 27 (అక్షరం న్యూస్)

మండలంలోని గౌరవెల్లి గ్రామంలో సతీష్ కుమార్ అల్లుడు డా.అనురాగ్ ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ సతీష్ కుమార్ కు ఓటు వేయాలని ప్రచారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..గౌరవెల్లి ప్రాజెక్టుతో గౌరవెల్లి గ్రామం అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు. రైతుబంధు, రైతు బీమా, బీసీ బందు, ఆసరా పెన్షన్లు ఇచ్చిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికి దక్కుతుందని తెలియజేశారు. కాంగ్రెస్ వాళ్ళ కల్లబొల్లి మాటలు నమ్మవద్దని రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని, సతీష్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. నేషనల్ లేబర్ కోపరేటివ్ డైరెక్టర్ దండగుల రాజ్యలక్ష్మి, జెడ్పిటిసి భూక్యమంగా, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాసర్ల అశోక్ బాబు, బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు పరశురాం, అక్కన్నపేట విద్యార్థి విభాగం అధ్యక్షుడు పుల్లూరి శ్యామ్, యూత్ అధ్యక్షులు సంపత్, గౌరవెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బైరగోని శ్రీనివాస్, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు మజ్జిగ మధు, రామస్వామి, పెద్ది సంపత్,జంగపల్లి రవి, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజలు మర్చాలనుకుంటున్నారు

- కాంగ్రెస్ గెలవాలి...ప్రభుత్వం మారాలి
- హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్



అక్కన్నపేట/సిద్దిపేట,నవంబర్ 26(అక్షరం న్యూస్)

ప్రజలు ప్రభుత్వం పై విశ్వాసం కోల్పోయారని, అందుకే కాంగ్రెస్ పార్టీ గెలవాలి ప్రభుత్వం మారాలని అనుకుంటున్నారని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. అక్కన్నపేట మండలంలోని చౌటపల్లి, అంతకపేట, గుబ్బడి, గొల్ల కుంట, కేశనాయక్ తండ, అక్కన్నపేట గ్రామాల్లో ఉన్న ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలన్నీ పక్కనపెట్టి ప్రజల్ని మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మార్చాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ప్రజలకు బిఆర్ఎస్ పై పూర్తిగా విశ్వాసం పోయిందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వస్తేనే పేదలకు బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆశిస్తున్నారని అన్నారు. దళితులకు మూడెకరాల భూమి, డబల్ బెడ్ రూమ్, బీసీ బందు దళిత బంధు, మైనార్టీ బందు వంటి పథకాలు ఇస్తామని ప్రజల్ని బిఆర్ఎస్ మోసం చేసిందని అన్నారు. రైతు బంధు నగదు విడుదల కోసం అనుమతి తీసుకున్న ప్రభుత్వం బిసి బంధు, దళిత బంధు, మైనార్టీ బంధు, గిరిజన బంధు లకు కూడా అనుమతి తీసుకోవాలి అని అన్నారు. గృహ లక్ష్మి పథకం కోసం పేదవాళ్ళు వందల రూపాయలు వెచ్చించి ఎదిరి చూశారని, పేద వాళ్ళ కోసం గృహ లక్ష్మి పథకం కోసం కూడా అనుమతి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో గెలిచే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి తనను గెలిపించాలని పొన్నం కోరారు. ప్రచార కార్యక్రమంలో అక్కన్నపేట మండల అధ్యక్షులు జంగపల్లి ఐలయ్య, సీపీఐ జిల్లా పార్టీ కార్యదర్శి మంద పవన్, తో పాటుగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సీపీఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## నియోజకవర్గాన్ని అవినీతిమయం చేసిన తెరాసను బొంద పెడదాం

- కూనంనేని వెంటే కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు సిపిఐ జిల్లా కార్యదర్శి :ఎస్. కే. సాబీర్ పాషా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ నవంబర్.26/అక్షరం న్యూస్: ప్రజల మధ్యవుంటూ ప్రజా సేవకుడిగా అనునిత్యం అందుబాటులో ఉంటున్న కూనంనేని సాంబశివరావు వెంటే కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు నడిచేందుకు సిద్ధమవుతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కాంగ్రెస్, సీపీఎం, టిడిపి, టిజెఎస్, ప్రజాపంథా పార్టీలు బలపరుస్తున్న సిపిఐ కొత్తగూడెం నియోజకవర్గ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు విజయాన్ని కాంక్షిస్తూ శనివారం కొత్తగూడెం పట్టణంలోని 28, 29, 30 వార్డుల పరిధిలోని దుర్గన్ బస్తీ, నెహ్రూబస్తిలలో స్ట్రీట్ ర్యాలీ నిర్వహించిన అనంతరం శేషగిరిభవన్ ఆవరణలో జరిగిన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడారు. కూనంనేని రోజురోజుకి ప్రజా మద్దతు పెరుగుతోందని, ప్రజల మనిషిగా వుండే కూనంనేనిని చట్టసభకు పంపేందుకు జనం నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఎవరెన్ని కుయుక్తులు పన్నినా కూనంనేని గెలుపును ఆపలేరని స్పష్టం చేశారు. దుంపల రాజేష్, మాజీ కౌన్సిలర్ దుంపల అనురాధ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సుమన్, సరోజన, శ్రీనివాస్, రాబర్ట్, రాము, రూప, కళ్యాణి, మహారాణి, సరోజ తదితరులతోపాటు మైనార్టీ నాయకులు నయీమ్ ఖురేషి, సలిగంటి శ్రీనివాస్, లలీసింగ్, జహీర్, యాకూబ్ పాషా, బడే బచ్చ, రియాజ్, ముక్తియార్‌లి తదితరులు పాల్గొన్నారు.



## తాగుబోతుల తెలంగాణగా మార్చారు

- బెల్ట్ షాపులను రద్దు చేస్తాం
- బిజెపికి ఒక్క అవకాశం ఇవ్వండి
- బీ.సి. నాయకుడే సీఎం
- ఎస్సీ వర్గీకరణ పై మోడీ కీలక నిర్ణయం
- హుస్నాబాద్ అసెంబ్లీ బిజెపి అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి

కోహెడ/సిద్దిపేట,నవంబర్ 26(అక్షరం న్యూస్) తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ గల్లకో బెల్టుషాపులు ఏర్పాటు చేసి తాగుబోతుల తెలంగాణగా మార్చారని భారతీయ జనతా పార్టీ హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి దుయ్యబట్టారు. కోహెడ మండల కేంద్రంలో ఆయన రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ బీజేపీని ఆశ్వీరదిస్తే.. ప్రధానమంత్రి మోదీ సహకారంతో కేంద్ర ప్రభుత్వ అండతో రాష్ట్రాన్ని గొప్పగా అభివృద్ధి చేసి చూపుతామన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్ బెల్టుషాపులు ఏర్పాటు చేసి తాగుబోతుల తెలంగాణ మార్చారని దుయ్యబట్టారు. ఫలితంగా ఎన్నో కుటుంబాలు నాశనమవుతున్నాయని, చాలామంది అనారోగ్యం బారినపడి ఆస్పత్రుల పాలవుతున్నారని, భర్తను బతికించుకునేందుకు ఇల్లు, భూములు, పుస్తెలతాడు అమ్ముకునే పరిస్థితి దాపురించిందన్నారు. పుస్తెలతాడు కట్టడానికి కేసీఆర్ ఇచ్చే డబ్బు రూ. 2,500 కోట్లయితే.. కొంపలు కొల్లేరు చేసి మన దగ్గర తీసుకుంటున్న డబ్బు రూ.45 వేల కోట్లకు చేరిందన్నారు. కేసీఆర్‌ది కుటుంబ పాలనైతే.. బీజేపీ, మోదీ 140 కోట్ల ప్రజలే నా కుటుంబమని చెప్పుకొంటారని, బీజేపీలో సీఎం, మంత్రులు ఎవరి భార్య, కొడుకులకు టికెట్లు ఇచ్చే సంస్కృతి లేదన్నారు. పదవులు పైసలు ఇచ్చి అంగట్లో కొనుకునే సరుకు కాదని, ప్రజలు ఓట్లు వేస్తే వచ్చేది ఎమ్మెల్యే పదవి అన్నారు. ఈ పదవి దోపిడీదారులు, దౌర్జన్యకారులకు ఇవ్వాలో.. ప్రజల కోసం పాటుపడే బీజేపీకి ఇవ్వాలో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన నెల రోజుల్లోనే నియోజకవర్గంలోని అన్ని బెల్ట్ షాపులను రద్దు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణపై ప్రధాని మోదీ కీలక నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ పై కమిటీ ఏర్పాటుకు కేబినెట్ సెక్రటరీ ఉన్నతాధికారులకు మోడీ ఆదేశాలు జారీ చేసారు. బిజెపి అధికారంలోకి వస్తే బీసీ నాయకుడినే ముఖ్యమంత్రి చేస్తామని ప్రధాని మోడీ ప్రకటించారని ఆయన తెలిపారు. బిజెపి సర్కార్ తోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని ఆయన చెప్పారు. బొమ్మ వెంకన్న తనయుడిగా మీ ముందుకు బిజెపి పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా వచ్చానని ఈ ప్రాంత బిడ్డగా మీరు నాకు అవకాశం కల్పిస్తే హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బండ జగన్ యాదవ్, గుగ్గిళ్ళ శ్రీనివాస్, వార్డు సభ్యుడు బొమ్మగాని శివకుమార్ గౌడ్, బిజెపి నాయకులు చేను తిరుపతి, ఖమ్మం రమేష్, పిల్లి నర్సయ్య, ఆయా గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన సాంబయ్యపల్లి సర్పంచ్



చొప్పదండి/ కరీంనగర్,నవంబర్ 26 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలానికి చెందిన.సాంబయ్య పల్లె సర్పంచ్ కొత్తపెల్లి రామకృష్ణ కాట్నాపెల్లి, సాంబయ్య పల్లె, గ్రామానికి చెందిన తిరుపతి,యాదవ కుల సంఘ అధ్యక్షుడు సంధవేణి తిరుపతి లు మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ కండువా కాపీ వారిని పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో కాట్నపల్లి ఎంపిటిసి కట్టకోల తార, లక్ష్మణ్ చొప్పదండి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సంబోజి సునీల్ పాల్గొన్నారు.

## గెలిపించడం మీ చేతిలో.. అభివృద్ధి నా చేతిలో..

**ఇండిపెండెంట్ అభ్యర్థి సురేష్ యాదవ్**



వరంగల్, నర్సంపేట, అక్షరం న్యూస్:

నర్సంపేట నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన సురేష్ యాదవ్. నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి తిరుగుతూ అహర్నిశలు కష్టపడుతూ ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రతి ఒక్క గ్రామానికి ప్రచారానికి వెళ్తూ ప్రజల వెన్నంటే ఉంటున్నాడు నియోజకవర్గంలోని ఆదివారం రోజు అమీనాబాద్, జల్లి పాపాయిపేట, గ్రామాలలో గడప గడపకు ప్రచారం చేశారు. అనంతరం ప్రజలతో ఆయన మాట్లాడుతూ.. గెలిపించడం మీ చేతిలో ఉంటే అభివృద్ధి చేసి చూపెట్టడం నా చేతిలో ఉందని అన్నారు. అలాగే మీ అమూల్యమైన ఓటు లబ్బర్ స్టాంపు గుర్తుకు వేసి నన్ను గెలిపిస్తే ఎవరు చేయని అభివృద్ధి చేసి చూపిస్తా అన్నారు. ప్రజల సైనికుడిలా ముందుండి నియోజకవర్గంలో ఉన్న ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చిన క్షణంలో స్పందించి మీ సమస్య తీర్చడానికి మీ ముందుంటానని చెప్పారు.మన నియోజకవర్గంలో తను చేయబోతున్న అభివృద్ధి పథకాలను గురించి ప్రజలకి వివరించారు. నర్సంపేట నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన నన్ను లబ్బర్ స్టాంప్ గుర్తుకు ఓటు వేసి బంపర్ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రజల సపోర్ట్ నాకు ఉంటే నా గెలుపు సాధ్యమని అన్నారు. నా కష్టాన్ని గుర్తించి ప్రజలు నాకు ఓటేసి గెలిపించినట్లయితే అభివృద్ధి చేసి చూపిస్తానని మాట ఇచ్చారు. ప్రజల ఆశీర్వాదం నాపై ఉంటే అహర్నిశలు కష్టపడి ప్రజల కోసం పనిచేస్తానన్నారు.

## దర్జాగా బెల్ట్ షాపుల దందా..

- ఎన్నికల కోడ్ కు తూట్లు..
- విచ్చలవిడిగా మద్యం సరఫరా..
- వైన్ షాపులో నుంచి బెల్ట్ షాపులకు మద్యం ఎలా వస్తుంది..?
- సిండికేట్ దందా ఇంకా కొనసాగుతుందా.?
- బెల్ట్ షాపులలో చాపకింద నీరుల పారుతున్న మద్యం దందా.!
- ఇంత జరుగుతున్న సంబంధిత అధికారుల చర్యలు శూన్యం..




వరంగల్, నెక్కొండ, అక్షరం న్యూస్:

నెక్కొండ మండలంలోని పలు గ్రామాలలో దర్జాగా బెల్ట్ షాపుల దందా కొనసాగుతుంది. ఎన్నికల కోడ్ కు తూట్లు పొడుస్తూ బెల్ట్ షాప్ లలో మద్యం సరఫరా విచ్చలవిడిగా అమ్ముతున్నారు. ఒకపక్క ఎన్నికల కోడ్ అధికారులు చెప్తూనే ఉన్న మరోపక్క బెల్ట్ షాప్ యజమానులు మాత్రం మాకు ఏమీ తెలియదు అన్నట్లు వ్యవహరిస్తూనే ఉన్నారు. ఎమ్మార్పీ ధరలకు మద్యం తెచ్చి ఒక్క బాటిల్ పై 50– 100 రూపాయల అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. పేరుకే దుకాణం.. మద్యం మాత్రం ఇంటి పరిసరాలలో ప్రాంతాల్లో పెట్టుకుని సరఫరా చేస్తున్నారు. మద్యం ప్రియులను ఆసరాగా చేసుకుని మందుబాబులకు అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటన్నారు. వైన్ షాప్ లో నుంచి బెల్ట్ షాపులకు అక్రమంగా మద్యం వస్తున్న సంబంధిత అధికారులు మాత్రం చర్యలు తీసుకోకుండా ఏమీ తెలియనట్లు విహరించడంలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బెల్ట్ షాపుల పై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే మరి..!

## “టూరిస్టు నాయకులు వద్దు పక్కా లోకల్ వనమా ముద్దు “

- అభివృద్ధి ని చూసి ఓటువేయండి, అందుబాటులో ఉండే నాయకుడు వనమా ను ఎన్నుకోండి డాక్టర్ :వనమా అలేఖ్య



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /పాల్వంచ/ నవంబర్.26/ అక్షరం న్యూస్


మూడు గంటలు కరెంట్ చాలు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు. కానీ రైతు పండించిన పంట ఎండిపోకూడదని 24గం కరెంటు ఇస్తున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం. కొత్తగూడెం ప్రజల చిరకాల వాంఛ ఇండ్లపట్టాల పంపిణీ ఎమ్మెల్యే గా వనమా గెలుపు .రైతుబంధు వద్దు, పట్వారీ వ్యవస్థ కావాలని అంటున్నారు. ప్రజలు ఆలోచన చేయాలన్నారు. 55 ఏండ్లు, 11 సార్లు కాంగ్రెస్ కు అవకాశాలు ఇస్తే ఏం చేశారు. బీఆర్ఎస్ పాలనలో కొత్తగూడెంలో అభివృద్ధి జరగలేదా? అని సూటిగా ప్రశ్నించారు. ఈ సారి బీఆర్ ఎస్ ప్రభుత్వం రెట్టింపు పథకాలతో ప్రజల ముందుకు వస్తుంటే ప్రత్యర్థుల్లో భయం పట్టుకుందని, నియోజకవర్గ ప్రజలు వనమా గెలుపు కోరుకుంటున్నారని , టూరిస్టులు నాయకులు వద్దు పక్కా లోకల్ వనమా ముద్దు ,అభివృద్ధి ని చూసి ఓటువేయండి, అందుబాటులో ఉండే నాయకుడు వనమా ను ఎన్నుకోండని పిలుపునిచ్చారు.

ఈసారి గెలిస్తే కోడళ్ల కోసం సౌభాగ్య లక్ష్మి పథకం ప్రవేశ పెట్టానున్నారని, వచ్చే జనవరిలో కెసిఆర్ కొత్త పెన్షన్‌లు, కొత్త రేషన్ కార్డులు,హెల్త్ కార్డులు, బీడీ కార్మికులకు పెన్షన్‌లు ఇస్తామని హామీనిచ్చిన విషయం ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్. ఎస్వీ అధ్యక్షులు బత్తుల మధుచంద్ తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ లో.. కదిలిన యువ తరంగం

- తండ్రి సతీష్ విజయం కోసం తనయుడు ఇంద్రనీల్ వ్యూహం
- ప్రతిపక్షాలకు దడ పుట్టించిన ఇంద్రనీల్..
- నియోజకవర్గాన్ని ఉర్రూతలూగించిన యువనేత ఇంద్రనీల్

హుస్నాబాద్/సిద్ధిపేట,నవంబర్ 26(అక్షరం న్యూస్) : హుస్నాబాద్ లో బీ ఆర్ ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ విజయం కోసం.. యువత నడుం కట్టింది. మీవెంటే.. మేమంటూ... యువతరంగం కదిలింది. యువత సతీష్ విజయం కోసం గత మూడు నెలలుగా కదం తొక్కారు.. మేమున్నాం అంటూ అండగా నిలిచారు. యువ ప్రభంజనం వెనుక ఎమ్మెల్యే సతీష్ కుమార్ తనయుడు ఇంద్రనీల్ కీలక భూమిక పోషించారు. అమెరికాలో ఎమ్మెస్ పూర్తి చేసిన ఇంద్రనీల్ తన తండ్రి విజయం కోసం యువతకు మార్గ నిర్దేశం చేసారు. యువతరాన్ని తట్టి లేపారు. నియోజకవర్గం లోని యువత విద్యార్థులు ఇంద్రనీల్ ప్రచారానికి ఫిదా అయిపోయారు. సహజంగానే హీరోలా ఆకట్టుకునే రూపం ఉన్న ఇంద్రనీల్ ఎన్నికల కోసం ఒక సర్వ సైన్యాధ్యక్షుడిలా పనిచేసారు. అన్ని మండలాల్లో యువతతో సమావేశాలు నిర్వహించారు. బూత్ కమిటీల సమావేశాలు గ్రామ గ్రామాన నిర్వహించారు. వారికి మార్గనిర్దేశం చేసారు. నేనున్నా అంటూ తట్టి లేపారు.



వ్యూహ ప్రతివ్యూహాలతో.. ప్రతి పక్షాలకు దడ పుట్టించారు.

### వెల్లువలా చేరికలు

ఇంద్రనీల్ పిలుపుతో.. యువత గ్రామాల్లో తండోపతండాలుగా కదిలారు. అన్ని గ్రామాల్లో పర్యటించారు. అక్కడి జనంతో ముచ్చటించారు. వారికీ నేనున్నా అంటూ భరోసా ఇచ్చారు. అక్కడ జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. యువత పిడికిలి బిగించి జై బీ ఆర్ ఎస్ అనేలా చేసారు. తన తండ్రి సతీష్ బాబు కు మద్దతు ఇవ్వాలని కోరారు. ఇంద్రనీల్ ప్రచారం ఒక హీరో ప్రచారాన్ని తలపించింది. పిల్లల్ని, మహిళల్ని, పెద్దల్ని నవ్వుతూ పలకరిస్తూ.. ముందుకు కదిలారు. ఇంద్రనీల్ వ్యూహంతో.. గులాబీ పార్టీలోకి చేరికల ప్రభంజనం మొదలైంది. ఇంద్రనీల్ ప్రచారం ప్రత్యర్థి పార్టీలకు ఒక సునామీని తలపించింది.

### అన్నీ తానై..

ఒకవైపు తన తండ్రి.. వొడితల సతీష్ కుమార్ ప్రచారంలో బిజీ బిజీగా గడపగా.. మరోవైపు యువనేత ఇంద్రనీల్ ప్రచారంలో అన్ని తానై వ్యవహరించారు. గ్రామగ్రామాన ప్రచారం పర్యవేక్షిస్తూనే.. అభివృద్ధి కార్యక్రమాల వివరాలు, లబ్ధిదారుల వివరాలు, గ్రామాల సమస్యలు, వాటి పరిష్కారాలు..సామాజిక వర్గాల సమీకరణ, సోషల్ మీడియా అంశాలు నిరంతరం పర్యవేక్షించారు. ప్రతిరోజూ.. అన్ని మండలాలు చుట్టివస్తూ.. అందరిని కలుస్తూ.. చేరికల కార్యక్రమాలు నిర్వహిస్తూ... గులాబీ లో జోష్ నింపుతూ.. కారు స్పీడ్ పెంచారు. ఇంద్రనీల్ ప్రచార స్పీడ్.. గులాబీ రేటింగ్ పెంచడంతో పాటు.. ప్రత్యర్థి పార్టీలను ఎక్కడికక్కడ కట్టడి చేసింది. నియోజకవర్గంలో ఒకవైపు ఇంద్రనీల్ వాయువేగంతో... ప్రచారం నిర్వహిస్తూ.. అలజడి సృష్టించగా.. మరోవైపు... ఆయనతో పోటీ పడుతూ.. ఇంద్రనీల్ తాత, సతీష్ కుమార్ తండ్రి మాజీ ఎంపీ కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు సైతం మనుమడితో సమానంగా 85 ఏళ్ల వయసులోనూ.. యువకుడిలా.. ప్రచారం నిర్వహించడం విశేషం.

# తనయుని గెలుపు కోసం శ్రమిస్తున్న రాజకీయ భీష్ముడు

- సతీష్ కుమార్ గెలుపు కోసం తండ్రి కెప్టెన్ ప్రచారం
- యువతరాన్ని కదిలిస్తున్న కెప్టెన్ స్ఫూర్తి
- అలుపెరుగని యోధుడు కెప్టెన్

హుస్నాబాద్/సిద్ధిపేట,నవంబర్ 25(అక్షరం న్యూస్) ఆయనో రాజకీయ భీష్మాచార్యుడు. సర్పంచ్, ఎంపిటిసి నుండి ఎమ్మెల్యేగా, మంత్రిగా, రాజ్యసభ సభ్యునిగా వివిధ హోదాల్లో పనిచేసి.. పదవులకు వన్నె తెచ్చారు. వివిధ రంగాల్లో సేవలందించారు. విద్యావేత్తగా, అన్నదాతగా, రైతుగా, ఆర్మీ అధికారిగా వివిధ రంగాల్లో పనిచేసారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ వెన్నంటి నడిచారు. గులాబీ పార్టీకి విధేయుడిగా ఉన్నారు. ఆయనే.. కెప్టెన్..! కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు! అయన పేరు తెలియని వారు ఉండరు.. హనుమకొండలో అయన ఇల్లే నాటి ఉద్యమ కేంద్రం! నేటికీ కేసీఆర్ ఆయనకు ఎంతో ప్రాధాన్యమిస్తారు. ఆయనను ముద్దుగా కెప్టెన్ సాబ్ అని ఈ ప్రాంత ప్రజలు ముద్దుగా, ప్రేమగా, ఆప్యాయంగా పిలుచుకుంటారు. ఆయనంటే.. ఈ ప్రాంతానికే పెద్దాయన.. అన్న పేరుంది. అయన కఠోర క్రమశిక్షణకు మారుపేరు.

### తనయుని గెలుపు కోసం..

కెప్టెన్ తనయుడు వొడితల సతీష్ కుమార్ రెండు



సార్లు హుస్నాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. మూడోసారి ఎమ్మెల్యేగా హుస్నాబాద్ లో పోటీ చేస్తున్నారు. తనయుడి గెలుపుకోసం 85 ఏళ్ల వయసులో కెప్టెన్ పల్లె బాట పట్టారు. పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. తనయుని గెలుపు కోసం అయన చేస్తున్న ప్రచారం భావోద్వేగాన్ని కలిగిస్తోంది. రెండుసార్లు తనయుని గెలుపుని ఆస్వాదించిన కెప్టెన్ మరోసారి.. తనయుని గెలుపు చూడాలని కోరుకుంటున్నారు. తనయుని గెలుపుకోసం అయన పలు గ్రామాల్లో ప్రచారం చేయగా.. మంచి స్పందన లభించింది. నిజానికి కెప్టెన్ కు ఈ ప్రాంతంతో చిన్న నాటి నుండి అనుబంధం ఉంది. ఉద్దండులైన రాజకీయ నేతలతో అయన తలపడ్డారు. కలిసి పనిచేసారు. ఎన్నో రాజకీయ అనుభవాలు చవి చూసారు. మొక్కవోని దీక్షతో పోరాటం చేసి.. అకుంఠిత కార్యదీక్షతతో.. పనిచేసారు. అలుపెరుగని యోధునిగా.. ఇంకా పనిచేస్తున్నారు. ప్రజాసేవ కోసం నిరంతరం పరితపిస్తున్నారు.

### ఆకట్టుకుంటున్న ప్రచారం

గ్రామాల్లో కెప్టెన్ ప్రచారం పూర్తి విభిన్నంగా సాగుతోంది. ఆయనకు గ్రామస్తులు ఆత్మీయ స్వాగతం పలుకుతున్నారు. ఆయనతో తమ అనుబంధాన్ని, ఉద్యమ జ్ఞాపకాలను నెమరువేసుకుంటున్నారు. కెప్టెన్ ప్రచారం ఆత్మీయ సమ్మేళనాలు తలపిస్తోంది. అయన తన ప్రసంగంలో తెలంగాణ రాక ముందు పరిస్థితికి ప్రస్తుత పరిస్థితికి కళ్ళకు కట్టినట్లు చెప్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తున్నారు. ఆయనను చూసి ప్రజలు భావోద్వేగానికి గురవుతున్నారు. 85 ఏళ్ల వయసులో రాజకీయ భీష్మాచార్యునిగా ఉన్న కెప్టెన్.. .తన తనయుడి ప్రచారం కోసం రావడం.. చూసిన వాళ్ళను కదిలించి వేస్తోంది. మేము సతీష్ బాబుకు అండగా ఉంటాం.. మరోసారి గెలిపించుకుంటాం.. అంటూ.. భరోసా ఇస్తున్నారు.. వారి భరోసా. కెప్టెన్ కు ఆనందాన్ని కలిగిస్తోంది. ఏది ఏమైనా తనయుడి గెలుపు కోసం కెప్టెన్ శ్రమిస్తున్న తీరు ఆకట్టుకోవడమే కాకుండా.. చూపరులను కదిలించివేస్తోంది. కెప్టెన్ ప్రచారాన్ని చూసిన యువకులు, విద్యావంతులు జయహో కెప్టెన్.. అయన అలుపెరుగని సైనికుడు అంటూ ప్రశంసిస్తున్నారు.

# హుస్నాబాద్ లో సతీష్ కుమార్ గెలుపు నల్లేరు మీద నడకే..

- జోష్ పెంచిన గులాబీ
- కాంగ్రెస్కు తగ్గిన గ్రాఫ్
- నియోజకవర్గాన్ని చుట్టుముట్టిన గులాబీ సైన్యాలు

హుస్నాబాద్/సిద్ధిపేట,నవంబర్ 26 (అక్షరం న్యూస్): పోరుగడ్డ హుస్నాబాద్ ను గులాబీ సైన్యాలు చుట్టుముట్టాయి. ఎక్కడ చూసినా గులాబీ సైన్యాలు కదం తొక్కుతున్నాయి. గులాబీ హుస్నాబాద్ లో ఎప్పటిలాగే తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. గ్రామ గ్రామాన గులాబీ సైన్యాలు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. ప్రచారానికి ఇంకా రెండు రోజులు మాత్రమే సమయం ఉండడంతో తమ ప్రచారాన్ని మరింత ఉధృతం చేశాయి.

### సతీష్ గెలుపు సునాయాసమే

హుస్నాబాద్ టిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ గెలుపు నల్లేరు మీద నడకే కానుంది. ఇటీవలే హుస్నాబాద్ రాజకీయాల్లో ప్రవేశించిన పొన్నం ప్రభాకర్ కారు స్పీడును అందుకోలేకపోతున్నారు. సతీష్ కుమార్ మెజారిటీ గ్రామాల్లో ఇప్పటికే ప్రచారం నిర్వహించారు. కానీ కాంగ్రెస్ టికెట్ ఆలస్యం కావడంతో అన్ని గ్రామాల్లో ప్రచారం పూర్తి చేయలేక పోయింది. అన్ని గ్రామాల్లో ఇంటింటి ప్రచారం గులాబీ దండు ముమ్మరంగా సాగిస్తోంది. ఎక్కడ చూసినా గులాబీ సైనికుల సందడి కనిపిస్తోంది. గులాబీ సందడితో ప్రత్యర్థుల ఉనికే ప్రశ్నార్థకంగా మారింది.

### ముచ్చటగా మూడోసారి.. గెలుపు కోసం..

ఎమ్మెల్యే సతీష్ కుమార్ మొదటిసారి 35 వేల మెజారిటీతో అప్పటి కాంగ్రెస్ అభ్యర్థి అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి పై గెలుపొందారు. రెండోసారి సిపిఐ అభ్యర్థి చాడా వెంకటరెడ్డి పై 70000 కోట్ల మెజారిటీతో విజయ డంకా మోగించారు. కాగా తాజాగా మూడోసారి కూడా భారీ మెజారిటీతో గెలుపొందేందుకు విజయ ప్రణాళిక రూపొందించుకున్నారు. సతీష్ కుమార్ కు మరోసారి కాలం కలిసి వస్తోంది. ఏ పార్టీకి లేని బలం, అభివృద్ధి



సంక్షేమ కార్యక్రమాలు, అవినీతి మచ్చలేని, అందరినీ కలుపుకొని పోయే నాయకత్వం, 1,50,000 మంది సంక్షేమ పథకాల లబ్ధిదారులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు తదితర బలాబలాలు సతీష్ కుమార్ కు ఉన్నాయి. నియోజకవర్గంలో అసమ్మతి లేకపోవడం, ఎప్పుడు అందుబాటులో ఉండడం, ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం వంటి అంశాలు ఆయనకు కలిసి వస్తున్నాయి. నియోజకవర్గంలో ఎక్కడ ఆయనపై వ్యతిరేకత కనిపించడం లేదు. తన బలంతో బలగంతో ఆయన ప్రత్యర్థి పార్టీల బలం పెరగకుండా చేశారు.

### చేతులెత్తేసిన కాంగ్రెస్?

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగిన పొన్నం ప్రభాకర్ తీవ్ర ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. నిజానికి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పైనే ఆధారపడ్డారు తప్ప ఆయన వ్యక్తిగత బలం లేదని స్వయంగా కార్యకర్తలే చెప్తున్నారు. గత పది ఏళ్ల నుండి టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండడంతో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్న విధంగా మారింది. గత పార్లమెంటు ఎన్నికల సమయంలో మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీలోకి రావడం తదనంతరం కాంగ్రెస్ టికెట్ ఆశించి కాంగ్రెస్ లోకి వెళ్లడం జరిగాయి. కానీ హుస్నాబాద్ టికెట్ కోసం పొన్నం ప్రభాకర్ పట్టుబట్టారు. దీంతో ప్రవీణ్ రెడ్డిని కాదని అరిష్టానం ప్రభాకర్కు టికెట్ కట్టబెట్టింది. దీన్ని ప్రవీణ్ రెడ్డి వర్గం జీర్ణించుకోలేక పోయింది. వారంతా ప్రస్తుతం ప్రభాకర్ ప్రచారానికి దూరంగానే ఉంటున్నారు. దీంతోపాటు కాంగ్రెస్ పార్టీ ప్రచార ఆర్భాటం గత నెల రోజులుగా ఎక్కడ కనిపించలేదు. ఆపార్టీ నేతలు నామమాత్రంగా ప్రచారానికి పరిమితం అయ్యారు. ఇక్కడ నిర్వహించిన ప్రియాంక గాంధీ సభకు కూడా జనం నుండి పెద్దగా స్పందన రాలేదు. నీతో కాంగ్రెస్ పార్టీ శిబిరంలో తీవ్ర నిరాశ నిస్పృహలు నెలకొన్నాయి. ప్రచారం చేస్తున్న ఒకరిద్దరు కార్యకర్తలను కూడా పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది. ఇదిలా ఉంటే ఒకవైపు కాంగ్రెస్ పార్టీ శిబిరాన్ని ఎత్తేసిందనే ప్రచారం కూడా నియోజకవర్గంలో ఊపందుకొంది. దీన్ని పొన్నం వర్గం జీర్ణించుకోలేక పోతోంది. కొందరు నేతలు మాత్రం మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారు. గులాబీ గెలుపు ఖాయమన్న టాక్ అన్ని గ్రామాల్లో నెలకొంది.

ఇంకా ప్రచారానికి రెండు రోజులు మాత్రమే సమయం ఉంది. ఇప్పటికే నియోజకవర్గ నలుమూలల గులాబీ పార్టీ విజయం అన్న సంకేతాలు ఆ పార్టీ బలంగా ఇస్తుంది. గెలుపు కోసం అత్యంత వ్యూహాత్మకంగా ప్రణాళిక బద్ధంగా గులాబీ పార్టీ వ్యవహరించింది. మొదటి నుంచి గులాబీ పార్టీ దేలుపు అన్న టాక్ ఉన్నప్పటికీ ఇటీవల మా పార్టీ ప్రచార ఊపు మరింత పెంచింది. ఎమ్మెల్యే సతీష్ కుమార్ గెలుపు నల్లేరు మీద నడకే అని కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పెద్ద ఎత్తున పడిపోయిందని ఇక ఆ పార్టీకి గెలుపు కష్టమే అన్న అభిప్రాయాన్ని రాజకీయ విశ్లేషకులు చెప్తున్నారు.



## వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

ఓదెల/పెద్దపల్లి నవంబర్ 26

(అక్షరం న్యూస్ ) ఓదెల మండలంలోని గోపరపల్లె గ్రామానికి ఎన్నికల ప్రచారానికి వచ్చిన టిపిసిసి ఉపాధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేఅభ్యర్థి చింతకుంట విజయ రమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ అభ్యర్థి విజయ రమణారావు ఇంటింటికి వెళ్లి తమ అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు వేసి గెలిపించాలని అభ్యర్థించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అశేష స్పందన చూసి సంతోషం ఆపలేకపోతున్నారని మీరు చూపిస్తున్న అభిమానానికి ప్రత్యేక కృతజ్ఞతలు అని అన్నారు అధికార పార్టీ నాయకులు డబ్బు పలుకుబడితో ప్రజలను ప్రలోభ పెడుతున్నారని అలాంటి నాయకులకు బుద్ధి చెప్పాలంటే కేవలం ఓటు ద్వారానే సాధ్యమని ఓటు వేసేటప్పుడు ఆగమాగం కాకుండా ఆలోచించి చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు బతుకమ్మ పండుగ అతి గతి లేని చీరలు ఇచ్చి ఆడబిడ్డలను అవమానపరిచారని మనవి ఇప్పుడు మక్కపేటలో కట్టుకోవడానికో ఎల్లిమలకు కట్టుకోవడానికి పనికి వస్తానే తప్ప మహిళలు కట్టుకోవడానికి ఏ మాత్రం పనికి రావడం లేదని అన్నారు అదేవిధంగా విజయ రమణను ఎదురుకోలేక అనేక నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి అలజడి సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని దయచేసి ప్రజలు దాన్ని ఎవరు నమ్మకూడదని ఎవరు ఎన్ని చేసినా విజయ రమణ గెలవడం పక్కా అని అన్నారు ఇక అధికార పార్టీ నాయకులకు పరాభావం తప్పదని అది తెలిసి వారు అంతా ఆగమాగం అవుతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోపు లావణ్య నారాయణరెడ్డి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ మాజీ ఎంపిటిసి దొడ్డి శంకర్ నాయకులు తుంగోని శ్రీనివాస్ సొప్పరి రాజన్న ఉపసర్పంచ్ రవి తోపాటు భారీ ఎత్తున మహిళలు ప్రజలు పాల్గొన్నారు



## బిఆర్ఎస్ దోసుకున్న డబ్బులతో ఓట్లు కొనే ప్రయత్నం. రమేష్ గౌడ్

ఓదెల/ పెద్దపల్లి నవంబర్ 26

(అక్షరం న్యూస్) బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాలేశ్వరం కమిషన్ మరియు మానేరు ఇసుక కమిషన్లు దోచుకొని దాచుకున్న డబ్బులతో ఓటర్లను కొనే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ మీద ఉన్న అభిమానం తో ప్రజలు తిరస్కరిస్తున్నారని టీపీసీసీ ప్రచార కార్యదర్శి భూషణ వేణ రమేష్ గౌడ్ ఆరోపించారు ఈ సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాలేశ్వరం ప్రాజెక్టు కమిషన్ల పైసల తోటి అదే విధంగా పెద్ద పెల్లిలో మానేరు అక్రమ రవాణా తో సంపాదించుకున్న డబ్బులు దోచుకొని దాచుకున్న డబ్బులతో ప్రజల ఓట్లు కొనే ప్రయత్నం చేస్తున్నారని ఈ నేపథ్యంలో ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై ఉన్న అపారమైన నమ్మకం తిప్పి కొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు అదేవిధంగా స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ ఉపాధ్యక్షుడు చింతకుంట విజయ రమణారావు నాయకత్వంలో అనేక గ్రామాలకు గ్రామాల నాయకులు సర్పంచులు ప్రజలు అధిక సంఖ్యలో చేరుతున్నాయని దీని చూసి జీర్ణించుకోలేక బిఆర్ఎస్ పార్టీ వాళ్లు అసత్య ఆరోపణలకు దిగుతున్నారని భౌతిక దాడులకు కూడా దిగుతున్నారని ఇది ప్రజలంతా గమనిస్తున్నారని తప్పకుండా ఈ ఎన్నికల్లో అధికార పార్టీ నాయకులకు పరాభావం తప్పదని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు ప్రజలంతా విజ్ఞన్నను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్పి రాజయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గోపతి సదానందం ఎంపీటీసీ బోడ కుంటి లక్ష్మి చిన్నస్వామి మాజీఎంపీటీసీ బోడ కుంటి శంకర్ బోడకుంట రాజన్న మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి సర్వర్ కాంగ్రెస్ నాయకులు చీకట్ల కొండయ్య సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగపురి రవి వార్డు సభ్యులు అల్లం సతీష్ తీర్థాల రాజారాం రామినేని రాజీవ్ బుద్ధ రవి గుండవేని కనకయ్య దొమ్మటి సదానందం లగిశెట్టి రాజయ్య ఆసంశెట్టి రాజయ్యతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు



## డా. కవ్వంపల్లి సత్యనారాయణ గెలుపు ఖాయం

- ఎంపీటీసీ బండారి రమేష్ గౌడ్
- పోలంపల్లి లో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్ 26 (అక్షరం న్యూస్)

మానకొండూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.కవ్వంపల్లి సత్య నారాయణ విజయం కాంక్షిస్తూ తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో ఎంపీటీసీ బండారి రమేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు గుంటి మల్లేశం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ మానకొండూరు అసెంబ్లీ ఎన్నికల్లో కవంపల్లి సత్యనారాయణ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వం అని, కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను అమలు చేయడం ఖాయమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదల కష్టాలు తీరుతాయన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 4 వేల రూపాయల పెన్షన్, ఇంటి స్థలం లేని వారికి 250 గజాల స్థలం ఉచితంగా ఇవ్వనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తెదేపా ఉమ్మడి ఎన్నికల ప్రచారం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /నవంబర్ 26/ అక్షరం న్యూస్ : పట్టణంలో ని మసీదు రోడ్డు గొల్ల బజారు తాతగూడ సెంటర్లో తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు ఈ ప్రచారంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడేది కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. భద్రాచలం నియోజవర్గం నుండి పోదాం వీరయ్య గెలిచి రాష్ట్ర మంత్రి అవతారని ఆశాభావం వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చుట్టూ అరాచకవాదులు చేరి భద్రాచలం ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ తెలుగుదేశం సిపిఐ కూటమిలో ఎమ్మెల్యే అత్యధిక మెజార్టీతో గెలుస్తాడని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు ఎస్కె అజీమ్ అభినేని శ్రీనివాస్ చిట్టిబాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు ముంతాజ్ మాజీ సర్పంచ్ భూక్య శ్వేత తదితరులు పాల్గొన్నారు

## క్రైస్తవుల సంక్షేమానికి కృషి చేస్తా

- అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేస్తా
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్




హుజురాబాద్/కరీంనగర్/నవంబర్ 26(అక్షరం న్యూస్)

క్రైస్తవుల సంక్షేమానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని సిఎస్ఐ తో పాటు వివిధ చర్చిల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా వివిధ చర్చిల పాస్టర్లు ఆయనను శాలువాలతో సత్కరించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ...టిఆర్ఎస్, బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయదని అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని పక్క రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని, అక్కడ 500 రూపాయలకే వ్యా సిలిండర్, కర్ణాటక రాష్ట్రంలో 62 లక్షల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదని హామీలన్నీ అమలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను కాపీ చేసి పింఛన్లు పెంచేస్తామని టిఆర్ఎస్ ప్రభుత్వం చెప్తుందని, ఉన్న పింఛన్లు సమయానికి ఇవ్వడం లేదు కానీ కొత్త పింఛన్లు ఇస్తామని హామీ ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. పదేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న టిఆర్ఎస్ 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రదాత, నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియమ్మ రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందని, ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు ఇచ్చిన మాట తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సొల్లు బాబు, ఎన్ఎస్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి థామస్, దయానంద్, ఉమేష్, పాస్టర్లు తదితరుల ఉన్నారు.

## 75 సంవత్సరాల నుండి మనల్ని బానిసలుగా చేసింది ఈ దొంగ పాలకులే..

**ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న బీఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష**



పెద్దపల్లి రూరల్ నవంబర్ 26 అక్షరం న్యూస్

పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామంలో వద్ద బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష గారు గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించి బిఎస్పీ మేనిఫెస్టో లోని సంక్షేమ పథకాలను వివరిస్తూ మేనిఫెస్టో కరపత్రం అందజేయడం జరిగింది అనంతరం దాసరి ఉష గారు మాట్లాడుతూ 75 సంవత్సరాల నుండి మనల్ని బానిసలుగా చేసింది ఈ దొంగ పాలకులని ధ్వజమెత్తారు. అగ్రవర్ణాలు బహుజనులను అధికారునికి దూరం చేస్తున్నారన్నారు బహుజన సమాజ్ పార్టీకి ఓటేస్తే డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారి నాయకత్వంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు మేలు చేస్తామని హామీ ఇచ్చారు ఇకనైనా మేల్కొని మన ఇంటి పార్టీ అయినా బహుజన్ సమాజ్ పార్టీ 2వ నెంబర్ నేను గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు అనంతరం తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీరమోహన్ గారు బీఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష గారికి మద్దతు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాపోలు వీర మోహన్, మహిళా అధ్యక్షురాలు చిడంఆకాశపు సునీత, రాపూలు వెంకటేశ్వర్లు అనుమూల కళావతి తోపాటు బీఎస్పీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపికి ఓటు వేసి దేశ రక్షణకు తోడ్పడాలి



పెద్దపల్లి టౌన్ నవంబర్ 26 అక్షరం న్యూస్

బిజెపికి ఓటు వేసి దేశ రక్షణకు తోడ్పడాలని పెద్దపల్లి బిజెపి అభ్యర్థి దుగ్యాల ప్రదీప్ ఆధ్వర్యంలో పెద్దపల్లి పట్టణంలో 17వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా స్వామి ఆధ్వర్యంలో ప్రచారంలో పాల్గొన్న నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం తుఫానుగా మారిందని ముచ్చటగా మూడోసారి అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్న బీఆర్ఎస్ పార్టీని విపక్ష పార్టీలుగా ఉన్న బీజేపీ కాంగ్రెస్ ప్రజాక్షేత్రంలో ఎండగడుతున్నాయని అన్నారు మరీ ముఖ్యంగా తెలంగాణలో కాషాయం జెండా ఎగురవేయాలని విస్తృతంగా ప్రచారం చేస్తున్న కమలనాథులు అంతే జోరుగా ప్రచారంలో దూకుడు పెంచారని బీజేపీ అభ్యర్థుల తరపున కేంద్రం పెద్దలు ఇతర రాష్ట్రాల నేతలు ప్రధాని నరేంద్ర మోదీ రంగంలోకి దిగారని అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగానే నరేంద్ర మోదీ నిర్మల్ జిల్లా తుప్రాన్ బహిరంగ సభలో కేసీఆర్ పాలనపై విమర్శలు గుప్పించారు కేసీఆర్ గడిచిన తొమ్మిదన్నర ఏళ్లలో తెలంగాణను దోచుకున్నారని విమర్శించారు ప్రజలను కలవని సీఎం తెలంగాణకు అవసరం లేదని అన్నారు అందుకే ఈసారి ఎన్నికల్లో మార్పు కోరుకుంటున్నారని కేసీఆర్ ని ఇంటికి పంపించాలని మోదీ పిలుపునిచ్చారని అన్నారు తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమన్నారు ప్రధాని ఇక ఇరిగేషన్ ప్రాజెక్టు పేరుతో లక్ష కోట్లు దోచుకొని ప్రజలపై భారం మోపారని మోదీ ఆరోపణలు చేశారని కేంద్రం ఇస్తున్న పథకాలకు కేసీఆర్ బ్రేక్ వేస్తున్నాడని కేంద్రం అందజేస్తున్న సంక్షేమ పథకాల నిధుల్ని రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేస్తున్నట్లుగా ప్రజల్ని నమ్మిస్తున్నారని మోదీ చెప్పారు ప్రజలకు వివరించారు కేసీఆర్ కి అహంకారం పెరిగిపోయిందని అలాంటి పార్టీని వ్యక్తికి మరో అవకాశం ఇవ్వ వద్దని మోదీ తుప్రాన్ ఎన్నికల ప్రచార సభ ద్వారా ఓటర్లకు పిలుపునిచ్చారు పెద్దపల్లి పట్టణంలో ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్వామి జెట్టి రాజు నక్క శ్రీనివాస్ భూతాగడ్డ రాజు బిజెపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కాల్వ శ్రీరాంపూ లో కరెంటు లేకున్నా కాంగ్రెస్ కోసం కదిలి వచ్చిన జనం



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా నవంబర్ 26 అక్షరం న్యూస్:

ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయ రమణారావు తన అభిమానులు ఎప్పుడు వస్తాడో ఎదురు చూస్తూ ఉంటూ గ్రామ ప్రజలు అభిమానం కొద్ది వేలాదిమంది ఎదురు చూస్తూ కరెంటు లేకపోయినా తనకోసం ఎదురుచూస్తూ ఉన్నారు. ఆ సందర్భంలో కరెంటు లేకపోయిన తన అభిమానకొద్దీ భారీగా తరలివచ్చిన జనం. కాల్వ శ్రీరాంపూర్ మండలంలో కేంద్రంలో రోడ్ షో నిర్వహించారు. గ్రామంలోని ప్రజలంతా చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చింతకుంట విజయ రమణ రావు మాట్లాడుతూ గ్రామ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రత్యేకంగా వివరిస్తూ ప్రతి ఒక్కరు కూడా కాంగ్రెస్ పార్టీని దృష్టిలో ఉంచుకొని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి హస్తం గుర్తును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గజానవేన సదయ్య, మాజీ సర్పంచ్ మాదాసు సతీష్, మండల యువత అధ్యక్షుడు సోన్నాయిటెంకం శివరామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మునీర్,జిల్లా ప్రధాన కార్యదర్శిపులి ఇంద్రకరణ్ రెడ్డి (బాజీ పటేల్), గ్రామ శాఖ అధ్యక్షుడు అల్లం దేవేందర్ యాదవ్,మాజీ ఎంపీటీసీ బంగారి రమేష్, రానవేన శ్రీనివాస్, క్రాంతి కుమార్ ఆషాడపు సురేష్, గరిగంటి ఐలయ్య కొండిల్ల ప్రశాంత్, తాండ గోవర్ధన్, విష్ణు, దాగటి రామచంద్రం, పోట్టాల మొ%శీ%డయ్య,తదితరులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవం



సూర్యాపేట/ నేరేడుచర్ల/నవంబర్ 26 అక్షరం న్యూస్

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో స్థానిక మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల రామాపురం లో ప్రిన్సిపాల్ వెంకటప్పయ్య అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు భారత రత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగ డ్రాఫ్టింగ్ కమిటీ అధ్యక్షులుగా భాద్యతలు స్వీకరించగా,కమిటీ భారత రాజ్యాంగాన్ని రచించడానికి 2 సం రాల 11 నెలల 18 రోజుల సమయం పట్టిందనిప్రభుత్వ విధి విధానాలు, శాసన సభల రూపకల్పనతో పాటు కోట్లాది భారతీయుల ఆశయాలను,లక్ష్యాలను ప్రతిబింబించేలా భారత రాజ్యాంగాన్ని లిఖించారని క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి 1949 నవంబర్ 26 న మన భారత రాజ్యాంగ%శీ% ఆమోదం పొందగా - 1950 జనవరి 26 నుండి మన భారత రాజ్యాంగ%శీ% అమలులోనికి వచ్చిందని జోన్ చైర్మన్ యడవల్లి సత్యనారాయణరెడ్డి అన్నారు.డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టు మధు మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతి పౌరుడు దేశభక్తి కల్గియుండి తమ వంతు దేశాభివృద్ధికి పాటుపడాలని,ప్రపంచం లోనే అతిపెద్ద రాజ్యాంగం మనదని ప్రజాస్వామ్య బలోపేతానికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కైన "ఓటు హక్కును" ప్రతి పౌరుడుసద్వినియోగపర్చుకోవాలని భారత రాజ్యాంగం వర్ధిల్లాలని కోరారు క్లబ్బు చార్టర్ ప్రెసిడెంట్ 19 సీతారాం రెడ్డి డి సి సుందరి నాగయ్య మాజీ అధ్యక్షులు సుంకరి క్రాంతికుమార్ సభ్యులు ఎస్ కే యూసుఫ్ గంట రంగారెడ్డి చిత్రం విశ్వనాథ్ రవీంద్రారెడ్డి ఉపాధ్యాయుడు అయోధ్య మధు తదితరులు పాల్గొన్నారు



## భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

**జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య**

హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 26 (అక్షరం న్యూస్):

ప్రపంచ మేధావి డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ ఆలోచన విధానంతో రూపొందించిన భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరు పరిరక్షించుకోవాలని భీమదేవరపల్లి మండలం జేఏసీ చైర్మన్ డ్యాగల సారయ్య అన్నారు. ఆదివారం మండలంలోని ముల్కనూర్ గ్రామంలో రాజ్యాంగ దినోత్సవాన్ని దళిత సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముల్కనూర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత ప్రభుత్వం 2015 లో నవంబర్ 26న రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకోవాలని ప్రకటించిందన్నారు. బిజెపి మనువాద సంస్కృతితో రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్నాయని, ఆ కుట్రలను చిట్టి కొట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మాట్ల వెంకటస్వామి, రేణికుట్ల బిక్షపతి, తాళ్లపల్లి మధుకర్, తూముల సదానందం, కండె సుధాకర్, పారునందుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులు కేసీఆర్ ని చిత్తుచిత్తుగా ఓడించాలి..

- మాలోతు రాందాస్ నాయక్ గెలుపును ఆకర్షిస్తూ ఏనుకూర్లో
- షాప్ షాపుకు ప్రచారం...
- హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని..నిరుద్యోగులను అభ్యర్థించిన...టీపీసీసీ. అధికార ప్రతినిధి డాక్టర్ లోకేష్ యాదవ్



ఖమ్మం/ వైరా నవంబర్ 26 (అక్షరంన్యూస్)

నిరుద్యోగులు కేసీఆర్ ను చిత్తుచిత్తుగా ఓడించాలని టిపిసిసి అధికార ప్రతినిధి లోకేష్ యాదవ్ పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా ఏనుకూరు మండల కేంద్రంలో ఆదివారం వైరా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోత్ రాందాస్ నాయక్ విజయాన్ని కాంక్షిస్తూ షాపు షాపుకు ప్రచార నిర్వహించారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో టిపిసిసి అధికార ప్రతినిధి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ, స్ట్రాటజీ కమిటీ నెంబర్ లోకేష్ యాదవ్ మాట్లాడుతూ..వైరా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాందాస్ నాయక్ ను హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నిరుద్యోగ యువతను ప్రజలను ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన వెంటనే ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తుందని, రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను వంద రోజుల్లోనే అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు స్వర్ణ నరేందర్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు శెట్టిపల్లి వెంకటేశ్వరరావు,టిజెఎస్ జిల్లా కన్వీనర్ వర్దెబోయిన బాబు , గోపగాని శంకర్రావు , వాకధాని రామకృష్ణ , సిపిఐ నాయకులు వీరభద్రం, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు, నిరుద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేంద్ర బలగాలతో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



హనుమకొండ/అత్మకూరు ,నవంబర్ 26,అక్షరం న్యూస్

నవంబర్ 30 న జరుగు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అత్మకూరు పోలీసులు ఆదివారం మండలంలోని పెద్దపూర్, అక్కంపేట, మల్కపేట గ్రామాల్లో డి రవిరాజు అద్వర్యంలో బీఎస్ఎఫ్ సాయుధ పోలీసులతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు సిఐ రవిరాజు మాట్లాడుతూ.. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు రాజకీయ పక్షాలు, ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళి ప్రతి ఒక్కరూ తప్పకుండా పాటించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ఫ్లాగ్ మార్చ్ లో ఎస్ఐ ప్రసాద్ తో పాటు ఆత్మకూరు పోలీస్ లు, సాయుధ పోలీసులు పాల్గొన్నారు.

## కేరళ రాష్ట్ర మాజీ హెూం మంత్రి రమేష్

- చెన్నితల కువైరాలో ఘన స్వాగతం పలికిన..
- టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు



ఖమ్మం/ వైరా నవంబర్ 26 (అక్షరంన్యూస్)

కేరళ రాష్ట్ర మాజీ హెూం మంత్రి, మాజీ పిసిసి,సీఎల్పీ నాయకుడు, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు. రమేష్ చెన్నితల కు వైరాలో ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు. టీ పిసి కార్యదర్శి క ట్ల రంగారావు, కట్ల సంతోష్, కట్ల నాగరాజు, రేచర్ల రాముడు, రేచర్ల నాగేశ్వరరావు, నంద్రు నాగరాజు, పాణ్యం భాస్కర్, గుత్తికొండ వీరబాబు, కట్ల శ్రీకాంత్, ఎస్.కె మోషన్, తెలకవరపు సురేష్, కంభంపాటి సత్యనారాయణ, వెంపటి రంగారావు, రేచర్ల పుల్లయ్య, ఇండ్ల వెంకటి, గొల్లమందల సుధాకర్, నంద్రు గోపి, ముచ్చవరపు శ్రీను, బండ్ల కృష్ణ, అబ్బూరి కాంతయ్య, యామాల కిరణ్, అంబడపూడి రామకృష్ణ, కొక్కిరేణి లింగయ్య, రసూల్ తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# అధికారం లేకున్నా తెలంగాణ అభివృద్ధి సంక్షేమానికి పెద్ద పీఠం

**స్టేషన్ ఘనాపూర్ బిజెపి అభ్యర్థిడాక్టర్ గుండె విజయరామారావు**



జనగామ జిల్లా / రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) నవంబర్ 26: తెలంగాణలో బిజెపి అధికారంలో లేకున్నా ప్రధాని మోడీ రాష్ట్రంలో అనేక అభివృద్ధి,సంక్షేమాల కు పెద్ద పేట వేసి అమలు చేస్తున్నాడని స్టేషన్ఘన్పూర్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి డాక్టర్ గుండె విజయ రామారావు అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని ఫతేషాపూర్,ఇబ్రహీంపురం, మాదారం, దాసన్నగూడెం,వెల్ది, అశ్వరావుపల్లి,జాఫర్ గూడెం గ్రామాల్లో ఆయన ప్రజల ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణలోని గ్రామపంచాయతీలకు ప్రధాని మోడీ మౌలిక వసతుల కల్పనకు కోట్లాది రూపాయలు నిధులు కేటాయించాలని, కేంద్రం కేటాయించిన నిధులతోనే రాష్ట్రంలో కేసీఆర్ సోకులు దిద్దుతున్నాడనిఅన్నారు. బిజెపిని గెలిపించి, అధికారమిస్తే మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేసి గ్రామాలను బలోపేతం చేస్తామన్నారు. మహిళలకు 33% రిజర్వేషన్లు రిజర్వేషన్లు కల్పించి బిల్లు చేసిన ఘనత మోడీకే దక్కింది అన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా దేశ ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ కు ఖర్చయే సొమ్ము మొత్తం కేంద్రమే భరిస్తుందని కూడా ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కోవిడ్ వచ్చిన సమయంలో టీకా కనుక్కొని దేశ ప్రజలను కాపాడడంతో పాటు ఇతర దేశాలకు ఆ వ్యాక్సిన్ని మనం అందజేయడం జరిగిందని ఈ ఘనత కూడా మోడీకే దక్కింది అన్నారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ప్రజలు మరింత అభివృద్ధి చెందుతారని తెలిపారు. అందువల్ల కమలం పువ్వు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కో కన్వీనర్ వీరన్న, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఐలోని అంజిరెడ్డి,రాష్ట్ర నాయకుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, జిల్లా సీనియర్ నాయకుడు కల్వగురి ప్రభాకర్, మండల అధ్యక్షుడు వల్లల వెంకటేష్, జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేష్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కావాటి ముత్యాల యాదవ్,జిల్లా కార్యదర్శి వల్లల ఉపేందర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మల్కాపురం శ్రీకాంత్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి దేవర రాజు,వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి కుమార్, ఎంఎస్పి జనగామ జిల్లా ఇన్చార్జ్ జేరిపోతుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# యాదవులు ఇచ్చిన మాట తప్పరు....

- **వారెంత కమిట్మెంట్ తో ఉంటారో నేనంతే....**
- **వారి అభివృద్ధి కి కట్టుబడి ఉన్నాం**
- **నా కూతురుకు డోనేషన్ కట్టలేదు..**
- **కానీ ఇచ్చిన మాటకు కట్టుబడి శ్రీహరి**
- **కుమార్తెను డాక్టర్ చదివించా...**
- **యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో**
- **ఎంపీ నామ నాగేశ్వరరావు ఆత్మీయ మాటలు**



ఖమ్మం /తల్లాడ నవంబర్ 26 (అక్షరంన్యూస్)

ఏదైనా విషయంలో యాదవ కులస్తులు ఒక మాటిస్తే వెనక్కిపోరు..వారెంత కమిట్మెంట్ తో ఉంటారో నేనలాగే ఉంటా...యాదవుల అభివృద్ధికి కేసీఆర్ ఎంతో కృషి చేశారు.. మీరెంత కమిట్మెంట్ తో ఉంటారో మేమంతే కమిట్మెంట్ తో ఉన్నాం.. యాదవుల కమ్యూనిటీ ఒక మాటిస్తే దానికి ఎంతో కట్టుబడి ఉంటారు...వారి అభివృద్ధి విషయంలో కూడా తానంతే కమిట్మెంట్ తో ఉన్నానని బీఆర్ ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలో అఖిల భారత యాదవ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం యాదవ కులస్తుల ఆత్మీయ సమావేశం నిర్వహించి, పువ్వాడ కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ నా కూతురు చదువుకు నేను డోనేషన్ కట్టలేదు.. కానీ ఇచ్చిన మాటకు కట్టుబడి బాధ్యతతో చిత్తారు శ్రీహరి యాదవ్ కోరిక మేరకు ఆయన కూతురును

డాక్టర్ చదివించేందుకు నా సొంత డబ్బులు రూ.20 లక్షలు కట్టి డాక్టర్ చదివించానని గుర్తు చేశారు. ఇప్పుడు ఆమె ఉన్నతస్థానంలో ఉన్నారని చెప్పారు. యాదవ కమ్యూనిటీ భవనానికి హైదరాబాద్ లోనే కాకుండా ఖమ్మం లో కూడా స్థలం, నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అప్పట్లో కూరాకుల నాగభూషణం పదవి విషయంలో సీఎం కేసీఆర్ ని ఎంతగానో ఒప్పించామని గుర్తు చేశారు.. వచ్చే ఎన్నికల్లో పువ్వాడను మంచి మెజార్టీతో గెలిపించాలని అన్నారు. బూత్ లో ఎంత మెజార్టీ తీసుకువస్తారో తాను ప్రత్యేకించి, పరిశీలిస్తానని, కేసీఆర్ వద్ద గౌరవం పెంచాలని పేర్కొన్నారు. యాదవులంతా సమైఖ్య%శీ%గా పువ్వాడ అజయ్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అభివృద్ధి ప్రదాత కేసీఆర్ కు అండగా నిలబడి, ఆశీర్వదించాలన్నారు.కార్యక్రమంలో ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్, చిత్తారు శ్రీహరి యాదవ్, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, అఖిల భారత యాదవ్ మహాసభ నాయకులు చిలకల వెంకట నర్సయ్య యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్ తో పాటు భూచక్రం, పగడాల నాగరాజు, బాలరాజు, భిక్షం, సుగుణారావు, శ్రీరాములు, లింగయ్య, కోటయ్య, ప్రభాకర్ యాదవ్, వెంకటేశ్వర్లు, మధు, వెంకన్న, కుటుంబరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అండగా ఉంటా ఆశీర్వదించండి.. ఎల్లారెడ్డిపేట రోడ్డు షోలో మంత్రి కేటీఆర్


### కడుపులో పెట్టి చూసుకుంటా..

రాజన్న సిరిసిల్ల జిల్లా / ఎల్లారెడ్డిపేట/ అక్షరం న్యూస్/ నవంబరు: 26 కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే ఉద్యమంతో ఆనాడు ప్రారంభమైన తెలంగాణ ఉద్యమం అని అన్నారు. మీరు చెప్పినట్టే తెలంగాణ 2014లో తీసుకువచ్చినం కెసిఆర్ దయతో మంత్రిని చేశారు. కాంగ్రెస్ బిజెపి నాయకులు రాష్ట్రంలో ఏమి మాట్లాడుతురో తెలువదు. సిరిసిల్లకు నిధులు తీసుకపోయి అభివృద్ధి చేస్తున్నామని అంటారు. ఇక్కడికి వచ్చి అభివృద్ధి చేయడం లేదని వారే అంటారు. 2014లో సిరిసిల్ల నియోజకవర్గం

ఆరోజు ఎట్లుండె ఇప్పుడు ఎట్లా తయారయింది దానిని చూసి ఓటు వేయండి. సిరిసిల్లకు ఒక ఎమ్మెల్యేగా నేను న్యాయం చేసిన లేదా అనేది నేను గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా తల ఎత్తుకొని పనిచేసిన తలదించుకొని పనిచేయలేను. ఆనాడు వెంకటాపూర్ గ్రామానికి చెందిన మునిగే ఎల్లయ్య ఎరువుల గురించి లైన్ లో నిల్చుండి చనిపోయిన విషయం నాకు ఇప్పటికి గుర్తుందని పేర్కొన్నారు. అప్పుడు కరెంటు లేదు వ్యవసం ఎట్లుండే ఇప్పుడు ఎట్లుంది ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు లేదు ఇప్పుడు ఎట్లుంది ఆలోచన చేయండి.ఆనాడు ఇన్వర్టర్ జనరేటర్ లేకుండా ఏ పనులు కాలేదుఇప్పుడు జనరేటర్లు ఇన్వర్టర్లు లేకుండా పోయాయి కెసిఆర్ వచ్చాక కరెంటు సమస్య పూర్తిగా పోయిందని వెల్లడించారు. ఇంటింటికి నల్లరేరిచ్చింది కేసీఆర్ ప్రభుత్వమే అని కోడలు పిల్లలు కొంత నారాజుగా ఉన్నారు

### కోడలు పిల్లలకు శుభవార్త

డిసెంబర్ 3 తర్వాత మూడోసారి ముచ్చటగా ముఖ్యమంత్రిగా అయ్యాక సిఎం ప్రకటిస్తున్నారు. రైతుల దగ్గరికి వెళ్ళితే కాంగ్రెస్ వాళ్ళు ను ఎల్ల గొడుతున్నారు. 2014 కు ముందు నరేంద్ర మోడీ ఎట్ల పడితే అట్ల నరికిండు జన్ ధన్ ఖాతాలో 15 లక్షల పడతాయని అన్నారు పడ్డాయా అని ప్రజలను అడిగారు. మీ అత్తలకు 2000 పెన్షన్ వస్తుంది. నెలకు 3000 పెన్షన్ అందరి ఆడపిల్లలకు డిసెంబరు మూడు తర్వాత అందిస్తామని తెలిపారు. ప్రధానమంత్రి అయ్యాక సిలిండర్ తగ్గిస్తానని అన్నాడు ఇప్పటివరకు తగ్గలేదు 400 సిలిండర్ 1200 కు చేరుకుందని ఘాటుగా విమర్శించారు. మోడీ పెంచిన




సిలిండర్ ధర 1200 ను మన ప్రభుత్వంలో కేవలం 400కే ఇస్తామని అన్నారు. 70 లక్షల కుటుంబాలకు 73000 కోట్ల రైతుబంధు రైతు ఖాతాలలో పడ్డాయి. దేశంలో ఎవ్వరు కూడా రైతుబంధు పెట్టలే తెలంగాణ ప్రభుత్వంలో మనమే రైతు బంధును పెట్టాము కాంగ్రెస్ వాళ్లు దానిని వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి కరెంటు గురించి మాట్లాడుతున్నాడు కరెంటు కండ్లకు కనబడుతుందా నీకు బస్సు నేను స్వయంగా పెడతా ఎల్లారెడ్డిపేట మండలానికి రా ఏ ఊరికి పోతావ్ పో ఏ టైం పోతావో ఆ టైం కు పో కరెంటు వైర్లు గట్టిగా పట్టుకొని చూడు కరెంటు ఉన్నది లేనిది నీకే తెలుస్తుందని ఎద్దేవా చేశారు. రైతులు కవులు రైతులకు మధ్య పోట్లాడ పెడుతున్నాడు. వ్యవసాయం గురించి తెల్వనోళ్లు దస్ హెచ్పి మోటర్లు పెడతానని అంటున్నారు. తెల్ల రేషన్ కార్డులుబీడీ కార్మికులకు బీడీ పెన్షన్స్ అందరికీ ఇస్తాం. బీడి కటాఫ్ కూడా పెంచుతాం మిస్ అయినవారికి అందరికీ కూడా బీడీ పెన్షన్స్ అందిస్తాం. తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి ఇప్పుడు దొడ్డు బియ్యం వస్తున్నాయి డిసెంబర్ 3 తర్వాత అందరికీ కూడా సన్నబియ్యం అందిస్తామని స్పష్టం చేశారు. రైతు బీమా వ్యవసాయ కుటుంబాలకే ఉన్నది.తెల్ల కార్డు ఉన్నవారికి ప్రతి ఒక్కరికి గుంట జాగా లేకుండా పర్వాలేదు కెసిఆర్ ధీమా ప్రతి ఇంటికి బీమా ఐదు లక్షలు కల్పిస్తామని తెలిపారు. సిరిసిల్లను జిల్లాగా మార్చాను,ఎల్లారెడ్డిపేట మండలం స్కిల్ డెవలప్మెంట్ పెట్టిస్తా, ఎల్లారెడ్డిపేట లాగానే ప్రతి స్కూలు కూడా కార్పోరేట్ స్కూలు తయారుచేస్తాం. గ్రామ గ్రామాన కార్పొరేట్ స్కూల్ లను నిర్మిస్తాం. ప్రతి గ్రామంలో ఎల్లారెడ్డిపేట గంభీరావుపేట లో ఉన్నట్టు స్కూల్లో నిర్మించబడుతాయని పేర్కొన్నారు. గల్ఫ్ బాధితులకు ఐదు లక్షల బీమా వర్తింపజేసే విధంగా అమలు చేస్తున్నం, గల్ఫ్ లో చనిపోయిన కుటుంబాలకు 5 లక్షల రూపాయలు అందిస్తాం.

ప్రతి ఒక్కరికి కూడా ఇండ్లు లేని వారికి ప్రతి ఒక్కరికి కూడా ఇల్లు నిర్మిస్తాం. కాంగ్రెస్ పార్టీ దున్నపోతు 55 ఏళ్లు పరిపాలించిందని విమర్శించారు. మన ప్రభుత్వంలో ఎల్లారెడ్డిపేట మండలానికి కోనసీమలో ఉన్నట్టుగా తయారు చేస్తామని చెప్పారు. గోదావరి నీళ్లు తెచ్చాము ఆ నీళ్లతో ఎల్లారెడ్డిపేట మీదుగా ఎల్లారెడ్డిపేట ప్రజలకు కాళ్లు కడిగే జిమ్మదారి నాది అని భరోసా ఇచ్చారు. వారానికి రెండు రోజులు నేను ఇక్కడే ఉంటా మీ సమస్యలను పరిష్కరిస్తా అని పేర్కొన్నారు. మీరు ఆశీర్వదిస్తే ఇంకా అభివృద్ధి చేస్తా ధీమా వ్యక్తం చేశారు. గతంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వాటిని తప్పకుండా పరిశీలిస్తా వాటిని చక్కదిద్దుకుంటా అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 200 పెన్షన్ ఉండే ఈరోజు అదే కాంగ్రెస్ పార్టీ నాలుగు వేలు ఇస్తామంటే నమ్ముదామాఅధికారంలో ఉన్నప్పుడు 200 ఇచ్చినప్పుడు ఇప్పుడు నాలుగు వేలు ఇస్తామంటే నమ్ముదామా అని అన్నారు. కరెంటు ఇవ్వనోడు ఇవాళ కరెంటు ఇస్తే నమ్ముదామా అని సందేహం వ్యక్తం చేశారు. ఈసారి కూడా మీరు మీ ప్రేమతో నన్ను ఆశీర్వదిస్తారు అని నాకు తెలుసు గులాబీ జెండా సిరిసిల్లలో ఎగురుతది రాష్ట్రంలో గులాబీ జెండా ఎగురుతది ఆలోచన చేయండి ఆగం కాకండి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించండి అంటూ పిలుపునిచ్చారు.

కామారెడ్డిలో కేసీఆర్ భూములు గుంజుకుంటారని కాంగ్రెస్ వాళ్లు అంటున్నారు. ఆ ఆరోపణలు నమ్మద్దుపట్టా భూములకు సంపూర్ణమైన హక్కులు ఇస్తాం ప్రతి గ్రామంలో మహిళ సంఘాలకు భవనాలు ఇస్తాం అని మంత్రి కేటీఆర్ ఎల్లారెడ్డిపేట రోడ్డు షోలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.

## తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలన మాజీ ముఖ్యమంత్రి అశోక్ రావ్ చౌహాన్



మద్నూర్ / నవంబర్ 26(అక్షరం న్యూస్ –కామారెడ్డి )

తెలంగాణా రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ పాలన కోరకోవడం జరుగుతుందని మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి అశోక్ రావు చౌహాన్ తెలిపారు. కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోట లక్ష్మి కాంత రావు కు మద్దతుగా ఎన్నికల ప్రచారం లో మాజీ మంత్రి, దెగ్లూర్ ఎమ్మెల్యే జితేష్ అంతపూర్ కర్, మహారాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మెనూర్ గ్రామంలో నిర్వహించిన సభలో పాల్గొన్నారు. తోట లక్ష్మి కాంత రావు మహారాష్ట్ర నుండి వచ్చిన నాయకులకు శాలువా తో సన్మానం చేశారు. సభలో అశోక్ రావు చౌహాన్ మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రం సోనియా గాంధీ ఇచ్చిందని తెలిపారు. బి. ఆర్. ఎస్. ప్రభుత్వం కుటుంబ పాలన మూలంగా రాష్ట్ర ప్రజలకు అన్ని రకాలుగా మోసం తప్ప అభివృద్ధి దాకలాలు లేవని తెలిపారు. కల్వకుంట కుటుంబం నుండి బంగారు తెలంగాణా ను కాపాడుకునే శక్తి రాష్ట్ర ప్రజలకు ఓటర్లకు ఉన్నదని తెలిపారు. జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి కొరకు ఇక్కడ ప్రాంత ప్రజల కోసం ఆడిష్టణం తోట లక్ష్మి కాంత రావుకు కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించి ఎన్నికల బరిలో నిలబెట్టడం జరిగిందని తెలిపారు. కావున తమరు అందరు అన్ని వర్గాల వారు నవంబర్ 30న కాంగ్రెస్ పార్టీ చిహ్నాం హస్తం (చెయ్యి ) గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెల్పించాలని నియోజక వర్గం ప్రజలకు అశోక్ రావు చోహన్ కోరడం జరిగింది. సమావశంలో తోట కాంత రావు మాట్లాడుతూ జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి కొరకు అన్ని రకాలుగా సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్యం పై ప్రత్యక దృష్టి వహించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 6 హామీలను తక్షణమే అమలు చేసి రాష్ట్ర ప్రజలకు సేవాలు అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రం తో పాటు కేంద్రంలోకి కూడా కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల వారి యొక్క సహకారం తో అధికారంలోకి రావడం ఖాయం అని తెలిపారు. బి. ఆర్. ఎస్. పార్టిను ప్రజలు నమ్మరని తెలిపారు. వారు ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు అమలు చేయక అటు రైతన్నలు, ఇటు ప్రజలు ఇబ్బందులకు గురికావడం జరిగిందని తెలిపారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ నాయకులు, సైనికులుగా ఇంటింటికి తిరుగుతూ హస్తం (చెయ్యి ) గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు అవగాహన కల్పించి విజయాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ విట్టల్ గురూజీ, మాజీ జడ్పీటీసీ సాహెబ్ రావు, చౌలవార్ హన్మాండ్లు, యునుస్ పటేల్, సురేష్ జుబ్రే, రాష్ట్ర స్థాయి నాయకుడు సైఫులహా, పాషా సెట్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మాలోతు రాందాస్ నాయక్ ను గెలిపించండి.. రమేష్ చెన్నితల...




ఖమ్మం/ వైరా నవంబర్ 26 (అక్షరంన్యూస్)

వైరా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాలోతు రాందాస్ నాయక్ ను అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గెలిపించాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు రమేష్ చెన్నితల కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భద్రాచలం రాముల వారి దర్శనం అనంతరం ఖమ్మం వెళ్తూ రమేష్ చేనేతల వైరాలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద వైరా కాంగ్రెస్ పార్టీ నాయకుడు టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. అనంతరం ఆయన కార్యకర్తలతో మాట్లాడుతూ వైరా అభ్యర్థి రాందాస్ నాయక్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రజల ఆశీర్వాదమే రాందాస్ నాయక్ కి శ్రీరామ రక్ష..

- **ఎన్ని అడ్డంకులు కలిగించినా రాందాస్ నాయక్ ముందుగు సాగుతారు..**
- **జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు..**



ఖమ్మం/ వైరా నవంబర్ 26 (అక్షరంన్యూస్)

భద్రాద్రిజిల్లా వైరా నియోజకవర్గ పరిధిలోని జూలూరుపాడు మండలకేంద్రంలో శనివారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో వైరా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాళోత్ రాందాస్ నాయక్ ఎన్నికల ప్రచారంలో బాగంగా శనివారం రోడ్ షో నిర్వహిస్తున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరావు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న సమయంలో ఒక్కసారిగా పోలీస్ వాహనాన్ని జనాల మధ్యకు తీసుకువచ్చి ప్రచార రథం ముందు ఆపి సైరన్ మొగుస్తూ పోలీసు అధికారులు పఫోటోలు తీస్తుండగా మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు అభ్యంతర వ్యక్తం చేశారు. ర్యాలీ మధ్యలోకి పోలీసు వాహనాన్ని ఎందుకు తీసుకువచ్చారని ప్రశ్నించారు. ర్యాలీ సమయంలో. పోలీసుల విధానం ఇబ్బంది కరంగా వున్నా,, (రాజకీయ పరంగా కొందరు నాయకులు రాందాస్ నాయక్ ని అడ్డుకోడానికి ఎంత ప్రయత్నం చేసినా ప్రజల ఆశీర్వాదములతో ముందుకు సాగుతారని, ప్రజల ఆశీస్సులే రాందాస్ నాయక్ కి శ్రీరామరక్ష అని ప్రజలు తెలుపుతున్నారు.

## ఎంపీ నామ లో మానవత్వం పరిమళించిన వేళ...

- కళ్లెదుటే రోడ్డు ప్రమాదం...చలించి,
- తక్షణమే తన స్వంత వాహనంలో
- క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలింపు...
- నామ చొరవతో తప్పిన ప్రాణాపాయం...
- నామ కి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు...





ఖమ్మం /తల్లాడ నవంబర్ 26 (అక్షరంన్యూస్)

ఎంపీ నామ నాగేశ్వరరావు లో మానవత్వం మరోసారి పరిమళి%శీ%చింది. తన కళ్లెదుటే

జరిగిన రోడ్డు ప్రమాదానికి చలించిపోయారు.

ఉన్న ఫలంగా వెంటనే తను ఉన్న వాహనాన్ని దిగి, అందులో క్షతగాత్రుడిని ఎక్కించి, ఆస్పత్రికి తరలించి, మానవత్వం చూపించిన మెటైన సత్తా ఉన్న రాజకీయ నాయకుడుగా మరోసారి నిరూపించుకున్నారు నామ నాగేశ్వరరావు ..

### అసలేం జరిగిందంటే ..

ఎన్నికల ప్రచారాన్ని పురస్కరించుకుని ఎంపీ నామ ఆదివారం ఉదయం ఖమ్మం నుండి మధిర వెళ్తున్న క్రమంలో వైరా పాత సెంటర్ లో ఒక వ్యక్తి టూవీలర్ నడుపుకుంటూ వెళ్తూ ఆకస్మికంగా రోడ్డుపై వాహనంతో సహా కిందపడి, గాయపడ్డారు... అటుగా వెళ్తున్న ఎంపీ గారు తక్షణమే స్పందించి తన స్వంత వాహనం లో క్షతగాత్రుడిని ఎక్కించి, తన సిబ్బందిని పంపించి స్థానిక ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించడంతో ప్రాణాపాయం తప్పింది. ఏమాత్రం ఆలస్యమైనా ఇబ్బంది ఏర్పడేది. క్షతగాత్రుడు పొన్నం అప్పారావుది కొణిజర్ల మండలం వాస్తవ్యుడని తెలిసింది..స్థానికులు , బాధిత కుటుంబ సభ్యులు నామ స్పందించిన తీరుకు, మానవత్వానికి అభినందనలు తెలిపి, కృతజ్ఞతలు కూడా తెలపడం గమనార్హం..

## తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారుల పాత్ర కీలకం

- ఉద్యమకారులను నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వం
- భీమదేవరపల్లి మండల తెలంగాణ ఉద్యమకారులు



హనుమకొండ/భీమదేవరపల్లి /నవంబర్ 26 (అక్షరం న్యూస్):

తెలంగాణ ఉద్యమం.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష.. దాన్ని సాకారం చేసుకోవడంలో జాయింట్ యాక్షన్ కమిటీ(జేఏసీ)లు.. ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, విద్యార్థుల పాత్ర అనిర్వచనీయం.1969 మొదలు 2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర నిర్ణయం వెలువడిన దశ వరకు ఇవి ఎంతో క్రియా శీలకంగా వ్యవహరించాయి. రాజకీయ పార్టీలను సైతం ఈ జేఏసీలు, ప్రజా సంఘాలు ప్రభావితం చేశాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రధాన భూమిక పోషించాయి. 2009 డిసెంబర్ 24న ఏర్పడిన రాజకీయ జేఏసీకి నేతృత్వం వహించి.. సహాయ నిరాకరణ, మిలియన్ మార్చ్, మానవహారం, సకల జనుల సమ్మె, సాగరహారం, జైల్‌భరో, రైల్‌రోకో, వంటా వార్పు వంటి కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు.ప్రాణాలకు తెగించి ఎన్నో త్యాగాలు చేసి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యమకారుల పరిస్థితి దయానియంగా మారింది. తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం,పాలకులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సందర్భాలు చాలానే ఉన్నాయి. ఈ సందర్భంగా ఆదివారం భీమదేవరపల్లి తెలంగాణ ఉద్యమకారులు మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం లో భీమదేవరపల్లి మండల ఉద్యమకారుల పాత్ర చాలా కీలకమైంది అన్నారు. తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వం మరిచిందన్నారు. మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమకారులు బ్రహ్మం, భాను ప్రసాద్, సాంబరాజు, జ్యోతి వివిధ కారణాలతో మరణించిన వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలోనే తెలంగాణ ఉద్యమకారులను కాపాడుకుంటూ వస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఇటీవల మరణించిన తెలంగాణ ఉద్యమకారుని చెప్యాల జ్యోతి కూతుళ్లకు ఆదివారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు ద్యాగల సారయ్య, రేణిగుంట్ల బిక్షపతి, మాట్ల వెంకటస్వామి, తాళ్లపల్లి మధుకర్, కండె సుధాకర్, తూముల సదానందం, ముక్కెర సంపత్, చెప్యాల ప్రభాకర్, చెప్యాల ప్రకాష్, తాళ్లపల్లి ఐలయ్య, కొలువురి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కార్తీక వన సమారాధన..



ఖమ్మం/ తల్లాడ నవంబర్ 26 (అక్షరంన్యూస్)

మున్నూరు కాపు కార్తిక మన సంహోరాధన నేలకొండపల్లి పెండ్యాల వైద్యనాథ్ బాబు

తోటలో మున్నూరు కాపు కార్తిక మన సమా రాధన కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు కందికొండ సత్యనారాయణ మాట్లాడుతూ కాపులంతా ఐక్యంగా ఉండాలని అందరు కలిసికట్టుగా పనిచేయాలని కాపుల సమస్య దీన్ని అదృష్ట తీసుకురావాలని నిరుపేదల కాపులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండా బ్రహ్మం, మరిశెట్టి సత్యనారాయణ, ఉదయ భాస్కర్, తోట నరసింహారావు, ఏనుగుల శ్రీను, తోట భాను, చిట్టించెట్టి వెంకటేశ్వర్లు, రాజా, రామకృష్ణ, కందికొండ సాయి, హితేష్, మరి శివ, మారిశెట్టి వెంకటేశ్వర్లు, ఆకుల వెంకయ్య,కనపర్తి నాగేందర్, తోట శీను, బాజా నాగేశ్వరావు, కందికొండ శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించి కోరం కనకయ్యను అఖండ మెజారిటీతో గెలిపించండి..

- పొంగులేటి ప్రధాన అనుచరుడు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



ఖమ్మం/తల్లాడ నవంబర్ 26 (అక్షరంన్యూస్)తెలంగాణ ఇచ్చినందుకు సోనియా గాంధీకి కృతజ్ఞతాపూర్వకంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని, మళ్ళీ ఇందిరమ్మ రాజ్యం రావాలన్నా, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోర%శీ% కనకయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం కోరం కనకయ్య విజయాన్ని కాంక్షిస్తూ కామేపల్లి మండలంలో కొత్త లింగాల, కొమ్మి నేపల్లి, బంగ్లా బీడ్ తండా, చాకలి మాన్యం తండాలో ఇంటింటా ప్రచారం నిర్వహించిన మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఈ నాటి తెలంగాణ ను ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీ యే నని, తెలంగాణ ఇస్తే టిఆర్ఎస్ పార్టీని విలీనంచేస్తానని, తెలంగాణ కన్నతల్లి సోనియమ్మ అని, దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని, నీళ్లు నిధులు నియామకాలతో తెలంగాణను సస్యశ్యామలం చేస్తానని చెప్పిన కేసీఆర్ , బంగారు తెలంగాణ తెస్తానని బడుగు బలహీనవర్గాల ను అభివృద్ధి చేస్తానని, ఏరు దాటాక తెప్ప తగలేసినట్లుగా, మాయమాటలతో మోసం చేసిన కెసిఆర్ , బిచ్చగాళ్ళ తెలంగాణగా మార్చారని, మళ్లీ తెలంగాణ సస్యశ్యామలంగా మారాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోతోటకూరి శివయ్య, సోమనబోయిన మల్లికార్జున్,చల్ల మల్లయ్య, చల్ల నాగేశ్వరరావు,తొండల ముత్తయ్య,అనురాధ, సక్కుబాయి, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు భూక్య నాగేంద్రబాబు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పాడిబండ్ల ప్రసాద్, బండి ఉపేందర్, బండి లక్ష్మీ నర్సు, బానోతు నరసింహ నాయక్,తుమ్మలపల్లి వీరయ్య, ఇట్ట శ్రీను,బోడ శ్రీను మొగిలి శ్రీను, దొడ్డ వేణు, వీరబాబు యుక్త శ్రీను ,చెరుకుమాళ్ళ బ్రహ్మయ్య, తోటకూరి శ్రీను, పండగ కోటి, పాల నాగేశ్వరరావు, పగిడిపల్లి కాటయ్య,డ్వాక్రా మహిళా నాయకులు, మహిళలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి సుడా డైరెక్టర్ పల్లా కిరణ్ ఆధ్వర్యంలో..

- డాక్టర్లు, మెడికల్ ప్రతినిధుల తో ఆత్మీయ సమ్మేళనం...
- ముఖ్య అతిథిగాపువ్వాడ అజయ్ కుమార్ హాజరయ్యారు





ఖమ్మం/ తల్లాడ నవంబర్ 26 (అక్షరంన్యూస్)

స్థానిక ఖమ్మం నగరంలో పల్లా కిరణ్ నివాసం ఎస్.పి ఆఫీస్ రోడ్ నందు ఖమ్మం నియోజకవర్గంలోని ప్రముఖ డాక్టర్లు మరియు అన్ని ఫార్మా కంపెనీల నుంచి మెడికల్ ప్రతినిధులు పాల్గొని పువ్వాడ అజయ్ కుమార్ కి పూర్తి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్లకు, రిప్రెజెంటేటివ్స్ కు గత పది సంవత్సరాలుగా అండగా వున్నాను . ఇక ముందు కూడా నా పూర్తి సహకారం అందిస్తానని మరి ముఖ్యంగా మెడికల్ రిప్రజెంటేటివ్స్ కి గృహ లక్ష్మి పథకం కింద ఇండ్ల స్థలాలు ఇప్పించి వారికి ఇండ్లు కట్టించే బాధ్యత తీసుకుంటానని, అదే విధంగా మెడికల్ రిప్రజెంటేటివ్స్ మీటింగ్ హాల్ ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ మెడికల్ రిప్రజెంటేటివ్స్ కి

అజయ్ అన్న కి మధ్య ఒక వారధి లాగా ఉంటానని, అజయ్ అన్నని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డా" కవిత, డా"రఘు, డా"చందన, డా"మోనిషా, డా"సౌమ్య, డా"సూర్య మిత్ర, డా"రెహన, డా"వెంకట్ క్రాంతి , మెడికల్ రిప్రజెంటేటివ్ జగన్, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల మధ్యనే ఉంటా..ప్రజా సమస్యలు పరిష్కారమే నా ధ్యేయం

- ఓటు వేసి గేలిపించండి...అభివృద్ధి చేసి చూపిస్తా..
- వైరా మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలోమదన్ లాల్





ఖమ్మం/ వైరా నవంబర్ 26 (అక్షరంన్యూస్)

ప్రజల మధ్య ఉంటా ప్రజా సమస్యల పరిష్కారంగా పని చేస్తా అని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ అన్నారు. ఆదివారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5,6,12 ,13 ,14, 15, 16, 17 ,18 ,19 ,20 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి వార్డులోకి వచ్చిన మదన్ లాల్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టి అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం మదన్ లాల్ మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాలలో ప్రజల మధ్య ఉన్నాను ప్రజల మధ్య తిరిగాను మీ కుటుంబ సభ్యులుగా మీలో ఉన్నాను అని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన తర్వాత 24 గంటల కరెంటు ఇస్తున్నాడు,పెదింటి ఆడపిల్లల పెళ్ళి కోసం నేనున్నానని భరోసాతో కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశ పెట్టారు. దళితుల అభివృద్ధి కోసం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టాడు, తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రతి గ్రామంలో సిసి రోడ్లు నిర్మాణం జరిగింది. అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారు. ఒక్కసారి ఆలోచించి రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటెయ్యండి అని అన్నారు ,మరోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా మూడు లక్షల రూపాయలు ప్రతి మహిళ అకౌంట్లోకి వస్తాయని, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యంతో పాటు ఐదు లక్షల బీమా అందజేయడం జరుగుతుందని రైతుబంధు 16,000 వరకు, పింఛన్లు 6000 వరకు పెంచడం జరుగుతుందని అన్నారు. వైరా నియోజకవర్గ బిఆర్ఓ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నన్ను నా కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## తుర్కపల్లి లో బీ ఆర్ ఎస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

రాజన్న సిరిసిల్ల / ముస్తాబాద్/నవంబర్-26(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామ బీ ఆర్ ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో 250 మంది మహిళలతో 100 మంది బీ ఆర్ ఎస్ కార్యకర్తలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల ఎంపీపీ జనగామ శరత్ రావు ,పోతుగల్ మార్కెట్ కమిటీ అక్క రాజు శ్రీనివాస్ ,సర్పంచ్ కాసోల్లా పద్మ- దుర్గాప్రసాద్,లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గతంలో ఎట్లా ఉన్న ప్రాంతాలు నేడు ఎంత అభివృద్ధి చెందిందో చూసి ఓటు వేయాలని కోరారు.మిమ్మల్ని మాయమాటలతో మభ్యపెట్టే వారి మాటలను నమ్మవద్దని కోరారు.రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి బీఆర్ఎస్?ను ఆశీర్వదించాలని కోరారు ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు జవ్వాజి బాలకృష్ణ గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రొడ్డ దేవదాస్,బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంకని అంకని రంజిత్,నగునూరి దుర్గాప్రసాద్,యూత్ అధ్యక్షుడు కాసోల్లా సాయి ప్రసాద్,ప్రభుదాస్,బోడెల్లి మల్లయ్య,కర్రోల్ల బాలయ్య, జోగెల్లి రాజా నర్సు,జెల్ల భూమయ్య,ప్రవీణ్, మోహన్, సాయి తేజ మరియు యూత్ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## ప్రజల మధ్యనే ఉంటా..ప్రజా సమస్యలు పరిష్కారమే నా ధ్యేయం

- ఓటు వేసి గేలిపించండి...అభివృద్ధి చేసి చూపిస్తా..
- వైరా మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో మదన్ లాల్

ఖమ్మం/ వైరా నవంబర్ 26 (అక్షరంన్యూస్)

ప్రజల మధ్య ఉంటా ప్రజా సమస్యల పరిష్కారంగా పని చేస్తా అని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ అన్నారు. ఆదివారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని 5,6,12 ,13 ,14, 15, 16, 17 ,18 ,19 ,20 వార్డులలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి వార్డులోకి వచ్చిన మదన్ లాల్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టి అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం మదన్ లాల్ మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాలలో ప్రజల మధ్య ఉన్నాను ప్రజల మధ్య తిరిగాను మీ కుటుంబ సభ్యులుగా మీలో ఉన్నాను అని ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన తర్వాత 24 గంటల కరెంటు ఇస్తున్నాడు,పెదింటి ఆడపిల్లల పెళ్ళి కోసం నేనున్నానని భరోసాతో కళ్యాణ లక్ష్మి పథకాన్ని ప్రవేశ పెట్టారు. దళితుల అభివృద్ధి కోసం దళిత బంధు పథకాన్ని ప్రవేశపెట్టాడు, తెలంగాణ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రతి గ్రామంలో సిసి రోడ్లు నిర్మాణం జరిగింది. అన్ని వర్గాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారు. ఒక్కసారి ఆలోచించి రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటెయ్యండి అని అన్నారు ,మరోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా మూడు లక్షల రూపాయలు ప్రతి మహిళ అకౌంట్లోకి వస్తాయని, తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి సన్న బియ్యంతో పాటు ఐదు లక్షల బీమా అందజేయడం జరుగుతుందని రైతుబంధు 16,000 వరకు, పింఛన్లు 6000 వరకు పెంచడం జరుగుతుందని అన్నారు. వైరా నియోజకవర్గ బిఆర్ఓ అభ్యర్థిగా పోటీ చేస్తున్న

నన్ను నా కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ నామ నాగేశ్వరరావు వాహనాన్ని తనిఖీ చేసిన ఎన్నికల కమిషన్ సిబ్బంది..

**సిబ్బందికి సహకరించిన నామ నాగేశ్వరరావు..వాహనాన్ని అణువణువు తనిఖీ చేసిన సిబ్బంది..**



ఖమ్మం/వైరా నవంబర్ 26 (అక్షరంన్యూస్)

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖమ్మం జిల్లాలో పర్యటిస్తున్న బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు వాహనాన్ని ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో ఎన్నికల కమిషన్ సిబ్బంది తనిఖీ చేశారు. ఎన్నికల సిబ్బందికి ఎంపీ నామ నాగేశ్వరరావు పూర్తిగా సహరించారు.ఎన్నికల సిబ్బంది నామ నాగేశ్వర రావు వాహనాన్ని కొణిజర్ల వద్ద ఆపి, పూర్తిగా తనిఖీ చేశారు. తనిఖీకి అన్ని విధాలా సహకరించిన ఎంపీ నామ నాగేశ్వరరావు కి ఎన్నికల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేందుకు ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వర్తించాలి :



జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ వినీత్...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / కొత్తగూడెం/ నవంబర్ 26/ అక్షరం న్యూస్ :తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఈ నెల 30వ తారీకు జరగనున్న పోలింగ్ నేపథ్యంలో జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బందికి స్థానిక కొత్తగూడెంలోని రామవరం నందు గల మెట్టు ఫంక్షన్ హాలు నందు శిక్షణా కార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డా.వినీత్.జి పాల్గొన్నారు. జిల్లా ఎస్పీకి కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ స్వాగతం పలికారు. ముందుగా 26/11 ముంబై దాడులలో తీవ్రవాదులను పట్టుకోవడానికి వీరొచితంగా పోరాడి ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు మౌనం పాటించి నివాళులర్పించారు. అదేవిధంగా ఈ రోజు భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ విశిష్టతను, రాజ్యాంగం ద్వారా ప్రజలు సాధించుకున్న హక్కుల గురించి, పోలీస్ శాఖ ప్రాముఖ్యతను గురించి ఎస్పీ వివరించారు. అనంతరం ఎన్నికల విధుల నిమిత్తం హాజరైన పోలీస్ అధికారులు, సిబ్బందికి తగు సూచనలు చేయడం జరిగింది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల నియమాలు ప్రకారం ప్రతి ఒక్కరూ బాధ్యతగా, నిష్పక్షపాతంగా విధులను నిర్వర్తించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేలా వ్యవహారించాలని సూచించారు. ప్రతిఒక్కరూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని, విధులలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అన్నారు.పోలింగ్ రోజున శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినట్లయితే వెంటనే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈవీఎం ల భద్రత,వాటి తరలింపులో ప్రణాళిక ప్రకారం అధికారులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బందికి ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే తమ ఉన్నతాధికారులను సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ టి.సాయిమనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు, డిఎస్పీలు వెంకటేష్, రెహమాన్, రాఘవేంద్రరావు,రమణ మూర్తి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో కరాటే బెల్టుల ప్రధానం...




ఖమ్మం/ వైరా నవంబర్ 26 (అక్షరంన్యూస్)


2023-24 అకడమిక్ సంవత్సరం యాక్టివిటీస్ లో భాగంగా నేర్పినటువంటి కరాటే లో అత్యుత్తమ ప్రతిభ, నైపుణ్యాలను ప్రదర్శించిన 39 మంది విద్యార్థులకు కరస్పాండెంట్ డా" పి. భూమేష్ రావు, డైరెక్టర్ కుర్రా సుమన్, కరాటే తెలంగాణ ప్రెసిడెంట్, ఎగ్జామినర్ వి. చంద్రశేఖర్ రావు యెల్లో, గ్రీన్, ఆరెంజ్, బ్లూ మరియు పర్పుల్ బెల్టులను ప్రధానం చేశారు.ఎల్లో బెల్ట్ సాధించిన విద్యార్థులు : జోషిత, కినిత్, సాయి దీక్షిత్

ఆరెంజ్ బెల్ట్ సాధించిన విద్యార్థులు : ఉదయ్ మహేందర్ రెడ్డి, డియోన్, భవ్యశ్రీ,

షిరీన్, గీతాక్షర, రాకేష్, ఆశిలేష్, గీతిక, వర్షిత గ్రీన్ బెల్ట్ సాధించిన విద్యార్థులు : వెల్లి, లోకేష్, శ్రవణ్, రాజేష్, ఫైసి, సలీంపాషా, మహిమ, రాజేష్‌బ్లూ బెల్ట్ సాధించిన విద్యార్థులు : అల్తాఫ్, రేవంత్, దినేష్, దేవవర్ష, చందన, జేసుసా, అమృత, ప్రవస్తి, పర్నిక, సాయి జక్షిత, భానుప్రసాద్, వేధశ్రీ పర్పుల్ బెల్ట్ సాధించిన విద్యార్థులు : గణేష్, మేహఫుజ్, ఓంకార్ భార్గవ్, చరణ్, నవనీత్, నవదీప్, మరియు మనికంఠఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డా" పి. భూమేష్ రావు, డైరెక్టర్ కుర్ర సుమన్ మాట్లాడుతూ కరాటే అనేది ఒక యుద్ధకళ, పూర్వకాలంలో ప్రజలు ఒక ప్రాంతం నుండి వేరొక ప్రాంతాల్లో వెళ్ళేటప్పుడు మార్గం మధ్యలో దొంగలు బెడద నుండి తమను తాము రక్షించుకోవడానికి ప్రజలు కరాటే ను నేర్చుకున్నారు. నేటి సమాజంలో 90 శాతం మంది మంచివాళ్లు ఉన్న మిగతా 10 శాతం ఎదుటివారిని ఏవిధంగా దెబ్బతీయాలని ఆలోచన తోటి దాడికి దిగుతున్నారని, అలాంటి వారి నుండి తమను తాము రక్షించుకోవడానికి మరియు శారీరక ధారుద్యం, సమయపాలన, ఏకాగ్రతను పెంచుకునే సాధనాలలో కరాటే ఒకటని, ఆడపిల్లలు అయితే తప్పనిసరిగా కరటేను నేర్చుకోవాలి ఎందుకంటే ఆకస్మికంగా జరిగే భౌతిక దాడుల నుండి తమని తాము రక్షించుకోగలరని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డా" పి. భూమేష్ రావు, డైరెక్టర్ కుర్రా సుమన్, కరాటే తెలంగాణ ప్రెసిడెంట్, ఎగ్జామినర్ వి. చంద్రశేఖర్ రావు, పాఠశాల ప్రిన్సిపాల్ షాజీమాథ్యూ, ఎఓ నరసింహారావు, కరాటే మాష్టారు మెహబూబ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు కార్తీక వన భోజనాలు..

- **ఈ చారిత్రాత్మక సందర్భంలో మనం పొరపాట్లు,తప్పులు చేయొద్దు...ఎంపీ రవిచంద్ర**
- **అభిప్రాయబేధాలను విడనాడి మరింత ఐకమత్యంతో ముందుకు సాగాల్సిన సమయమిది...ఎంపీ రవిచంద్ర**
- **మనం పోటీ చేస్తున్న అన్ని స్థానాలలో విజయం సాధించాలనే పట్టుదల, కార్యదీక్ష అవసరం.. ఎంపీ రవిచంద్ర**



ఖమ్మం /తల్లాడ నవంబర్ 26 (అక్షరంన్యూస్)

కొత్తగూడెంలో మున్నూరుకాపు కార్తీక వన మహోత్సవం(వన భోజన సమారాధన) ఘనంగా జరిగింది..కొత్తగూడెం-పాల్వంచ రోడ్డులో ఇల్లందు గెస్ట్ హౌస్(సింగరేణి అతిథి గృహం)పక్కన సువిశాలమైన మామిడి తోటలో ఈ మహోత్సవం జరిగింది.ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఎంపీ రవిచంద్ర, విశిష్ట అతిథులుగా ప్రజారోగ్య శాఖ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు, సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య, అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్ధార్ పుట్టం పురుషోత్తం రావు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావులు హాజరయ్యారు.మున్నూరుకాపులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఇల్లందు గెస్ట్ హౌస్(సింగరేణి అతిథి గృహం)పరిసర ప్రాంతాలు "జై తెలంగాణ జైజై తెలంగాణ'',''మున్నూరుకాపు జై జై మున్నూరుకాపు","వర్ధిల్లాలి వర్ధిల్లాలి మున్నూరుకాపుల ఐక్యత వర్ధిల్లాలి" అనే నినాదాలు హొరెత్తాయి.. వనభోజన సమారాధన ప్రాంగణమంతా

**ఆకుపచ్చ కండువాలతో కళకళలాడింది.**

మహోత్సవంలో ఎంపీ వద్దిరాజు, డైరెక్టర్ గడల, సంఘం జిల్లా అధ్యక్షులు పారాలను గజమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు..ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి..చిన్నారి మన్వితశ్రీ రెండవ పుట్టినరోజు సందర్భంగా కుల బంధువులందరి హర్షధ్వానాల మధ్య ఎంపీ రవిచంద్ర కేక్ చేయించి పాపకు,ఆమె తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ చారిత్రాత్మక సందర్భంలో మనం ఎటువంటి పొరపాట్లు, తప్పులు చేయొద్దని, అభిప్రాయబేధాలను పూర్తిగా విడనాడి మరింత ఐకమత్యంతో ముందుకు సాగాల్సిన సమయమిది రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఉద్బోధించారు. కార్తీక మాసం సందర్భంగా కొత్తగూడెంలో ఆదివారం మున్నూరుకాపుల వనమహోత్సవం (వనభోజన సమారాధన) ఘనంగా జరిగింది.ఈ మహోత్సవానికి కొత్తగూడెం నియోజకవర్గానికి చెందిన మున్నూరుకాపులు తమ కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సమారాధనకు ముఖ్య అతిథిగా మున్నూరుకాపు సంఘం

రాష్ట్ర గౌరవాధ్యక్షులు, ఎంపీ రవిచంద్ర, విశిష్ట అతిథులుగా ప్రజారోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు, సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య, అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్ధార్ పుట్టం పురుషోత్తం రావు,మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు లు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,ఐకమత్యమే బలం,గౌరవం అన్నారు.మనం ఉన్నతంగా ఎదిగిన కులాల వారిని చూసి నేర్చుకోవలసిందిగా

చాలా ఉందని, ఎన్నికలు, కీలకమైన సందర్భాలలో తమ మధ్య తగాదాలను పక్కనబెట్టి ఐక్యతను చాటి చెబుతారన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని మనం కూడా అన్ని రంగాలలో ఎదుగుతూ విజయతీరాలకు చేరుకోవలసి ఉందని ఎంపీ రవిచంద్ర ఉద్బోధించారు. కొత్తగూడెంతో పాటుగా మన వాళ్లు పోటీ చేస్తున్న అన్ని స్థానాలలో విజయం సాధించాలనే పట్టుదల, కార్యదీక్ష అవసరం, ఇందుకుగాను మనమందరం కలిసికట్టుగా ముందుకు సాగుదామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.ఈ మహోత్సవంలో స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, లక్కినేని సురేందర్ (జనసేన),రంగాకిరణ్ (బీజేపీ), దేవీప్రసన్న (కాంగ్రెస్), సంఘం ప్రముఖులు ఎడవల్లి కృష్ణ, ఆకుల గాంధీ,కాపు సీతామహాలక్ష్మి, కాసా హనుమంతరావు, లింగాల గోపాలకృష్ణయ్య, మహాలక్ష్మీ సత్యనారాయణ, ఎడవల్లి నవీన్, బత్తినీడి ఆది విష్ణుమూర్తి,కాంపల్లి కనకేష్, భీమా శ్రీధర్,రావి రాంబాబు,ఆది కోటేశ్వరరావు, వల్లాల ప్రసాదరావు, చింతా నాగరాజు,డిష్ నాయుడు తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.ఎంపీ రవిచంద్ర, డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాసరావు, సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు నాగేశ్వరరావులను గజమాలలు, శాలువాలతో సత్కరించారు.కొత్తగూడెం పట్టణానికి చెందిన పసుపులేటి నాగేందర్-రోహిణిల కూతురు మన్వితశ్రీ రెండవ పుట్టినరోజు సందర్భంగా కుల బంధువులందరి హర్షధ్వానాల మధ్య ఎంపీ రవిచంద్ర కేక్ కట్ చేయించి వారికి శుభాకాంక్షలు. మహోత్సవం సందర్భంగా జరిగిన పూజలో ఎంపీ రవిచంద్ర, సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య, అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్ధార్ పుట్టం పురుషోత్తం రావు, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇల్లందు గెస్ట్ హౌస్(సింగరేణి అతిథి గృహం) పరిసరాలు "జై తెలంగాణ జైజై తెలంగాణ","జై మున్నూరుకాపు జైజై మున్నూరుకాపు","వర్ధిల్లాలి వర్ధిల్లాలి మున్నూరుకాపుల ఐక్యత వర్ధిల్లాలి" అనే నినాదాలు హొరెత్తాయి.

# నాలుగు రాష్ట్రాలలో కాంగ్రెస్ దే విజయం



- **దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించే సత్తా కాంగ్రెస్ కే ఉంది**
- **తెలంగాణ లో ప్రభుత్వం మాదే**
- **కరీంనగర్ పురుమల్ల శ్రీనివాస్ ను గెలిపించండి**
- **అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం,**
- **మోడీ, కెసిఆర్ ఇద్దరూ ఒక్కటే, కెసిఆర్ ను కాపాడు తున్నది మోడినే**
- **ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బగేల్**

కరీంనగర్ జిల్లా బ్యూరో,26 నవంబర్ (అక్షరం న్యూస్):

ఈ నెల 30న నాలుగు రాష్ట్రాలలో జరుగుతున్న శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తోందని, తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతోందని ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బగేల్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ సర్కస్ గ్రౌండ్ లో నిర్వహించిన బహిరంగసభ లో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి భూపేష్ బగేల్, కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా సభలో మాట్లాడుతూమాట్లాడుతూ ఈ పదేళ్లలో బిఆర్ఎస్ ఏం చేసిందో కెసిఆర్ చెప్తారా? ప్రశ్నించారు. కెసిఆర్, మోడీ ఇద్దరు ఒక్కటేనన్నారు. తెలంగాణ ను సీఎం కెసిఆర్ లూటీ చేస్తుంటే ప్రధాని మోడీ ఎందుకు మౌనంగా ఉంటున్నాడని అన్నారు. తెలంగాణ లో బీజేపీ కి పోటీ చేసి గెలిసే సత్తా లేదన్నారు. సీఎం కెసిఆర్, ఎం ఐ ఎం మద్దతుతో మాత్రమే పోటీ చేస్తున్నదని అన్నాడు. తెలంగాణ ఆదాయమంతటినీ కెసిఆర్ కుటుంబం దోచుకుంటోందని అన్నారు. ల్యాండ్, సాండ్, మైన్స్, వైన్స్ అంతా కెసిఆర్ కుటుంబం చేతిలోనే ఉందని తెలిపారు. ధరణి పోర్టల్ ను గుప్పిట్లో పెట్టుకుని పేదల భూములు గుంజుకున్నారని మండిపడ్డారు.

తెలంగాణ లో ఖజానా లూటీ అయిందని అన్నారు. తెలంగాణ ఖజానా లో ఒక్క పైసా లేదన్నారు. ఖజానా అంతా కెసిఆర్ ఇంట్లో ఉందన్నారు. దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించే సత్తా కాంగ్రెస్ కే ఉందన్నారు. ఈ ఎన్నికల్లో తెలంగాణ తో పాటు నాలుగు రాష్ట్రాలలో కాంగ్రెస్ విజయం సాధించి అధికారంలోకి రాబోతోందని అన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్, సోనియా గాంధీ తెలంగాణ ఇస్తే కెసిఆర్ ప్రజా సమస్యలను పక్కకు నెట్టివేసి ఇంటి పాలన కొనసాగిస్తున్నాడని అన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున్ ఖర్గే ల పై ప్రజలకు నమ్మకం, విశ్వాసం ఉందని దేశ వ్యాప్తంగా జనం మార్పును కోరుకుంటు న్నారని అన్నారు. తెలంగాణ లో కూడా మార్పు కోరుకుంటున్నారని ఈ సారీ తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమన్నారు. సోనియా ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం తోనే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసి చూపిస్తామని అన్నారు. తెలంగాణ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని అందుకే కాంగ్రెస్ వైపు చూస్తున్నారని ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ గాలి వీస్తోందన్నారు. పేదలు, మహిళలు, రైతులు, యువత, దళితుల ఆకాంక్షలను మా మేనిఫెస్టో ప్రతిబింబిస్తున్నదని అన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.తెలంగాణ లో కాంగ్రెస్ అధికారం లోకి రావడం ఖాయమని అన్నారు. కేసీఆర్‌కు రెండు సార్లు అవకాశం ఇస్తే ఇచ్చిన హామీలు నెరవేర్చలేదన్నారు. ప్రాజెక్టు పేరిట వందల కోట్లు, వేల ఎకరాలు దోచుకున్నాడని అన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం తీసుకువస్తామన్నారు. రాబోయే ఇందిరమ్మ రాజ్యంలో బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టే బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలు తీసు కుంటారన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే గరీబోళ్లను బాగుచేసే రాజ్యం అని.. బీఆర్ఎస్ పాలన అంటే దొరలు, దోపిడి, కమీషన్లు, ఇసుక దొంగల రాజ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, టి పిసిసి నాయకులు అంజన్ కుమార్, రమ్యారావు, రోహిత్ రావు, మైనారిటీ నేతలు, జిల్లా నాయకులు, వేలాది మంది కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609